



# సూర్య

నేటి దినపత్రిక
www.suryaa.com
visit us @ http://epaper.suryaa.com
శుక్రవారం | 25 జూలై 2025 | విజయవాడ
సంపుటి 18 | సంచిక 274
| పేజీలు 8+8 | వెల: రూ. 6.50
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...

APPSC,TSPSC
పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో
నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్
www.suryaepaper.com
చూడండి.

అనుగ్రహం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : ఉత్తరాయణం - గ్రీష్మ ఋతువు, శుక్ల పక్షం శ్రావణ మాసం శుద్ధ పాడ్యమి రా.12.02 వరకు, పుష్యమి సా.5.27 వరకు వర్జ్యం లేదు
రాహు కాలం ఉ.10.30 నుంచి 12.00 వరకు దుర్ముహూర్తం ఉ.8.09 నుంచి 9.01 వరకు తిరిగి మ.12.30 నుంచి 1.22 వరకు

## నష్టాల్లో స్టాక్ మార్కెట్‌లు


5 లో

- ఐటీ, రియల్టీ రంగాల షేర్లలో భారీ అమ్మకాల ఒత్తిడి
- ప్రారంభ లాభాలను నిలబెట్టుకోలేకపోయిన సూచీలు
- యూఎస్ ఫెడరల్ రిజర్వ్ పాలసీ పట్ల ఇన్వెస్టర్ల అప్రమత్తత

## అనిల్ అంబానీకి ఈడీ షాక్



### 50 కంపెనీలపై సోదాలు

ప్రముఖ బిజినెస్‌మేన్ అనిల్ అంబానీకి ఊహించిన షాక్ తగిలింది. ఆయనకు చెందిన కంపెనీలపై గురువారం ఉదయం నుంచి ఈడీ సోదాలు మొదలు పెట్టింది. మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద సోదాలు చేస్తున్నారు.

వివరాలు-6లో

## భారత్-యూకే మధ్య కుదిరిన
# స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం


6 లో

- సంతకాలు చేసిన ఇరు దేశాల వాణిజ్య మంత్రులు పియూష్ గోయెల్, జొనాథన్ రేనాల్డ్
- ద్వైపాక్షిక వాణిజ్యాన్ని ఏటా 34 బిలియన్ డాలర్లకు పెంచాలని లక్ష్యం
- భారతీయులకు వృద్ధి, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాలకు కొత్త మార్గాలు
- బ్రిటన్, భారత్ భాగస్వామ్యం కొత్త పుంతలు తొక్కనుంది ప్రజాస్వామ్య స్వేచ్ఛను దుర్వినియోగం చేసేవారి పట్ల కఠినంగా ఉంటామని ప్రధాని మోడీ ప్రకటన

భారత్, యూకే మధ్య ప్రతిష్టాత్మక స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం(ఎఫ్‌టీఏ) కుదిరింది. గురువారం లండన్‌లో ప్రధాని నరేంద్రమోడీ, యూకే ప్రధాని కీర్ స్టార్మర్ సమక్షంలో ఇరు దేశాల వాణిజ్య మంత్రులు పియూష్ గోయల్, జొనాథన్ రేనాల్డ్ సంతకాలు చేశారు. మూడేళ్లుగా చర్చల తర్వాత ఈ ఒప్పందం కుదిరింది. దీంతో, రెండు దేశాలు లబ్ధి పొందనున్నాయి. రెండు ఆర్థిక వ్యవస్థల మధ్య ద్వైపాక్షిక వాణిజ్యాన్ని ఏటా 34 బిలియన్ డాలర్లకు పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. అనేక రంగాల్లో భారతీయులకు వృద్ధి , నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాలకు కొత్త మార్గాలు తెరవడం ద్వారా భారత్ గణనీయమైన ప్రయోజనాలు పొందనుంది.

## భారతీయులను నియమించుకోవద్దు

- టెక్ కంపెనీలకు ట్రంప్ హెచ్చరిక
- అమెరికన్లపై దృష్టిపెట్టాలని సందేశం
- టెక్నాలజీ కంపెనీలు మొత్తం అమెరికా కోసమే పనిచేయాలి
- వాషింగ్టన్ డీసీలో జరిగిన ఏఐ సదస్సులో ట్రంప్ తీవ్ర వ్యాఖ్యలు
- కృత్రిమ మేధకు సంబంధించి మూడు కీలక ఆదేశాలపై సంతకాలు


6 లో

## అప్రమత్తతోనే
# అందరికీ ఆరోగ్యం

- ముందు జాగ్రత్త చర్యలతో వ్యాధుల నియంత్రణ
- ప్రజలపై వైద్య ఖర్చుల భారం తగ్గాలంటే ఆరోగ్య పరిరక్షణ అవగాహన పెరగాలి
- యోగాతో అద్భుత ఫలితాలు యోగాధ్యయన పరిషత్ పునరుద్ధరణ
- అవసరం లేకున్నా సిజేరియన్లు సరికాదు, సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలి
- ఐపీఎంలో 150 పోస్టుల భర్తీకి గ్రీన్ సిగ్నల్
- వైద్యారోగ్య శాఖ సమీక్షలో సీఎం చంద్రబాబు నాయుడు


2 లో

మెరుగైన వైద్య సేవలందించడమే కాదు... ప్రజలు వ్యాధుల బారిన పడకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకునేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు. ఈ మేరకు ప్రజల ఆహారపు అలవాట్లు మొదలుకుని... ఆర్గానిక్ ఉత్పత్తులు వినియోగించడం వరకు కార్యాచరణ అమలు చేయాలని చంద్రబాబు ఆదేశించారు.

## బాంబే హైకోర్టు తీర్పుపై సుప్రీంకోర్టు స్టే

- రెండు దశాబ్దాల ముంబయి రైలు పేలుళ్ల ఘటన
- రైలు పేలుళ్ల కేసులో నిందితులుగా 12 మందిని నిర్దోషులుగా ప్రకటించిన బాంబే హైకోర్టు


6 లో

## రూ.80 వేల కోట్ల పెట్టుబడుల
# ఆమోదం

- 1.50 లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు
- పెట్టుబడిదారులకు గమ్యస్థానంగా ఏపీ
- కూటమి లక్ష్యాల సాధనకు అనుకూలంగా క్యాబినెట్ నిర్ణయాలు
- మెగా ప్రాజెక్టులకు అనుకూలంగా ప్రోత్సాహకాలు
- మంత్రి వర్గ సమావేశం వివరాలను వెల్లడించిన మంత్రి పార్థసారథి

పెట్టుబడులకు ఏపీ గమ్యస్థానంగా నిలిచేందుకు అనువుగా గురువారం నాటి మంత్రి వర్గ సమావేశం నిర్ణయాలు తీసుకున్నది. ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలు, కూటమి లక్ష్యాల సాధనకు అనుకూలంగా క్యాబినెట్ సమావేశంలో నిర్ణయాలు తీసుకున్నారు. ఒక సమావేశంలోనే ఏపీకి రూ.80 వేల కోట్ల పెట్టుబడులు రావడానికి, తద్వారా 1.50 లక్షల మందికి ఉద్యోగ అవకాశలు కల్పించడానికి అనువుగా నిర్ణయాలు తీసుకుంది.


3 లో

## వ్యవసాయ అనుబంధ రంగాలలో
# ఏపీదే అగ్రస్థానం


2 లో

- 8.8 శాతం వార్షిక వృద్ధి రేటు సాధించడం హర్షణీయం
- ఘనంగా ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ 57వ స్నాతకోత్సవం
- పాల్గొన్న విశ్వవిద్యాలయ కులపతి, రాష్ట్ర గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్
- విద్యార్థులకు డిగ్రీలు, అవార్డులు అందజేత

## బీసీ హాస్టళ్లలో క్రీడలకు ప్రోత్సాహం


2 లో

క్రీడల్లో బీసీ హాస్టళ్ల విద్యార్థులు రాణించేలా ప్రణాళికలు రూపొందించామని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. హాస్టళ్లలో క్రీడా వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యమిస్తున్నామన్నారు.

సూర్య వెబ్‌సైట్
సూర్య ఈ - పేపర్

## అంతా ఇంతే!




ఆక్రమణల తొలగింపు తొందరగా పూర్తి చేస్తే బాగుండు, మనకీ ముంపు బాధ తప్పేది

## 26 నుంచి సిఎం చంద్రబాబు
# సింగపూర్ పర్యటన

- పెట్టుబడుల సాధనే లక్ష్యంగా ప్రముఖ సంస్థల ప్రతినిధులతో భేటీలు
- బ్రాండ్ ఏపి ప్రమోషన్‌తో పరిశ్రమలు తెచ్చేందుకు 6 రోజుల పర్యటన



ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులను ఆకర్షించటమే లక్ష్యంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సింగపూర్ లో పర్యటించనున్నారు. ఈ నెల 26 నుంచి 31 తేదీ వరకు 6 రోజుల పాటు ఆయన ఆ దేశంలో పర్యటించి దిగ్గజ సంస్థల ప్రతినిధులు, యాజమాన్యాలు, ప్రముఖులు, పారిశ్రామిక వేత్తలతో భేటీ కానున్నారు.

## కొండను తవ్వి ఎలుకను పడుతున్న సిట్


3 లో

- లిక్కర్ కుంభకోణంలో పూర్తిస్థాయి విచారణ జరగడం లేదు
- చీప్ లిక్కర్ అమ్మకాలతో కోట్లాది మంది అనారోగ్యం పాలైన విషయంపైనా సమగ్ర విచారణ జరగాలి
- సిట్‌పై ఏపి పిసిసి అధ్యక్షురాలు షర్మిలా రెడ్డి డిమాండ్

## ఆపదలో ఉన్న మహిళలను ఆదుకొంటాం



- ప్రతి మహిళా శక్తి యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలి
- సెల్‌ఫోన్ వాడకంలో జాగ్రత్తలు వహించి టెక్నాలజీని సద్వినియోగం చేసుకోవాలి
- రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ

వివరాలు-2లో

## నదులు అనుసంధానంతోనే
# రాష్ట్రం సస్యశ్యామలం

- కాటన్ మహాశయుడే సీఎం చంద్రబాబుకి స్ఫూర్తి
- కాటన్ వర్ధంతి కార్యక్రమంలో మంత్రి నిమ్మల


2 లో

జలవనరుల సద్వినియోగంతోనే ఏ ప్రాంతాన్ని అయినా సస్యశ్యామలం చేయవచ్చని, కరవు కాటకాలను పారదోలవచ్చని సర్ ఆర్థర్ కాటన్ మహాశయుడు నిరూపించారని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ప్రశంసించారు. ఆయన స్ఫూర్తిని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదర్శంగా తీసుకుని రాష్ట్రంలో నదుల అనుసంధాన ప్రక్రియకు శ్రీకారం చుట్టారని స్పష్టం చేశారు. నదుల అనుసంధానం ద్వారా రాష్ట్రాన్ని కరువు రహిత ప్రాంతంగా మార్చవచ్చని, ప్రతి ఎకరాకు నీరిచ్చి సిరిసంపదలు సృష్టించవచ్చని కార్యాచరణకు దిగినట్లు మంత్రి చెప్పారు.




## కోస్తా ఆంధ్రలో ఆదివారం వరకు వర్షాలు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఉత్తర బంగాళాఖాతంలో అల్పపీడనం కేంద్రీకృతమై ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ వెల్లడించారు. ఇది రానున్న 24 గంటల్లో పశ్చిమ-వాయువ్య దిశగా కదులుతూ పశ్చిమబెంగాల్, బంగ్లాదేశ్ తీరాలను ఆనుకుని ఉన్న వాయువ్య బంగాళాఖాతంలో మరింత బలపడేందుకు పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయన్నారు. ఇది ఆతదుపరి 48 గంటల్లో పశ్చిమ బెంగాల్, ఉత్తర ఒడిశా తీరాల వైపు కదులేందుకు అవకాశం ఉందని ప్రఖర్ జైన్ పేర్కొన్నారు. దీని ప్రభావంతో కోస్తాంధ్రలో ఆదివారం వరకు అక్కడక్కడ భారీ వర్షాలు నమోదైయ్యేందుకు ఛాన్స్ ఉందన్నారు. మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్ళరాదని సూచించారు. పిడుగులతో కూడిన వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండి తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అల్పపీడనం ప్రభావంతో శుక్రవారం (25-07-25) శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురంమన్యం, అల్లూరిసీతారామరాజు జిల్లాల్లో పలుచోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి, ఏలూరు,కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల్లో మోస్తారు నుంచి భారీ వర్షాలు కురిసేందుకు అవకాశం ఉందని వెల్లడించారు. మిగతా జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు కురిసేందుకు ఆస్కారం ఉందని తెలిపారు. శనివారం (26-07-25) ఉత్తరాంధ్రలో అక్కడక్కడ మోస్తారు నుంచి భారీ వర్షాలు, మిగతా జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉందని ఎండీ ప్రఖర్ జైన్ తెలిపారు.గురువారం సాయంత్రం 5 గంటల నాటికి మన్యం జిల్లా సీతంపేటలో 58మిమీ, శ్రీకాకుళం జిల్లా మందసలో 49.7మిమీ, అల్లూరి జిల్లా ముంచింగిపుట్టులో 44.5మిమీ, చింతపల్లిలో 41.5మిమీ, వజ్రపుకొత్తూరులో 40.7మిమీ వర్షపాతం రికార్డైందన్నారు.

# అప్రమత్తతోనే అందరికీ ఆరోగ్యం

**• ముందు జాగ్రత్త చర్యలతో వ్యాధుల నియంత్రణ • ప్రజలపై వైద్య ఖర్చుల భారం తగ్గాలంటే ఆరోగ్య పరిరక్షణ అవగాహన పెరగాలి • యోగాతో అద్భుత ఫలితాలు..యోగాధ్యయన పరిషత్ పునరుద్దరణ • అవసరం లేకున్నా సిజేరియన్లు సరికాదు, సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలి • ఐపీఎంలో 150 పోస్టుల భర్తీకి గ్రీన్ సిగ్నల్ • వైద్యారోగ్య శాఖ సమీక్షలో సీఎం చంద్రబాబు నాయుడు**



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : మెరుగైన వైద్య సేవలందించడమే కాదు... ప్రజలు వ్యాధుల బారిన పడకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకునేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు. ఈ మేరకు ప్రజల ఆహారపు అలవాట్లు మొదలుకుని... ఆర్గానిక్ ఉత్పత్తులు వినియోగించడం వరకు కార్యాచరణ అమలు చేయాలని చంద్రబాబు ఆదేశించారు. బుధవారం సచివాలయంలో వైద్యారోగ్య శాఖపై సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. వైద్యారోగ్య శాఖ పనితీరు.. టాటా డిజిటల్ నెర్వ్ సెంటర్ సేవలు, మెడికల్ కాలేజీల నిర్మాణం వంటి అంశాలపై సమీక్షలో చర్చించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ... భవిష్యత్తులో వైద్య ఖర్చులనేవి ప్రజలకు భరించలేని ఆర్థిక భారంగా మారే ప్రమాదం ఉందని... ఈ భారం తగ్గేలా చేయాలంటే ఆరోగ్యం మీద ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించడంతో పాటు.. ఆహారపు అలవాట్లల్లో తీసుకురావాల్సిన మార్పుల పైనా ప్రజలకు వివరించాల్సిన అవసరం ఉంది. ప్రస్తుతం ఉన్న ఆహారపు అలవాట్లను కొనసాగిస్తే.. క్యాన్సర్ వంటి ప్రాణాంతక జబ్బులు వచ్చే ప్రమాదం ఉంది. పురుగు మందులు వినియోగించని ఉత్పత్తులను ఆహారంగా తీసుకోవాలి. ఈ దిశగా రైతులు, ప్రజలను చైతన్యం చేయాలి. ఈ మేరకు ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేయాలి. అని అన్నారు. అప్రమత్తత, ముందు జాగ్రత్త చర్యలతో అందరికీ ఆరోగ్యం అని సిఎం చంద్రబాబు అన్నారు. తగు జాగ్రత్తలతో వ్యాధుల నియంత్రణ చేపట్టాలని అన్నారు. ప్రజలపై వైద్య ఖర్చుల భారం తగ్గాలంటే ఆరోగ్య పరిరక్షణ అవగాహన పెరగాల్సిన అవసరం ఉందని సిఎం అన్నారు.

**విస్తృతంగా వైద్య పరీక్షలు నిర్వహించాలి :**

టాటా ట్రస్ట్-గేట్స్ ఫౌండేషన్ భాగస్వామ్యంతో చేపడుతున్న డిజిటల్ నెర్వ్ సెంటర్లు ప్రజారోగ్యంపై ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తాయి. ఇప్పటికే కుప్పంలో పైలెట్ ప్రాజెక్టుగా టాటా డిజిటల్ నెర్వ్ సెంటరును ప్రారంభించాం. వచ్చే ఏడాది జనవరిలో చిత్తూరు జిల్లా వ్యాప్తంగా టాటా డిజిటల్ నెర్వ్ సెంటర్లను ప్రారంభించబోతున్నాం.. అలాగే రాష్ట్ర వ్యాప్తంగా వచ్చే ఏడాది చివరికి ప్రారంభించబోతున్నాం. దీని కోసం జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయిలో కమాండ్ కంట్రోల్ సెంటర్లు ఏర్పాటు చేసుకోవాలి. ఈ సెంటర్లను సమర్థవంతంగా నడపగలిగితే.. పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించవచ్చు. తక్కువ ఖర్చులో ఎక్కువ వైద్య సేవలు అందించే లక్ష్యంతో డిజిటల్ నెర్వ్ సెంటర్లు పని చేస్తున్నాయి. టెక్నాలజీని వినియోగించుకోవడం ద్వారా తక్కువ ఖర్చుతో మెరుగైన వైద్య సేవలు ఎలా అందించవచ్చనే అంశాలపై అధ్యయనం చేయండి.. హ్యాకథాన్లు నిర్వహించండి. వీలైనన్ని వైద్య పరీక్షలు నిర్వహించడం ద్వారా ఉన్న రోగాలను ముందుగానే గుర్తించవచ్చు. ప్రతి మూడు నెలలు, ఆరు నెలలు, ఏడాదికోసారి వైద్య పరీక్షలు నిర్వహిస్తే ప్రజల అనారోగ్యం బారిన పడకుండా చర్యలు తీసుకోవచ్చు. తిరుపతి, విజయవాడ, విశాఖ వంటి నగరాల్లోని సిటీ డయాగ్నస్టిక్ సెంటర్లల్లో సేవలు పేదలకు అందుబాటులోకి తీసుకురావాలి. సీటీ స్కాన్, ఎంఆర్ఐ స్కానింగ్ వంటి వాటికి ప్రైవేట్ డయాగ్నస్టిక్ సెంటర్లల్లో భారీగా వసూళ్లు చేస్తారు. ప్రభుత్వం ఏర్పాటు చేసే సిటీ డయాగ్నస్టిక్ సెంటర్ల ద్వారా పేదలకు వివిధ వైద్య పరీక్షలను అందుబాటులోకి తేవాలి. పేదలతో పాటు.. ఇతరులకు కూడా తక్కువ వ్యయంతో డయాగ్నోస్టిక్ సేవలు అందించేలా చూడాలి. అని చంద్రబాబు సూచించారు.

**యోగాధ్యాయన పరిషత్ పునరుద్దరణ :**

గతంలో ఉన్న యోగధ్యాయన పరిషత్తును పునరుద్దరించండి. దీని కోసం ఓ సొసైటీని ఏర్పాటు చేయాలి. యోగాను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు.. నేచురోపతి, హోమియో, ఆయుర్వేదం, యూనాని వంటి సంప్రదాయ వైద్య పద్దతులను యాక్టివేట్ చేయాలి. యోగధ్యాయన పరిషత్ కోసం అవసరమైన సిబ్బందిని మెడికల్ సర్వీసెస్ రిక్రూట్మెంట్ బోర్డు ద్వారా నియమించుకోవాలి. యోగాధ్యాయన పరిషత్ ఏర్పాటు చేయడమే కాకుండా.. యోగా వల్ల కలిగే ప్రయోజనాలను ప్రజలకు వివరించేందుకు చర్యలు తీసుకోవాలి. ఇటీవల కాలంలో అవసరం ఉన్నా.. లేకున్నా.. సిజేరియన్ల ద్వారా కాన్పులు చేస్తున్నారు. యోగా చేస్తే ఎలాంటి ఆపరేషన్లు లేకుండానే సాధారణ ప్రసవాలకు అవకాశం ఉంటుంది. ఆఫ్ లైన్, ఆన్ లైన్ల ద్వారా యోగా శిక్షణ ఇచ్చేలా చూడాలి. యోగా ధ్యానం వంటివి ప్రతి ఒక్కరి జీవితంలో భాగమయ్యేలా చూడాలి. యోగా డే రోజున డిక్లరేషన్ ప్రకటించాం. ప్రకటనలతో సరిపెట్టకుండా.. ఆచరణలో పెట్టాలి. అని సీఎం చెప్పారు.

**పిల్లల్లో పోషకాహార లోపాలు గుర్తించాలి :**

చిన్న పిల్లల్లో పోషకాహార లోపాలను ముందుగానే గుర్తించేలా చూడాలి. దీని కోసం కేర్ అండ్ గ్రో పాలసీని సమర్థవంతంగా అమలు చేయాలి. చిన్నప్పుడే పిల్లల్లో లోపాలను గుర్తిస్తే వారు పెరిగి పెద్దవాళ్లయ్యాక ఇబ్బందులు ఉండవు. వైద్య రంగంలో టెక్నాలజీ వినియోగంపై ఇప్పటికే గేట్స్ ఫౌండేషన్ భాగస్వామ్యంతో పని చేస్తున్నాం. దీంతో పాటు.. ఐఐటీ చెన్నై వంటి వారి సేవలను కూడా ఉపయోగించుకోవాలి. ఈ మేరకు నిపుణులతో ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరుపుతూ.. టెక్నాలజీ పరంగా ఆయా సంస్థలతో సమన్వయం చేసుకోవాలి. అధికారులు కానీ.. వైద్య నిపుణులు కానీ క్షేత్రస్థాయి పర్యటనలు చేస్తే మరింత మంచి ఫలితాలు ఉంటాయి. ప్రజల హెల్త్ డేటా అందుబాటులో ఉంటే.. వారిని ఎప్పటికప్పుడు చైతన్యవంతులను చేయవచ్చు. ఇక ప్రతి నియోజకవర్గంలో వైద్య సేవలు అందుబాటులో ఉండేలా అన్ని రకాల చర్యలు తీసుకోవాలి. ప్రతి నియోజకవర్గంలో 100 పడకల ఆస్పత్రి ఉండాలనే ప్రభుత్వ పాలసీని పక్కాగా అమలు చేసేలా చూడాలి. ఇక గిరిజన ప్రాంతాల్లో ఉన్న వారికి వైద్య సేవలు అందించే అంశంపై ప్రత్యేక దృష్టి సారించాలి. ప్రైవేట్ ఆస్పత్రులకు ధీటుగా ప్రభుత్వాస్పత్రులను తీర్చిదిద్దాలి. ఈ మేరకు అవసరమైతే ఔట్ సోర్సింగ్ సేవలు తీసుకోవాలి. మెడికల్ కాలేజీల నిర్మాణం త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలి. రాష్ట్రంలో డీమ్డ్ యూనివర్శిటీల ఏర్పాటు చేసే అంశంపై దృష్టి సారించాలి. అని చంద్రబాబు చెప్పారు.

**150 పోస్టులకు గ్రీన్ సిగ్నల్ :**

ఇనిస్టిట్యూట్ ఆఫ్ ప్రివెంటివ్ మెడిసిన్ డైరెక్టరేట్లో పోస్టులను భర్తీ చేయాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ సీఎంను కోరారు. 723 పోస్టులకు గానూ.. కేవలం 143 మంది మాత్రమే ఉన్నారని మంత్రి చెప్పడంతో ముందుగా 150 పోస్టులను భర్తీ చేసేలా ప్రక్రియను చేపట్టాలని సీఎం ఆదేశించారు. అలాగే విదేశాల్లో వైద్య విద్యను అభ్యసించిన విద్యార్థులకు రిజిస్ట్రేషన్లు చేసే అంశంపై ఉన్న సమస్యను పరిష్కరించాలని మంత్రి సత్యకుమార్ కు సూచించారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వైద్య విద్యార్థులకు అర్థమయ్యేలా చెప్పాలని ముఖ్యమంత్రి చెప్పారు. ఈ సమీక్షలో వైద్యారోగ్య శాఖ ఉన్నతాధికారులు, టాటా ట్రస్ట్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## బీసీ హాస్టళ్లలో క్రీడలకు ప్రోత్సాహం




ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : క్రీడల్లో బీసీ హాస్టళ్ల విద్యార్థులు రాణించేలా ప్రణాళికలు రూపొందించామని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. హాస్టళ్లలో క్రీడా వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యమి స్తున్నామన్నారు. అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో మంత్రి సవితను శాప్ చైర్మన్ రవినాయుడు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బీసీ హాస్టళ్లలో క్రీడా వసతుల కల్పనపై ఇరువురు చర్చించారు. అనంతరం మంత్రి సవిత మాట్లాడుతూ, విద్యార్థులకు విద్యతో పాటు క్రీడలు ఎంతో అవసరమన్నారు. తల్లిదండ్రులకు, ఇంటికి దూరంగా ఉండే విద్యార్థులకు క్రీడలు ఎంతో ఉపశమనం కలిగిస్తూ మానసిక ఒత్తిడిని దూరం చేస్తాయన్నారు. అదే సమయంలో క్రీడల్లో సత్తా చాటే విద్యార్థులకు బంగారు భవిష్యత్తు ఉంటుందన్నారు. ఈ నేపథ్యంలో, బీసీ హాస్టళ్లు, ఎంజేపీ స్కూళ్లో క్రీడలకు అధిక ప్రాధాన్యమిస్తున్నామన్నారు. ఇప్పటికే స్పోర్ట్స్ కిట్లు విరివిగా అందజేస్తూ, మండల, జిల్లా, జోనల్, రాష్ట్ర స్థాయి పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. ఎందరో విద్యార్థులు పలు క్రీడల్లో సత్తా చాటుతున్నారన్నారు. టెన్త్, ఇంటర్ ఫలితాల్లో అత్యుత్తమ ఫలితాలు సాధిస్తూ, క్రీడల్లోనూ రాణిస్తున్నారన్నారు. బీసీ హాస్టళ్ల విద్యార్థులకు శాప్ కూడా సహకారమందిస్తే, దేశం గర్వించే క్రీడాకారులను అందించే అవకాశం కలుగుతుందన్నారు. ఇండోర్, అవుట్ డోర్ స్పోర్ట్స్ కిట్లు అందజేయాలన్నారు. శాప్ చైర్మన్ రవి నాయుడు మాట్లాడుతూ, క్రీడల్లో రాణించే బీసీ హాస్టల్ విద్యార్థులకు శాప్ తరఫున అండగా నిలుస్తామన్నారు. బీసీ హాస్టళ్లు, ఎంజేపీ స్కూళ్లల్లో క్రీడల అభివృద్ధికి తమవంతు సాయమందిస్తామన్నారు. అంతకుముందు మంత్రి సవితను శాప్ చైర్మన్ రవినాయుడు దుశ్శాలువాతో సత్కరించారు. ఈ సమావేశంలో రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి ఎస్.సత్యనారాయణ, డైరెక్టర్ చంద్రశేఖర్ రాజు, ఎంజేపీ స్కూల్స్ కార్యదర్శి మాధవీలత తదితరులు పాల్గొన్నారు.

## ఏవియేషన్ హబ్‌గా ఆంధ్రప్రదేశ్

**• మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి కృషితో ఏవియేషన్ రంగంలో కీలక పెట్టుబడులు • రాష్ట్రానికి రానున్న 9 ఫ్లైయింగ్ ట్రైనింగ్ ఆర్గనైజేషన్స్, 2 ఫ్లైట్ మ్యాన్యుఫ్యాక్చరింగ్ కంపెనీలు • ఆంధ్రప్రదేశ్‌కు ఏవియేషన్ రంగంలో పెట్టుబడుల వెల్లువ • రాష్ట్రానికి సుస్థిరమైన, నమ్మకమైన పెట్టుబడులు రాక • పెట్టుబడులు రాకతో నిరుద్యోగ యువతకు.. ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పన • రాష్ట్రంలో పెట్టుబడులకు అనుకూల వాతావరణంతోనే ఇది సాధ్యం**



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాబోయే రోజుల్లో ఆంధ్రప్రదేశ్ ఏవియేషన్ హబ్ గా మారబోతుందని.. రాష్ట్ర పెట్టుబడులు, మౌలిక సదుపాయాలు, రోడ్లు మరియు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.. నేడు సచివాలయంలోని ఆర్ బీ శాఖా కార్యాలయంలో మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డిని పలువురు పెట్టుబడుదారులు, పారిశ్రామికవేత్తలు మర్యాదపూర్వకంగా కలిశారు.. ఈ సందర్భంగా రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు 3 సంస్థలు తమ ఆసక్తిని మంత్రికి తెలియజేయడం జరిగింది. రాష్ట్రంలో గతేడాది కాలంలో విజనరీ లీడర్ గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, యువనేత లోకేష్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో పెట్టుబడులకు సానుకూల వాతావరణం ఏర్పడిందని.. దీంతో రాబోయే రోజుల్లో ఆంధ్రప్రదేశ్ పెట్టుబడులకు స్వర్గధామంగా మారబోతుందని మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి తెలిపారు.. ముఖ్యంగా నేడు దేశంలో ప్రముఖ ఏవియేషన్ సంస్థలు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి సానుకూలత వ్యక్తం చేయడం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికే తలమానికమని మంత్రి సంతోషం వ్యక్తం చేశారు.. నేడు ఆయా ఏవియేషన్ సంస్థల ప్రతినిధులతో మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి జరిపిన చర్చలు ఫలప్రదం కావడంతో, రాష్ట్రంలో పెట్టుబడి పెట్టేందుకు ఏవియేషన్ సంస్థలు సుముఖత తెలపడం జరిగింది... ఈ సందర్భంగా ఆయా సంస్థల ఆలోచనలు, దీర్ఘకాలిక వ్యూహాలతో కూడిన సమగ్ర నివేదికను మంత్రికి అందజేయడం జరిగింది.. రాబోయే రోజుల్లో పూర్తి స్థాయి ప్రతిపాదనలతో ముందుకు వస్తే, రాష్ట్రంలో ఆయా సంస్థల ఏర్పాటుకు త్వరితగతిన అనుమతులు మంజూరు చేస్తామని ఆ సంస్థ ప్రతినిధులకు మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి హామీ ఇవ్వడం జరిగింది. నేడు మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డితో జరిగిన సమావేశంలో స్కై బర్డ్ ఏవియేషన్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ రూ. 600 కోట్లతో ఫుల్ ఫ్లైట్ సిమ్యులేషన్ సెంటర్ ఏర్పాటుకు ఆసక్తిని కనబర్చడం జరిగింది.. రూ. 210 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు ఎఫ్ టీ ఓ హెలీ టాక్సీ సర్వీసెస్ సంస్థ ఆసక్తి చూపింది. అలాగే ఎఫ్ టీ ఓ హెలీ టాక్సీ సర్వీసెస్ సంస్థ రూ. 210 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు సుముఖత వ్యక్తం చేసింది. రాష్ట్రంలో ఔత్సాహిక యువతకు ఫైలెట్ లుగా శిక్షణ ఇవ్వడానికి ఫ్లైయింగ్ ట్రైనింగ్ ఆర్గనైజేషన్ () ఏర్పాటు చేయడానికి పెలిక్స్ ఏవియేషన్ అకాడమీ తమ ఆసక్తిని వ్యక్తం చేయడం జరిగింది. ఏవియేషన్ రంగంలో అపార అనుభవం ఉన్న ఇటువంటి జాతీయ స్థాయి గుర్తింపు పొందిన సంస్థలు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి ముందుకు రావడం నిజంగానే ఆంధ్రప్రదేశ్ కు శుభపరిణామమన్నారు.. ఇప్పటికే ఈప్లేన్ కంపెనీ , బ్లూజే ఏవియేషన్, మరియు మాగ్నమ్ వింగ్స్, సరళ ఏవియేషన్ సంస్థ, గోల్డెన్ ఎప్యూలెట్స్ ఏవియేషన్ అకాడమీ సంస్థ హరిబన్ ఏరోనాటిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ వంటి ప్రముఖ సంస్థలు... మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రంలో భారీ ఎత్తున పెట్టుబడులు పెట్టడానికి ఆసక్తి కనబర్చడమే కాదు, గతంలో మంత్రిని స్వయంగా కలిసి వారి ఆలోచనలు, కార్యాచరణ ప్రణాళికలు తెలియజేయడం జరిగింది.. ఈ క్రమంలో నేడు తాజాగా రాష్ట్రంలో స్కై బర్డ్ ఏవియేషన్ ప్రైవేట్ లిమిటెడ్, పెలిక్స్ ఏవియేషన్ అకాడమీ, ఎఫ్ టీ ఓ హెలీ టాక్సీ సర్వీసెస్ సంస్థలు పెట్టుబడులు పెట్టడానికి ముందుకు రావడం సంతోషించదగ్గ పరిణామం.... మొత్తంగా రాష్ట్రంలో ఏవియేషన్ రంగంలో 9 ఫ్లైయింగ్ ట్రైనింగ్ ఆర్గనైజేషన్స్ సంస్థలు, 2 ఫ్లైట్ మ్యాన్యుఫ్యాక్చరింగ్ కంపెనీలు, 5 ఈవీ టోల్స్ కంపెనీలు, 2 ఎమ్ ఆర్ ఓ 3 సిమ్యులేషన్స్ సెంటర్లు రానున్నాయి.

**మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనతో పెట్టుబడులు వరద :** రాష్ట్రంలో మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనతో సుస్థిరమైన, నమ్మకమైన కంపెనీలు సంస్థలు, పరిశ్రమలు, భారీగా పెట్టుబడులు పెట్టడానికి రాష్ట్రానికి క్యూ కట్టడం, తద్వారా స్థానికంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరగడం ద్వారా నిరుద్యోగానికి అడ్డుకట్ట వేయగలమనేది మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి విశ్వాసం.... దీని కోసం ఆంధ్రప్రదేశ్ పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రిగా రాష్ట్రంలో రహదారులు, పోర్టులు, రైల్వే, ఎయిర్ పోర్టులు వంటి మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యేకంగా దృష్టిసారించారు.. రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధే లక్ష్యంగా.. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పేరుగాంచిన సంస్థలతో అనునిత్యం ప్రత్యేకంగా చర్చలు జరపడం జరుగుతోంది.. గత వైసీపీ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ బ్రాండ్ ఇమేజ్ ను జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పూర్తిగా దిగజార్చిన క్రమంలో.. నేడు పెట్టుబడిదారుల్లో సడలిన నమ్మకాన్ని తిరిగి నిలబెట్టి, వారికి భరోసా కల్పించాల్సిన అవసరం కూటమి ప్రభుత్వంపై ఏర్పడింది. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు బ్రాండ్ ను ఉపయోగించుకుంటూ.. పెట్టుబడులు మౌలిక సదుపాయాల శాఖ మంత్రిగా పెట్టుబడులను ఆకర్షించే ప్రయత్నాలు చేయడంతో పాటు, ఇన్వెస్టర్ లకు తిరిగి రాష్ట్రంపై నమ్మకం కల్పించే ప్రయత్నం చేస్తున్నారు.. రాష్ట్రానికి పెట్టుబడుల రూపంలో వచ్చే ప్రతీ రూపాయి పెట్టుబడి ద్వారా.. స్థానికంగా నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి కల్పనలో అగ్రతాంబూలం వేసే విధంగా ఒక నిర్దిష్ట కార్యచరణ ప్రణాళికతో ముందుకు సాగుతున్నారు.

# నదులు అనుసంధానం తోనే రాష్ట్రం సస్యశ్యామలం

**• కాటన్ మహాశయుడే ముఖ్యమంత్రి చంద్రబాబుకి స్ఫూర్తి • కాటన్ వర్ధంతి కార్యక్రమంలో జల వనరుల శాఖ మంత్రి నిమ్మల**



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : జలవనరుల సద్వినియోగంతోనే ఏ ప్రాంతాన్ని అయినా సస్యశ్యామలం చేయవచ్చని, కరవు కాటకాలను పారదోలవచ్చని సర్ ఆర్థర్ కాటన్ మహాశయుడు నిరూపించారని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ప్రశంసించారు. ఆయన స్ఫూర్తిని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదర్శంగా తీసుకుని రాష్ట్రంలో నదుల అనుసంధాన ప్రక్రియకు శ్రీకారం చుట్టారని స్పష్టం చేశారు. నదుల అనుసంధానం ద్వారా రాష్ట్రాన్ని కరువు రహిత ప్రాంతంగా మార్చవచ్చని, ప్రతి ఎకరాకు నీరిచ్చి సిరిసంపదలు సృష్టించవచ్చని కార్యాచరణకు దిగినట్లు మంత్రి చెప్పారు.సచివాలయంలో గురువారం సర్ ఆర్థర్ కాటన్ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని ఆ మహనీయుడి చిత్రపటానికి నివాళులర్పించారు. ఆంగ్లేయుడైనప్పటికీ ఆర్థర్ కాటన్ ఆనాడు ముందు చూపుతో ధవళేశ్వరం,కృష్ణా ఆనకట్టల తో పాటు ఉభయ గోదావరి, కృష్ణా జిల్లాల్లో కాలువల నిర్మాణాలకు,కృషి చేసిన మహనుభావుడని కొనియాడారు. అయితే ఇన్నేళ్ల సుదీర్ఘ ఇరిగేషన్ చరిత్రలో గత ఐదేళ్ల జగన్ పాలన మాయని మచ్చలా తయారయింది అన్నారు. ఇరిగేషన్ రంగానికి జరిగిన నష్టం అపారమని ఆవేదన చెందారు. పోలవరం ప్రాజెక్టుతో పాటు ఇరిగేషన్ వనరులు విధ్వంసమయ్యాయి అన్న సంగతి తెలిస్తే కాటన్ దొర ఆత్మసైతం క్షోభిస్తుందన్నారు. కూటమి ప్రభుత్వం ఆవిర్భవించిన ఈ సంవత్సరంలోనే పోలవరం ప్రాజెక్టుతో పాటు, ఇరిగేషన్ రంగాన్ని చంద్రబాబు గాడిలో పెట్టారని మంత్రి నిమ్మల పేర్కొన్నారు. కాటన్ మహాశయుడి స్ఫూర్తితో గోదావరి వరద జలాలు వృధాగా సముద్రంలోకి పోకుండా పోలవరం-బనకచర్ల లింక్ ప్రాజెక్టుకు చంద్రబాబు రూపకల్పన చేశారని మంత్రి చెప్పారు. పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసి అటు ఉత్తరాంధ్రకు, ఇటు రాయలసీమకు సాగు, తాగు నీరు అందించాలని కూటమి ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉన్నట్లు చెప్పారు. ఇరిగేషన్ రంగానికి ప్రాధాన్యతనిచ్చే కార్యక్రమంలో భాగంగా రాష్ట్రంలో పంట కాలవలు, మురుగు డ్రైన్ల మెయింటినెన్స్ పనులకు రూ 700 కోట్లను కేటాయించి సాగునీరు సక్రమంగా అందజేస్తున్నట్లు ఆయన వివరించారు.

# వ్యవసాయ అనుబంధ రంగాలలో ఏపీదే అగ్రస్థానం




**• 8.8 శాతం వార్షిక వృద్ధి రేటు సాదించడం హర్షణీయం • ఘనంగా ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ 57వ స్నాతకోత్సవం • పాల్గొన్న విశ్వవిద్యాలయ కులపతి, రాష్ట్ర గవర్నర్ ఎస్ అబ్దుల్ నజీర్ • విద్యార్థులకు డిగ్రీలు, అవార్డులు అందజేత**

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ 2024-25వ సంవత్సరంలో వ్యవసాయ అనుబంధ రంగాలలో 8.8 శాతం వార్షిక వృద్ధి రేటు సాదించడంలో ప్రధమ స్థానంలో వుందని రాష్ట్ర గవర్నర్, విశ్వవిద్యాలయ కులపతి ఎస్ అబ్దుల్ నజీర్ పేర్కొన్నారు. గన్నవరం నియోజకవర్గం, ఉంగుటూరు మండలం ఆత్కూరు గ్రామంలోని స్వర్ణ భారత్ ట్రస్టు ప్రజా మందిరంలో గురువారం గుంటూరు జిల్లా, ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ 57వ స్నాతకోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర గవర్నరు, విశ్వవిద్యాలయ కులపతి ఎస్ అబ్దుల్ నజీర్ అధ్యక్షత వహించి డిగ్రీలు పూర్తి చేసుకున్న విద్యార్థులకు పట్టాలు అందించారు. ఈ కార్యక్రమానికి పంజాబ్ రాష్ట్ర ఎన్ఆర్ఐ కమిషన్ సభ్యుడు, పంజాబ్ రాష్ట్ర ప్రభుత్వ మాజీ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, విశ్రాంత ఐఏఎస్ అధికారి ఏ వేణు ప్రసాద్ ముఖ్య అతిధిగా విచ్చేసి స్నాతకోపన్యాసం చేశారు. కార్యక్రమంలో ముందుగా రాష్ట్ర గవర్నర్, విశ్వవిద్యాలయ కులపతి అనుమతితో ఉపకులపతి డాక్టర్ ఆర్ శారద జయలక్ష్మీ దేవి స్నాతకోత్సవ ప్రొసీడింగ్స్ ను ప్రారంభించారు. ఈ క్రమంలో ఆమె విశ్వవిద్యాలయం ఏర్పాటు, పుట్టుపూర్వోత్తరాలు, అందిస్తున్న కోర్సులు, సాధించిన విజయాలు వివరించారు. స్నాతకోత్సవంలో 46 మందికి డాక్టరేట్ లు, 196 మంది పోస్ట్ గ్రాడ్యుయేట్లు, 1,420 మంది గ్రాడ్యు యేట్లకు వివిధ పతకాలు మెరిట్ సర్టిఫికెట్లు అందించి అభినందించారు. అదేవిధంగా వ్యవసాయ శాస్త్రంలో అత్యుత్తమ పరిశోధనలకు గాను డాక్టర్ ఎం.వి. రెడ్డి జాతీయ అవార్డు 2024ను డాక్టర్ ప్రశాంత కె. దాష్, ఎ.డి.జి.-కమర్షియల్ క్రాప్స్ , ఐ సి ఏ ఆర్, న్యూఢిల్లీ, వి. రామచంద్రావు జాతీయ పురస్కారం-2024 ను డాక్టర్ పి.వి.సత్యనారాయణ, పరిశోధన సంచాలకులు, ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం వారికి ప్రధానం చేసారు. ఇదే క్రమంలో పలువురు ప్రొఫెసర్లు, సైంటిస్టులకు మెరిటోరియస్ టీచర్ అవార్డ్స్, మెరిటోరియస్ రీసెర్చ్ సైంటిస్ట్ అవార్డ్స్, మెరిటోరియస్ ఎక్స్టెన్షన్ సైంటిస్ట్ అవార్డ్స్, యంగ్ సైంటిస్ట్ అవార్డ్స్ అందించారు. ఈ సందర్భంగా రాష్ట్ర గవర్నరు మాట్లాడుతూ 2050 నాటికి దేశ జనాభా 1.6 బిలియన్లు పెరిగే అవకాశం ఉంటుండగా దీని ప్రభావం వలన ఆహార ఉత్పత్తి డిమాండ్ 400 మిలియన్ టన్నులకు పెరిగే అవకాశం ఉందన్నారు. ఈ డిమాండ్‌ను తీర్చడానికి ఇంకా ఎక్కువ మొత్తంలో ఆహార ధాన్యాలను ఉత్పత్తి చేయాల్సిన అవసరం వుందన్నారు. 2024 లో వ్యవసాయ రంగం దేశ జిడిపికి సుమారు 16 శాతం వరకు దోహదపడిందని, ఈ రంగం దేశ జనాభాలో దాదాపు 46.1 శాతం మందికి జీవనోపాధిని కూడా కల్పిస్తుందని పేర్కొన్నారు. ఆర్థిక సర్వే 2025 ప్రకారము, ఈ రంగం 2025వ సంవత్సరంలో దాదాపు 3.8 శాతం వృద్ధి రేటును సాదించిందని, అయితే, కనీస అవసరాలైన ఆహారం, దాణా పశుగ్రాసం డిమాండ్‌ను తీర్చడానికి మాత్రమే కాకుండా, పేదరిక నిర్మూలనకు, దేశం మొత్తం ఆర్థిక వృద్ధికి మద్దతు ఇవ్వడానికి, దేశ జిడిపిలో 8-9 శాతం వృద్ధిని కొనసాగించడానికి సంవత్సరానికి 4 శాతం వ్యవసాయ వృద్ధి రేటు అవసరం అన్నారు. ఆంధ్రప్రదేశ్ 2024-25వ సంవత్సరంలో వ్యవసాయ అనుబంధ రంగాలలో 8.8 శాతం వార్షిక వృద్ధి రేటు సాదించడంలో ప్రధమ స్థానంలో వుందని తెలిపారు. ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యా లయం, రాష్ట్రంలోనే కాకుండా దేశంలోని రైతాంగానికి 60 సంవత్సరాల నిబద్ధతతో కూడిన సేవలను అందిస్తోందని, అసాధారణ వ్యవసాయ ప్రతిభను పెంపొందించడంలో సుదీర్ఘమైన, విశిష్టమైన చరిత్రను కలిగి ఉందని పేర్కొన్నారు. విశ్వవిద్యాలయ విద్యార్థులు జాతీయంగా అత్యధిక సంఖ్యలో పోస్ట్ గ్రాడ్యుయేట్ స్కాలర్‌షిప్‌లను పొందడం, ఐ.సి.ఎ.ఆర్ వారి ఎ.ఐ.ఇ.ఇ.ఎ. పరీక్షలలో విజయం సాధించడం ద్వారా విద్యా నైపుణ్యాన్ని పెంపొందించడంలో ఎంతో గర్వంగా ఉందన్నారు.

# ఆపదలో ఉన్న మహిళలను ఆదుకొంటాం

**• ప్రతి మహిళా శక్తి యాప్‌ను డౌన్లోడ్ చేసుకోవాలి • సెల్‌ఫోన్ వాడకంలో జాగ్రత్తలు వహించి టెక్నాలజీని సద్వినియోగం చేసుకోవాలి • రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ**




శ్రీ సత్య సాయి జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ : మహిళలు, బాలికల హక్కులు, చట్టాలపై అవగాహన కలిగి ఉండి తెలివిగా, జాగ్రత్తగా నడుచు కోవాలని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్పర్సన్ రాయపాటి శైలజ తెలిపారు. శ్రీ సత్య సాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తి నందు గురువారం శ్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహిళా సంక్షేమం భద్రత హక్కులపై జిల్లా స్థాయి అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయగా ముఖ్య అతిథిగా చైర్ పర్సన్ రాయపాటి శైలజ, శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ వి. రత్న, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, ఐ సి డి ఎస్ పి డి శ్రీదేవి హాజరయ్యారు. సందర్భంగా చైర్ పర్సన్ రాయపాటి శైలజ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళల భద్రతకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. పాఠశాలలో కళాశాలలో విద్యార్థినిలకు ఇప్పటికే సంపూర్ణ అవగాహన ఎంతో ముఖ్యమని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న చట్టాలతో పాటు మహిళా రక్షణ భద్రత సాధికారతపై చైతన్యవంతులు కావాలని సూచించారు. ఎక్కడైనా బాల్యవివాహాలు గృహహింస మహిళా ఉద్యోగులకు వేధింపులు మైనర్ బాలికలపై వేధింపులు ఫిర్యాదులు వస్తుందన్న క్షేత్రస్థాయిలో విచారించి వాటిని నివారించడానికి చర్యలు తీసుకోవడం జరుగుతోందని తెలియజేశారు. కళాశాలల విద్యార్థినులు, మహిళలు తప్పక తమ సెల్ ఫోన్ నందు శక్తి యాప్ ను డౌన్లోడ్ చేసుకోవాలని సూచించారు. ఏదైనా సమస్య ఎదురైతే ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేయాలన్నారు. అలాగే మోసపూరిత మాటలు నమ్మవద్దని తల్లిదండ్రులు ఆశయాలను నెరవేర్చడానికి సంకల్పించాలని పేర్కొన్నారు. చెడు అలవాట్లకు లోనై జీవితం నాశనం చేసుకోవద్దని హితవు పలికారు. జిల్లాలో బాల్య వివాహాలు జరగకుండా కట్టుదిట్టమైన చర్ల తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చిత్ర ప్రదర్శనను చైర్ పర్సన్ తిలకించారు. ఆపై మహిళ రక్షణ, భద్రత, సాధికారత కోసం నేను సైతం అన్న ఫ్లెక్సీలో సంతకం చేశారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి ఆర్డీవో సువర్ణ, డి.ఎస్.పి ఆదినారాయణ డి ఈ ఓ కృష్ణయ్య, ఎస్ ఎస్ పి ఓ దేవరాజు ఉద్యోగులు పాల్గొన్న వారిలో ఉన్నారు.



# అమరావతి క్వాంటం వ్యాలీ ఏర్పాటులో క్యూపిఐఏఐ భాగస్వామ్యం

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అమరావతి క్వాంటం వ్యాలీలో క్యూపిఐఏఐ భాగస్వామ్యం కానుంది. నేషనల్ క్వాంటం మిషన్లో భాగంగా దేశంలోనే తొలిసారిగా అమరావతిలో ఏర్పాటు చేస్తున్న క్వాంటం వ్యాలీలో క్యూపిఐఏఐ కూడా భాగస్వామ్యం వహించనుంది. దీనిలో అధునాతన 8 క్యూబిట్ క్వాంటం కంప్యూటర్ ఏర్పాటుకు క్యూపిఐఏఐ సంస్థ ముందుకు వచ్చింది. ఈ అంశంపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఆ సంస్థ వ్యవస్థాపకులు నాగేంద్ర నాగరాజన్తో చర్చించారు. ప్రజా ప్రయోజనాల కోసం ఉపకరించే ఆవిష్కరణలు, అలాగే, విద్యార్థుల పరిశోధనలకు ఉపయోగపడేలా ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని సిఎం అన్నారు. దీనితో పాటు అమరావతిలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ కేంద్రాన్ని కూడా ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి క్యూపిఐఏఐను కోరారు. తద్వారా విద్యార్థులు, పరిశోధకులు, స్టార్టప్లు క్వాంటం అల్గారిథంలు, అప్లికేషన్లను రూపొందించుకునేందుకు అవకాశం ఏర్పడుతుందని ముఖ్యమంత్రి అభిప్రాయం వ్యక్తం చేశారు. వివిధ రంగాల్లో క్వాంటం కంప్యూటింగ్ సేవలు రాష్ట్రంలో వివిధ పంటల సాగులో కచ్చితత్వం, తెగుళ్లకు సంబంధించిన అంశాలను అంచనా వేసేందుకు క్వాంటం కంప్యూటింగ్ ఉపకరించాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. అదే సమయంలో వ్యవసాయ ఉత్పత్తి పెరిగేలా సూచనలు, సలహాలను సకాలంలో ఇవ్వటం ద్వారా రైతుల ఆదాయాలను మెరుగుపరిచేందుకు ఈ సాంకేతికత దోహద పడాలని సీఎం పేర్కొన్నారు. రాష్ట్రంలో నీటి వనరులను సమర్థంగా నిర్వహించేందుకు వీలుగా క్వాంటం టెక్నాలజీని వాడాలన్నారు. వ్యాధుల నిర్ధారణ, మెడికల్ లాజిస్టిక్ తదితర అంశాల్లోనూ క్వాంటం సిమ్యులేషన్స్ను సమర్థంగా వినియోగించవచ్చని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. యువతకు నైపుణ్యాలను కల్పించే అంశంలోనూ క్వాంటం టెక్నాలజీ తీసుకునేలా ప్రభుత్వం యోచన చేస్తోంది. విద్య, పరిశోధన, ఇన్నోవేషన్ రంగాల్లో డీప్ టెక్ ద్వారా సమాజానికి విస్తృత ప్రయోజనాలు కల్పించటమే లక్ష్యంగా క్యూపిఐఏఐ, నేషనల్ క్వాంటం మిషన్, అమరావతి క్వాంటం వ్యాలీ పనిచేస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు.

# 26 నుంచి సిఎం చంద్రబాబు సింగపూర్ పర్యటన

● పెట్టుబడుల సాధనే లక్ష్యంగా ప్రముఖ సంస్థల ప్రతినిధులతో భేటీలు ● బ్రాండ్ ఏపి ప్రమోషన్తో పరిశ్రమలు తెచ్చేందుకు 6 రోజుల పర్యటన

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్కు పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సింగపూర్ లో పర్యటించనున్నారు. ఈ నెల 26 నుంచి 31 తేదీ వరకు 6 రోజుల పాటు ఆయన ఆ దేశంలో పర్యటించి దిగ్గజ సంస్థల ప్రతినిధులు, యాజమాన్యాలు, ప్రముఖులు, పారిశ్రామిక వేత్తలతో భేటీ కానున్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత దావోస్ పర్యటనకు వెళ్లిన సిఎం...రెండో విదేశీ పర్యటనగా సింగపూర్ కు వెళుతున్నారు. బ్రాండ్ ఎపి ప్రమోషన్ తో రాష్ట్రానికి పెట్టుబడులను సాధించేందుకు ఈ పర్యటనను వేదిక చేసుకోనున్నారు. ప్రభుత్వం తీసుకు వచ్చిన నూతన పారిశ్రామిక పాలసీలు, స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానాలను వివరించి పెట్టుబడుదారులను ఆహ్వానించనున్నారు. పోర్టులు, ఎయిర్ పోర్టులు, హైవేలు, హార్బర్లు, భూముల లభ్యత, కనెక్టివిటీ, 1053 కి.మీ తీర ప్రాంతం, నిపుణులైన మానవ వనరులు గురించి వివరించనున్నారు. అలాగే పారిశ్రామిక వేత్తలను పెట్టుబడులు పెట్టాల్సిందిగా కోరనున్నారు. 6 రోజుల పర్యటనలో సీఈఓలు, కంపెనీల ప్రతినిధులతో భేటీ కానున్నారు. మొదటి రోజు సింగపూర్ సహా సమీప దేశాల్లో నివసిస్తున్న ప్రవాసాంధ్రుల సంఘం నిర్వహించే 'తెలుగు డయాస్పోరా' సమావేశంలో ముఖ్యమంత్రి పాల్గొననున్నారు. ఏపీలో పెట్టుబడులపై ఆయా దేశాల వారిని ఆహ్వానించనున్నారు. పేదరిక నిర్మూలనకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పీ4 కార్యక్రమంలో భాగస్వాములు కావాలని సిఎం పారిశ్రామిక వేత్తలను కోరనున్నారు.

**విశాఖ పెట్టుబడుల సదస్సు లక్ష్యంగా...**

ఏపీలో పోర్టు ఆధారిత ప్రాజెక్టులు, సెమి కండక్టర్లు, ఏఐ, డేటా సెంటర్ల ఏర్పాటుకు సంబంధించిన పెట్టుబడులపై ముఖ్యమంత్రి చర్చించనున్నారు. ఈ ఏడాది నవంబరులో విశాఖలో నిర్వహించే పెట్టుబడుల సదస్సుకు సింగపూర్ పారిశ్రామిక



వేత్తలను ఆహ్వానించేందుకు గానూ ఆ దేశానికి చెందిన ప్రముఖులతోనూ ముఖ్యమంత్రి భేటీ కానున్నారు. డిజిటల్ ఎకానమీ, ఫిన్టెక్పై నిర్వహించే బిజినెస్ రౌండ్ టేబుల్ సమావేశాల్లో కూడా ముఖ్యమంత్రి పాల్గొంటారు. అలాగే సింగపూర్లో నిర్వహించే బిజినెస్ రోడ్ షోకు హాజరవుతారు. ఆ దేశంలోని వివిధ మౌలిక సదుపాయాలు, లాజిస్టిక్ కేంద్రాలను కూడా సీఎం సందర్శించనున్నారు.

## మత్స్యకారుని కుటుంబానికి రూ. 10 లక్షల సాయం

రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ప్రత్యేక చొరవ



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : గార మండలం బందరువానిపేటకు చెందిన మత్స్యకారుడు బడి గజేంద్ర మృతి చెందడంతో ఆయన కుటుంబానికి కూటమి ప్రభుత్వం అండగా నిలిచింది. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ప్రత్యేక చొరవతో ప్రభుత్వం రూ.10 లక్షల పరిహారం ప్రకటించింది. ఈ పరిహారంలో ప్రభుత్వం నుంచి రూ.5 లక్షలు, మత్స్యశాఖ నుంచి రూ.5 లక్షలు మంజూరు చేయనున్నట్లు మంత్రి తెలిపారు. సముద్రంలో వేటకు వెళ్లే మత్స్యకారులు తప్పనిసరిగా భద్రతా చర్యలు తీసుకోవాలని, ఈ విషయంపై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని మత్స్యశాఖ అధికారులను ఆయన ఆదేశించారు. కుటుంబంలో పెద్ద దిక్కును కోల్పోయి దుఃఖంలో ఉన్న కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలిచి భరోసా ఇచ్చిందని, అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెంటనే స్పందించి సాయం మంజూరు చేయడం వల్ల మృతుడి కుటుంబానికి తక్షణ భరోసా లభించిందని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు.



# ప్రధానమంత్రి జన జాతీయ వికాస్ మిషన్ అమలులో ఏపీ ఉత్తమం

● లోక్ సభలో తెదేపా పార్లమెంటరీ పార్టీ ఫ్లోర్ లీడర్ లావు శ్రీకృష్ణదేవరాయలు వెల్లడి
● రూ.709.60 లక్షల నిధులతో 115 హాట్ బజార్ల ఏర్పాటు

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : నరసరావుపేట ఎంపీ, లోక్సభలో తెలుగు దేశం పార్టీ (టీడీపీ) ఫ్లోర్ లీడర్ లావు శ్రీ కృష్ణదేవరాయలు పార్లమెంట్ సమావేశాల్లో ప్రధాన్ మంత్రి జనజాతీయ వికాస్ మిషన్ (పీఎంజీవీఎం) అమలుపై లేవనెత్తిన ప్రశ్నకు సమాధానంగా గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ, రాష్ట్రాలవారీగా మిషన్ అమలుపై గురువారం సమగ్ర సమాచారం సమర్పించింది. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మిషన్ అమలులో ఉత్తమంగా ప్రదర్శన చేసిన రాష్ట్రాలలో ఒకటిగా నిలిచిందని వెల్లడించింది. 2018-19 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రానికి రూ.709.50 లక్షల నిధులతో పాటు, 115 హాట్ బజార్లు, ఒక నిల్వ సదుపాయం (స్టోరేజ్ ఫెసిలిటీ), ఒక అదనపు మౌలిక వసతి మంజూరు చేయడం జరిగిందని వెల్లడించింది. ఈ చర్యల ద్వారా గిరిజన మార్కెట్లను బలోపేతం చేసి, విలువ చైన్లకు చేరువయ్యే అవకాశాలను పెంచడం లక్ష్యంగా పెట్టుకున్నామని సంబంధిత మంత్రిత్వ శాఖ వెల్లడించింది. 2023-25 కాలంలో రాష్ట్రంలో 8 గిరిజన కళాకారుల మేళాలు నిర్వహించారని, ఇవి గిరిజన ఉత్పత్తులకు ప్రాచుర్యం కల్పించడం, జీవనోపాధిని మెరుగుపరచడం మరియు కళాకారుల మార్కెట్ లభ్యతను పెంచడంలో ముఖ్య పాత్ర పోషించాయని తెలియజేసారు. జాతీయ స్థాయిలో చూస్తే, ఇప్పటివరకు 1,372 ఆధునిక హాట్లు, 639 నిల్వ సదుపాయాలు మరియు 22 అదనపు మౌలిక వసతుల ప్రాజెక్టులు మంజూరయ్యాయని వెల్లడించింది. ట్రైఫెడ్ తన ప్రచార కార్యక్రమాలను బలపరచడంతో పాటు 2023-24లో 61 కళాకారుల మేళాలు, 20 ప్రదర్శనలు నిర్వహించగా, 2023-25లో ఇప్పటివరకు 18 మేళాలు మరియు 30 ప్రదర్శనలు నిర్వహించడం జరిగిందని రిపోర్టులో వెల్లడించింది. ఈ సందర్భంగా లావు శ్రీ కృష్ణదేవరాయలు గారు మంత్రిత్వ శాఖ మరియు ట్రైఫెడ్ను అభినందిస్తూ, నిధుల సమయోచిత వినియోగం, సమర్థవంతమైన పర్యవేక్షణ మరియు గిరిజన సముదాయాల సాంఘిక-ఆర్థిక అభివృద్ధికి నిరంతర సహకారం అవసరమని హితవు పలికారు.

## శ్రీవారిపై అచంచల భక్తి..

వీలునామాతో తితిదేకు భారీ విరాళం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : తిరుమల శ్రీవారిపై ఓ వ్యక్తి తన అచంచలమైన భక్తిని చాటుకున్నారు. కాలధర్మం తర్వాత వీలునామా ద్వారా భారీ విరాళాన్ని తితిదేకు ఇచ్చేట్టు ఏర్పాటు చేశారు. వివరాల్లోకి వెళితే.. హైదరాబాద్కు చెందిన ఐఆర్ఎస్ అధికారి వైవీఎస్ఎస్ భాస్కర్రావు ఇటీవల కాలధర్మం చెందారు. ఆయన చివరి కోరిక మేరకు ట్రస్టీలు ఎం. దేవరాజ్రెడ్డి, సత్యనారాయణ, లోకనాథ్ తితిదేకు వీలునామా సంబంధిత పత్రాలను అందజేశారు.

రూ.3కోట్ల విలువ చేసే నివాస గృహం, రూ.66లక్షలను విరాళంగా ప్రకటిస్తూ భాస్కర్రావు వీలునామా రాశారు. వనస్థలిపురంలో 'ఆనంద నిలయం' పేరుతో ఉన్న 3,500 చదరపు అడుగుల విస్తీర్ణంలోని భవనాన్ని ఆధ్యాత్మిక కార్యకలాపాల కోసం వినియోగించాలన్న ఉద్దేశంతో తితిదేకి విరాళంగా ఇస్తున్నట్లు వీలునామాలో ఆయన పేర్కొన్నారు. బ్యాంకులో దాచుకున్న సొమ్ములో తితిదే అన్నప్రసాదం ట్రస్టుకు రూ.36లక్షలు, సర్వశ్రేయాస్, వేద పరిరక్షణ, గో సంరక్షణ, విద్యాదాన, శ్రీవాణి ట్రస్టులకు రూ.6లక్షల చొప్పున విరాళంగా అందివ్వాలని భాస్కర్రావు పేర్కొన్నారు. తన జీవితాంతం వేంకటేశ్వర స్వామి సేవలో అంకితమై ఉండాలని ఆకాంక్షించిన భాస్కర్రావు అంతిమ కోరిక మేరకు ఆయన తదనంతరం ట్రస్టీలు తితిదేకు చెందాల్సిన ఆస్తిపత్రాలు, చెక్కులను తితిదే అదనపు ఈవో వెంకయ్యచౌదరికి అందజేశారు. గురువారం ఉదయం శ్రీవారి ఆలయంలోని రంగనాయకుల మండపంలో అందించారు. ఈ సందర్భంగా భాస్కర్రావు ట్రస్టీలను అదనపు ఈవో అభినందించారు.

**ట్రినిటీ కంబైన్ సంస్థ రూ.2కోట్ల విరాళం**

హైదరాబాద్కు చెందిన ట్రినిటీ కంబైన్ సంస్థ తితిదే అన్న ప్రసాదం ట్రస్టుకు రూ.2కోట్ల విరాళం అందజేసింది. ఈ మేరకు ఆ సంస్థ ప్రతినిధులు తితిదే అదనపు ఈవో వెంకయ్యచౌదరికి సంబంధిత డీడీలను అందించారు. ఈ సందర్భంగా దాతలను అదనపు ఈవో అభినందించారు.

# రూ.1,000 కోట్లతో 2,000 కి.మీ. కొత్త రోడ్ల నిర్మాణం

● మరో రూ.500 కోట్లతో రహదారులకు మరమ్మత్తులు ● రోడ్ల స్థితిగతులు-తీసుకోవాల్సిన చర్యలపై 15 రోజుల్లో సమగ్ర నివేదిక
● వాహనాల రద్దీ తెలిసేలా ప్రతీ 50 కి.మీ.కు సీసీ కెమేరాలు ఏర్పాటు ● రహదారులు భవనాల శాఖపై సమీక్షలో సీఎం చంద్రబాబు దేశం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్రంలోని 2,000 కిలోమీటర్ల మేర రాష్ట్ర, జిల్లా రహదారులను రూ.1,000 కోట్లతో కొత్తగా నిర్మించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. ఇందుకు సంబంధించి అంచనాలు, టెండర్ల ప్రక్రియను వెంటనే మొదలుపెట్టాలని సూచించారు. మరో రూ.500 కోట్లతో రాష్ట్రంలో దెబ్బతిన్న మిగిలిన రహదారుల మరమ్మతులు వర్షాకాలంలోనూ కొనసాగించాలని... వీలున్నంత త్వరగా వీటిని పూర్తి చేయాలని స్పష్టం చేశారు. గురువారం సచివాలయంలో ఆర్ అండ్ బీ అధికారులతో సమీక్ష నిర్వహించిన ముఖ్యమంత్రి... రాష్ట్రంలోని రహదారుల పరిస్థితిపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. గత ప్రభుత్వంలో ఐదేళ్ల పాటు రహదారుల నిర్మాణం, మరమ్మతులపై తీవ్ర నిర్లక్ష్యం చూపడంతో అధ్వాన్నంగా తయారయ్యాయని ముఖ్యమంత్రి అన్నారు. రాష్ట్రంలో ఇంకా ఎన్ని రోడ్లు మరమ్మతులు చేయాలి.. ఏవి కొత్తగా నిర్మించాలి.. నిర్వహణకు ఏ రహదారులు ఇవ్వాలి... అనేదానిపై 15 రోజుల్లోగా నివేదిక సమర్పించాలని ముఖ్యమంత్రి నిర్దేశించారు. సంప్రదాయ విధానంలో రోడ్లు నిర్మించడం వల్ల ఆర్థికంగా భారం కావడంతో పాటు, నాణ్యత విషయంలోనూ అనుకున్నంత స్థాయిలో లేవని... అందుకే, రహదారుల నిర్మాణంలో అత్యాధునిక విధానాలను అనుసరించాలని సూచించారు. మరోవైపు ఇప్పటికే రాష్ట్రంలో 20,000 కి.మీ. మేర రహదారులను గుంతలు లేకుండా మరమ్మతులు పూర్తి చేశామని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు.

**జాతీయ ప్రమాణాలతో రాష్ట్ర రహదారులు**

'జాతీయ రహదారుల తరహాలో రాష్ట్ర రహదారులు ఉండాలి. ప్రతీ రహదారి నిర్దేశిత ప్రమాణాలతో నిర్మించాలి. వర్షాకాలం ముగిసిన వెంటనే నవంబర్ నుంచి కొత్త రహదారుల నిర్మాణం చేపట్టాలి. ఏ రోడ్డు ఏ కాంట్రాక్టర్ నిర్మించారు, ఎవరు మెయింటైన్ చేస్తున్నారు.. అనే వివరాలు ఆన్లైన్లో ఉంచాలి. ప్రతీ 50 కి.మీ. చొప్పున అన్ని రహదారులపై సీసీ కెమేరాలు ఏర్పాటు చేయాలి. రాష్ట్రంలోని అన్ని రహదారుల్లో మరమ్మత్తుల నిర్వహణను కాంట్రాక్టర్లకు అప్పగించి.. వర్షాకాలంలో రోడ్లు పాడవ్వకుండా కాపాడుకునేలా చర్యలు తీసుకోవాలి.' అని ముఖ్యమంత్రి అన్నారు.

**పీపీపీ విధానంలో రోడ్ల అభివృద్ధికి ప్రతిపాదనలు**

12,653 కి.మీ పొడవున రాష్ట్ర హైవేలు ఉండగా... ఇందులో 20 కి.మీ. కన్నా పొడవైన రోడ్లను పీపీపీ విధానంలో అభివృద్ధి చేయడానికి ఆస్కారం ఉందని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. 20 కి.మీ. కన్నా పొడవైన రాష్ట్ర హైవేలు మొత్తం 260 వరకు ఉన్నాయి. అంటే 10,200 కి.మీ పొడవైన రాష్ట్ర హైవేలను పీపీపీ విధానంలో చేపట్టేందుకు వీలుంది. వీటిలో అత్యధిక రద్దీ ఉన్న 1,332 కి.మీ పొడవైన 18 రహదారులను ఫేజ్ 1, ఏ కింద..., 40 కి.మీ. కన్నా ఎక్కువ పొడవున్న 67 రహదారులు మొత్తం 3,854 కి.మీ మేర ఫేజ్ 1, బీ కింద..., అలాగే, 20 నుంచి 40 కి.మీ. మధ్య ఉన్న 175 రహదారులు మొత్తం 5,039 కి.మీ. ఫేజ్ 2 కింద... అదనంగా 115 కి.మీ పొడవున్న యలమంచిలి-గాజువాక, గాజులమండ్యం-శ్రీసిటీ(సెజ్) రోడ్లు కూడా పీపీపీ విధానంలో నిర్మించేందుకు ప్రతిపాదనలు రూపొందించారు. దీనిపై మరింత అధ్యయనం చేసి తుది నివేదిక ఇవ్వాలని అధికారులకు ముఖ్యమంత్రి సూచించారు.

# మంత్రి నిమ్మల రామానాయుడుపై దాడి కేసు సిఐడికి అప్పగింత

● గత వైసిపి ప్రభుత్వంలో కేసు నమోదు చేయని పోలీసులు ● నేడు లోతుగా దర్యాప్తునకు ఆదేశాలు



ఏలూరు, సూర్య బ్యూరో :గత వైసిపి ప్రభుత్వంలో ఇప్పటి రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు పై జరిగిన దాడికి సంబంధించిన కేసును రాష్ట్ర ప్రభుత్వం సిఐడికి అప్పగించింది. అప్పట్లో దాడి ఘటన పై పాలకొల్లు పట్టణ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినా, వైసిపి రాజకీయ ప్రమేయంతో కేసు నమోదు చేయలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే 2022 లో చేసిన ఫిర్యాదును కేసుగా నమోదు చేశారు. నర్సాపురం డిఎస్పి విచారణ నేపధ్యంలో తాజాగా దీనిపై లోతుగా దర్యాప్తు జరిపేందుకు సిఐడికి బదలాయిస్తూ డిజిపి ఉత్తర్వులు జారీ చేశారు. సిఐడి డిఎస్పీ మోహన్ నేతృత్వంలో అయిదుగురు సభ్యులతో కూడిన సిట్ ను ఏర్పాటు చేశారు. ఈ కేసుకు సంబందించి పూర్తి వివరాల్లోకి వెళ్తే 2022 లో వైసిపి ప్రభుత్వంలో పాలకొల్లు పట్టణ టిడ్కో గృహాల కాలనీ వద్ద జరిగిన గృహాల పంపిణీ కార్యక్రమం జరిగింది. అప్పటి మంత్రులు ఆదిమూలం సురేష్, కారుమూరి నాగేశ్వరరావు, కొట్టు సత్యన్నారాయణ, మరియు అప్పటి నర్సాపురం ఎమ్మెల్యే ముదునూరి ప్రసాద రాజు గార్లు పాల్గొన్నారు. ప్రొటోకాల్ ప్రకారం నాటి అధికారిక ఇళ్ళ పంపిణీ సభకు స్థానిక శాసన సభ్యుడు డాక్టర్. నిమ్మల రామానాయుడు అధ్యక్షత వహించవలసి ఉండగా, అధికారుల పిలుపు మేరకు సభాకార్యక్రమంలో పాల్గొనడానికి, సభావేదికపైకి అప్పటి స్థానిక ఎమ్మెల్యేగా ఉన్న నిమ్మల రామానాయుడు, అప్పటి ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్ వేదిక పైకి ఎక్కుచుండగా, ప్రొటోకాల్ లేకుండా సభావేదిక కు సంబందం లేని, వైసిపి కార్యకర్తలు మరికొంతమంది కిరాయి మూకలను కుట్రపూరితంగా వేదికపై ఉంచి స్థానిక శాసనసభ్యులు నిమ్మల రామానాయుడు, ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్ ను, వేదిక పైకి వస్తుండగా, వారిని రాకుండా నిరోధించి వారిపై భౌతిక దాడికి పాల్పడ్డారు. ఈ ఘటనలో నిమ్మల రామానాయుడుకు రక్షణగా నిలిచిన వారిపై కూడా భౌతిక దాడికి పాల్పడ్డారు.ఈదాడిలో వైసిపి కార్యకర్తలు ఉపయోగించిన బటన్ నైఫ్ ను అప్పటి పోలీసు వారు స్వాధీనం చేసుకున్నారు. దీనిపై స్థానిక పోలీస్ స్టేషన్ కు, డిజిపి, డిఐజి, ఎస్పీ, కలెక్టర్ కు రామానాయుడు ఫిర్యాదులు చేసినప్పటికీ పట్టించుకోలేదు.మరి ఈనాటి శాసనసభ్యులు డాక్టర్ నిమ్మల రామానాయుడు మరియు భాదితులపై దాడిని నిరసిస్తూ,నాటి ప్రతిపక్షనేత చంద్రబాబు నాయుడు సైతం డిజిపి కి ఫిర్యాదు చేసినప్పటికీ అప్పటి వైసిపి ప్రభుత్వం, స్థానిక నాయకులు వత్తిడితో కేసు నమోదు చేయకపోగా, అప్పటి భాదితులపై ఎదురు కేసులు నమోదు చేసి, కోర్టుల చుట్టూ తిప్పుచున్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే 2022 సంవత్సరంలో జరిగిన దాడిపై, అప్పటి ఫిర్యాదును కేసుగా నమోదు చేసి, నర్సాపురం డిఎస్పీ శ్రీవేద విచారణ చేపట్టారు. అప్పట్లో శాసనసభ్యులు నిమ్మల రామానాయుడు పై పథకం ప్రకారం కుట్రపూరిత దాడికి పాల్పడ్డారని, ఆసమయంలో దాడిచేసిన వ్యక్తులు మారణాయుధాలు ధరించారని, విచారణలో పేర్కొన్నారు.సదరు దాడిని నిరోధించడానికి ప్రయత్నించిన వ్యక్తులపై కూడా భౌతిక దాడి చేసి, కులం పేరుతో దూషించారని, పోలీసు విచారణ లో సాక్ష్యులు తెలిపారు. ఈదాడిలో కొంత మంది మారణాయుధాలతో నిమ్మల రామానాయుడు పై దాడికి పాల్పడగా, తృటిలో తప్పించుకున్నారని,ఈ దాడిలో బలమైన కుట్ర ఉన్నట్లు, కుట్రకోణంపై లోతైన దర్యాప్తు జరపాలని, సిఐడి ఆధ్వర్యంలో సిట్ ఏర్పాటు చేస్తూ సిఐడి డిఐజి ఆదేశాలు జారీచేశారు.

# విజయవాడ, వైజాగ్ మెట్రో రైల్కు రంగం సిద్ధం.. నేడు టెండర్లు..!



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : విజయవాడ, వైజాగ్ మెట్రో రైల్కు రంగం సిద్ధం సిద్ధమైంది. రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం టెండర్లు పిలవనుంది. రూ. 21,616 కోట్లతో వైజాగ్, విజయవాడ మెట్రో రైలు ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టనున్నారు. విజయవాడ మెట్రో రైలుకు 10,118 కోట్లు, వైజాగ్ మెట్రోకు రూ. 11,498 కోట్ల టెండర్లు కేటాయించనున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెరో 50% శాతం నిధుల భాగస్వామ్యంతో విజయవాడ, వైజాగ్ మెట్రో రైలు ప్రాజెక్టుల నిర్మాణాలు ప్రారంభం కానుంది. వైజాగ్ మెట్రో రైలుకు వీఎంఆర్డీఏ నుంచి రాష్ట్ర ప్రభుత్వ వాటా గా రూ. 4,101 కోట్లు నిధులు మల్లించనున్నారు. విజయవాడ మెట్రోకు సీఆర్డీఏ నుంచి రూ. 3,497 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం వాటాగా నిధులు ఏర్పాటు చేయనున్నారు.

# జూలై 26 నుండి విజయవాడ వెంకన్న ఆలయంలో

అష్టబంధన మహాసంప్రోక్షణ



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : టిటిడికి అనుబంధంగా ఉన్న విజయవాడలోని శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో అష్టబంధన జీర్ణోద్ధారణ మహాసంప్రోక్షణ జూలై 26 నుండి 31వ తేదీ వరకు శాస్త్రోక్తంగా నిర్వహించనున్నారు. ఆగమ శాస్త్ర నిబంధనల మేరకు శాస్త్రోక్తంగా ప్రతి 12 సంవత్సరాలకు ఒకసారి అష్టబంధన మహా సంప్రోక్షణ చేపట్టడం ఆచారంగా వస్తోంది. ఈ కార్యక్రమానికి జూలై 26వ తేదీ శనివారం సాయంత్రం 6.30 నుండి రాత్రి 08.30 గం.ల వరకు మృత్సంగ్రహణము, అంకురార్పణము చేపట్టనున్నారు.ఇందులో భాగంగా జూలై 27వ తేదీ ఉదయం 09.00 - 12.00 గం.ల వరకు అగ్ని మథనము, పంచాగ్ని ప్రణయనము, అగ్ని ప్రతిష్ఠ, సాయంత్రం 06.30 గం.లకు బింబాత్ కుంభే కళాపకర్షణ, ఉపచార సమర్పణము, ఉక్త హోమములు చేపడుతారు. జూలై 28న సోమవారం ఉదయం 09.00 గం.లకు నవగ్రహారాధన, నవగ్రహమఖము, ప్రధాన హోమములు, సాయంత్రం 06.30 గం.లకు ఉక్త హోమములు, కుంభ రాధనలు, అభి మంత్రణము నిర్వహిస్తారు. జూలై 29వ తేదీన ఉదయం 09.00 గం.లకు సర్వ శాంతి హోమములు, సాయంత్రం 06.30 సర్వ దోషాపశమనార్థము సహస్రాహుతి హోమములు చేపడుతారు.జూలై 30వ తేదీ ఉదయం 09.00గం.ల నుండి అష్టబంధన ద్రవ్యా రాధనము, మహా శాంతి హోమములు, ఉష్ణ బంధనము, అష్టబంధ ప్రయోగము, సాయంత్రం 04.00 గం.లకు సర్వ దోషప్రాయశ్చిత్త శాంతి హోమము, రాత్రి 07.00 గం.లకు మహా శాంతి తిరుమంజనము, ధాన్యా ధివాసము, సర్వ దైవత్య హోమము చేపడుతారు. జూలై 31వ తేదీ ఉదయం 07.30 గం.లకు మహా పూర్ణాహుతి, ఆలయ ప్రవేశము, అనంతరం చిత్త నక్షత్ర యుక్త గురువారము తులాలగ్న శుభముహూర్తమున ఉదయం 11.25 గం.ల నుండి 12.24 గం.ల వరకు కళావాహనం, ప్రథమ కాలార్చనము, మహా సంప్రోక్షణ, అక్షతారోహణ, బ్రహ్మ ఘోష తదితర కార్యక్రమాలు చేపడుతారు.

**MUTHOOT FINCORP LTD. | బంగారం వేలం ప్రకటన**

Regd. Office: Muthoot Centre, TC No 27/3022, Punnen Road, Thiruvananthapuram, Kerala, India - 695001.
CIN : U65929KL1997PLC011518, Ph: +91 471 4911400, 2331427

దిగువ శాఖలనుండి Up to 30.09.2024 & MSGL, SPL 16, One Plus, Guide prepaid, Super value, ADGL and all other 6 months tenure gold loans upto 31.12.2024 and MSGB, SME Suvarna & EMI due upto 30.06.2025. Also those gold loans where interest is due and not paid up to 30.06.2025 are also included in this auction. వరకు బంగారు నగలపై రుణం తీసుకున్నవారందరికీ ఈ నోటీసు మూలంగా తెలియజేయునది ఏమనగా తాకట్టు పెట్టిన నగలు విడిపించుకునే గడువు ముగిసినందువలన మరియు పలుసార్లు నోటీసులు పంపబడినా విడిపించుకోనందువలన తాకట్టు పెట్టబడిన ఆభరణాలు 20-08-2025 ఉ.10.00 గంటల నుండి వేలం వెయ్యబడతాయి.

**WEST GODAVARI DISTRICT - AKIVEEDU-WEST GODAVARI:** 1872000005, 1872000010, 1872000014, 1872000016, 1872000023, 1872000033, 1872000034, 1872000042, 1872000055, 1872000061, 1872000077, 1872000086, 1872000088, 1872000091, 1872000097, 1872000100, 1872000105, 1872000114, 1872000131, 1872000148, 1872000157, 1872000161, 1872000185, 1872000202, 1872000206, 1872000207, 1872000211, 1872000218, 1872000219, 1872000286, 1872000287, 1872000291, 1872000304, 1872000313, 1872000322, 1872000338, 187201555, 187201660, 187202051, 187202053, 187202091, 187202121, 187202126, 187202185, 187202192, 187202215, 187202216, 187202223. **ATTILI-ANDHRA PRADESH:** 2180000025, 2180000043, 2180000070, 2180000071, 2180000081, 2180000092, 2180000115, 2180000122, 2180000131, 2180000143, 2180000147, 2180000157, 2180000158, 2180000160, 2180000162, 2180000181, 2180000211, 2180000212, 2180000222, 2180000250, 2180000282, 2180000287, 2180000289, 2180000305, 218001513, 218001581, 218001844, 218001895, 218001896, 218001936, 218001953, 218001998, 218002019, 218002024, 218002025, 218002026, 218002027, 218002034, 218002053, 218002057, 218002072, 218002075, 218002078, 218002080, 218002090, GL/ATAP/25. **BHIMADOLE-WEST GODAVARI:** 1884000001, 1884000003, 1884000029, 1884000031, 1884000032, 1884000049, 1884000063, 1884000070, 1884000077, 1884000096, 1884000104, 1884000110, 1884000114, 1884000120, 1884000136, 1884000144, 1884000146, 1884000163, 1884000184, 1884000186, 1884000210, 1884000237, 1884000240, 1884000252, 1884000266, 1884000268, 1884000270, 1884000271, 1884000301, 1884000316, 1884000333, 1884000339, 1884000357, 1884000366, 188401688, 188401874, 188401918, 188402090, 188402303, 188402306, 188402331, 188402334. **BHIMAVARAM RH ROAD:** 1173000001, 1173000016, 1173000054, 1173000066, 1173000067, 1173000079, 1173000094, 1173000101, 1173000191, 1173000267, 117301411, 117301445, 117301507, 117301525. **BHIMAVARAM-HOUSING BOARD COLONY:** 3813000059, 3813000076, 3813000079, 3813000080, 3813000088, 3813000093, 3813000099, 3813000125, 3813000137, 3813000145, 3813000157, 3813000188, 3813000205, 3813000239, 381300631, 381301975, 381301978. **BHIMAVARAM:** 0371000031, 0371000033, 0371000035, 0371000043, 0371000052, 0371000064, 0371000067, 0371000074, 0371000075, 0371000084, 0371000092, 0371000098, 0371000140, 0371000158, 0371000167, 0371000179, 0371000187, 0371000189, 0371000192, 0371000203, 0371000311, 0371000335, 0371000337, 0371000355, 0371000368, 0371000371, 0371000393, 0371000394, 0371000404, 0371000452, 0371000463, 0371000468, 0371000498, 0371000524, 037102785, 037103169, 037103187, 037103384, 037103452, 037103501, 037103547, 037103603, 037103607, 037103611, 037103612, 037103625, 037103643, 037103663, 037103667, 037103670, 037103707, 037103709, 037103710. **CHAGALLU-WEST GODAVARI:** 3785000014, 3785000020, 3785000027, 3785000034, 3785000050, 3785000061, 3785000069, 3785000079, 3785000115, 3785000146, 3785000174, 3785000175, 3785000181, 3785000184, 3785000188, 3785000202, 3785000274, 3785000302, 3785000310, 3785000313, 3785000330, 3785000343, 3785000372, 3785000381, 3785000387, 378502291, 378502341, 378502356, 378502357, 378502388. **CHINTALAPUDI:** 2690000001, 2690000002, 2690000017, 2690000024, 2690000026, 2690000031, 2690000034, 2690000039, 2690000043, 2690000047, 2690000049, 2690000050, 2690000054, 2690000064, 2690000069, 2690000072, 2690000078, 2690000089, 2690000109, 2690000116, 2690000117, 2690000156, 2690000157, 2690000158, 2690000159, 2690000160, 2690000165, 2690000169, 2690000170, 2690000171, 2690000172, 2690000180, 2690000186, 2690000188, 2690000189, 2690000191, 2690000211, 2690000218, 2690000222, 2690000252, 2690000272, 2690000300, 2690000306, 2690000320, 2690000330, 2690000331, 2690000333, 2690000339, 2690000341, 269002290, 269002294, 269002346, 269002361, 269002367, 269002395, 269002414, 269002435, 269002441, 269002454, 269002456, 269002461, 269002472, 269002474. **DEVARAPALLI:** 3301000002, 3301000022, 3301000025, 3301000039, 3301000041, 3301000047, 3301000052, 3301000053, 3301000054, 3301000056, 3301000061, 3301000067, 3301000069, 3301000089, 3301000090, 3301000104, 3301000105, 3301000108, 3301000112, 3301000114, 3301000139, 3301000145, 3301000158, 3301000159, 3301000162, 3301000175, 3301000182, 3301000196, 3301000203, 3301000204, 3301000214, 3301000223, 3301000224, 3301000230, 3301000236, 3301000237, 3301000250, 3301000284, 3301000311, 3301000327, 3301000330, 3301000356, 3301000370, 3301000372, 3301000373, 3301000400, 3301000401, 3301000403, 3301000411, 3301000412, 3301000413, 3301000441, 3301000446, 3301000450, 3301000457, 330102501, 330102612, 330102728, 330102799, 330103320, 330103341, 330103361, 330103383, 330103414, 330103443, 330103508, 330103513, 330103523, 330103530, 330103533, 330103544, 330103562, 330103572, 330103592, 330103595, 330103600, 330103609, 330103619, 330103623, 330103630, 330103636, 330103637, 330103650, 330103669, 330103674. **ELURU RR PET:** 1122000063, 1122000070, 1122000141, 1122000174, 1122000178, 1122000197, 1122000285, 1122000302, GL/ELRP/662, GL/ELRP/669, GL/ELRP/678, GL/ELRP/679, GL/ELRP/680, GL/ELRP/681, GL/ELRP/682, GL/MBGL/ELRP/25, GL/MBGL/ELRP/26, GL/MBGL/ELRP/27, GL/MSGL/ELRP/51. **ELURU-SATRAMPADU:** 3288000003, 3288000033, 3288000058, 3288000070, 3288000080, 3288000083, 3288000130, 3288000132, 3288000140, 328801106, 328801615, 328801624, 328801628, 328801632. **ELURU:** 0399000032, 0399000035, 0399000046, 0399000063, 0399000094, 0399000142, 0399000162, 0399000165, 0399000201, 0399000210, 0399000214, 0399000216, 039901825, 039901851, 039901860, 039901958, 039901960, 039901965. **GANAPAVARAM-WEST GODAVARI:** 1979000006, 1979000042, 1979000051, 1979000064, 1979000066, 1979000092, 1979000103, 1979000173, 1979000223, 1979000292, 197901958, 197902024, 197902286, 197902318, 197902333, 197902341, 197902342, 197902347. **JANGAREDDYGUDEM:** 0618000024, 0618000026, 0618000038, 0618000039, 0618000041, 0618000047, 0618000049, 0618000051, 0618000058, 0618000068, 0618000093, 0618000094, 0618000116, 0618000118, 0618000120, 0618000126, 0618000128, 0618000133, 0618000146, 0618000154, 0618000155, 0618000164, 0618000171, 0618000191, 0618000192, 0618000196, 0618000202, 0618000205, 0618000206, 0618000209, 0618000215, 0618000245, 0618000249, 0618000252, 0618000260, 0618000278, 0618000292, 0618000331, 0618000332, 0618000334, 0618000343, 0618000347, 0618000354, 0618000357, 0618000364, 0618000365, 0618000367, 0618000370, 0618000372, 0618000375, 0618000376, 0618000419, 061802249, 061802753, 061802757, 061802898, 061802965, 061802969, 061802992, 061803018, 061803022, 061803044, 061803045, 061803101, 061803133, 061803139, 061803186, 061803197, 061803213, 061803224, 061803226, 061803243, 061803250, 061803252, 061803254, 061803267, 061803269, 061803273, 061803284, 061803289, 061803300, 061803301, 061803310, GL/JDGM/312, GL/JDGM/316. **KAMAVARAPU KOTA:** 2176000031, 2176000044, 2176000057, 2176000061, 2176000071, 2176000083, 2176000087, 2176000088, 2176000094, 2176000121, 2176000132, 2176000133, 2176000144, 2176000156, 2176000157, 2176000158, 2176000159, 2176000161, 2176000183, 2176000210, 2176000243, 2176000250, 2176000289, 2176000295, 2176000300, 2176000315, 2176000318, 2176000326, 2176000357, 2176000364, 2176000366, 2176000367, 2176000369, 2176000386, 217602393, 217602408, 217602423, 217602440, 217602471, 217602480, 217602483, 217602528, 217602544, 217602555, 217602576, 217602586, 217602588, 217602589, 217602596. **KOVVURU-WEST GODAVARI:** 4321000005, 4321000023, 4321000026, 4321000035, 4321000052, 4321000089, 4321000108, 4321000144, 4321000157, 4321000164, 4321000178, 4321000189, 4321000204, 4321000208, 4321000212, 4321000215, 4321000218, 4321000233, 4321000273, 4321000291, 4321000293, 4321000299, 432101276, 432101481, 432101677, 432101697, 432101734, 432101772, 432101798. **KOYALAGUDEM:** 2791000013, 2791000019, 2791000030, 2791000031, 2791000051, 2791000058, 2791000059, 2791000061, 2791000094, 2791000099, 2791000101, 2791000115, 2791000116, 2791000124, 2791000126, 2791000127, 2791000130, 2791000168, 2791000170, 2791000174, 2791000177, 2791000178, 2791000181, 2791000187, 2791000188, 2791000189, 2791000190, 2791000191, 2791000194, 2791000195, 2791000196, 2791000202, 2791000203, 2791000207, 2791000214, 2791000229, 2791000231, 2791000236, 2791000242, 2791000249, 2791000266, 2791000271, 2791000288, 2791000289, 2791000297, 2791000303, 2791000307, 2791000309, 2791000320, 2791000325, 2791000328, 2791000332, 2791000334, 2791000346, 2791000349, 279101857, 279101912, 279102088, 279102091, 279102371, 279102388, 279102403, 279102408, 279102410, 279102430, 279102437, 279102527, 279102528, 279102537, 279102540, 279102564, 279102567, 279102574, 279102575, 279102576. **L R PETA-PALAKOL:** 3829000028, 3829000043, 3829000054, 3829000064, 3829000067, 3829000098, 3829000121, 3829000145, 3829000153, 3829000193, 3829000198, 3829000235, 3829000256, 382901768, 382901827, 382901872. **NALLAJERLA:** 1776000011, 1776000015, 1776000017, 1776000021, 1776000024, 1776000027, 1776000040, 1776000049, 1776000051, 1776000065, 1776000082, 1776000085, 1776000098, 1776000103, 1776000104, 1776000113, 1776000122, 1776000131, 1776000133, 1776000138, 1776000157, 1776000161, 1776000215, 1776000216, 1776000228, 1776000234, 1776000237, 1776000239, 1776000285, 1776000291, 1776000321, 1776000322, 177602037, 177602105, 177602399, 177602421, 177602436, 177602442, 177602448, 177602465, 177602473, 177602477, 177602496, 177602505, 177602510, 177602511, 177602529, 177602535, 177602539, 177602547, 177602548, 177602550, 177602559, 177602565, 177602567, 177602570. **NARSAPURAM:** 0567000001, 0567000058, 0567000070, 0567000074, 0567000081, 0567000086, 0567000098, 0567000117, 0567000128, 0567000132, 0567000139, 0567000153, 0567000158, 0567000160, 0567000203, 0567000216, 0567000229, 0567000244, 056701292, 056701357, 056701374, 056701402, 056701408, 056701411, 056701419. **NIDADAVOLU:** 0534000070, 0534000073, 0534000085, 0534000093, 0534000129, 0534000162, 0534000173, 0534000175, 0534000186, 0534000189, 0534000194, 0534000196, 0534000208, 0534000212, 0534000248, 0534000252, 0534000264, 0534000269, 0534000270, 0534000291, 0534000313, 0534000334, 0534000337, 053401469, 053401491, 053401777, 053401782, 053401805, 053401812, 053401815, 053401816, 053401830. **PALAKOLE:** 0458000006, 0458000041, 0458000057, 0458000059, 0458000086, 0458000121, 0458000124, 0458000130, 0458000140, 0458000158, 0458000170, 0458000211, 0458000221, 0458000223, 0458000241, 0458000273, 045801300, 045801729. **PENUGONDA-WEST GODAVARI:** 2275000010, 2275000028, 2275000034, 2275000067, 2275000072, 2275000081, 2275000092, 2275000113, 2275000116, 2275000125, 2275000161, 2275000175, 2275000176, 2275000225, 2275000227, 2275000228, 2275000229, 227500410, 227500419, 227500431, 227501160, 227501173, 227501189, 227501264, 227501409, 227501417, 227501428. **TADEPALLIGUDAM:** 0400000090, 0400000146, 0400000152, 0400000155, 0400000158, 0400000175, 0400000194, 0400000198, 0400000206, 0400000269, 0400000288, 0400000316, 0400000320, 0400000324, 0400000325, 040002040, 040002160, 040002171, 040002195, 040002224. **TADEPALLIGUDEM-KN ROAD:** 1223000046, 1223000058, 1223000074, 1223000136, 1223000155, 1223000162, 1223000175, 1223000265, 1223000291, 1223000316, 122301813, 122301814, 122302011, 122302142. **TALLAPUDI-WEST GODAWARI:** 3822000002, 3822000009, 3822000046, 3822000062, 3822000065, 3822000067, 3822000071, 3822000073, 3822000116, 3822000121, 3822000154, 3822000157, 3822000168, 3822000198, 3822000221, 3822000224, 3822000236, 3822000237, 3822000240, 3822000275, 3822000302, 3822000346, 3822000351, 3822000363, 3822000392, 3822000401, 3822000411, 3822000421, 3822000433, 3822000438, 3822000462, 3822000471, 382202360, 382202642, 382202926, 382202949, 382202986, 382203117, 382203159, 382203215, 382203284, 382203309, 382203319, 382203345, 382203357, 382203358, 382203366, 382203414, 382203415, 382203418, 382203423, 382203425, 382203461. **TANUKU:** 0392000007, 0392000046, 0392000053, 0392000071, 0392000080, 0392000084, 0392000095, 0392000096, 0392000118, 0392000138, 0392000155, 0392000163, 0392000175, 0392000178, 0392000180, 0392000194, 0392000199, 0392000212, 0392000223, 0392000235, 0392000250, 0392000252, 0392000263, 0392000273, 0392000282, 0392000350, 0392000357, 0392000386, 0392000402, 0392000441, 0392000449, 0392000461, 0392000462, 0392000463, 039202166, 039202326, 039202429, 039202431, 039202432, 039202611, 039202659, 039202660, 039202668, 039202671, 039202720, 039202745, 039202766.

వేలం సంబంధిత శాఖలలో నిర్వహించబడుతుంది. ఒకవేళ ఏదైనా కారణాల వలన ఆరోజు వేలం ముగియనట్లయితే, 02-09-2025 ఉ.10.00 గం.లకు **Eluru RR Pet:** Ground Floor, Door No 23B-5-2/1 Edaravari Street, Ramachandra Rao Peta, Near Prabhavathi Hospital, Eeluru, West Godavari, Andhra Pradesh - 534002. లో వేలం వెయ్యబడతాయి. వేలంలో పాల్గొనే వేలందారులు తమ ఫోటో ఐడి కార్డు, ప్యాన్ కార్డుని చూపించాలి. వేలంపాట పాడినవారు నగదు మొత్తాన్ని RTGS ద్వారా కంపెనీ ఖాతాకు బదిలీ చెయ్యాలి. ముథూట్ ఫిన్కార్ప్ లిమిటెడ్

# సంపాదకీయం

suryaeditpage@gmail.com

## పార్లమెంటు సమావేశాల్లో ప్రధాని ఆవశ్యకత!

భారతదేశం ప్రజాస్వామ్య వ్యవస్థతో కూడిన దేశం. ఇక్కడ పార్లమెంట్ అనేది అత్యున్నత ప్రజాప్రతినిధుల సభగా, ప్రజల ఆత్మను ప్రతిబింబించే దైవస్థానం. దేశ శాసన, ఆర్థిక, సామాజిక, మరియు ఆంతరంగిక వ్యవహారాలపై చర్చించటం, నిర్ణయాలు తీసుకోవడం ఈ సభల ప్రధాన విధానం. ఇందులో ప్రధాన పాత్రధారి ప్రధాని నరేంద్ర మోదీ గారు. పార్లమెంటులో ఆయన హాజరుకావడం, ప్రత్యక్షంగా చర్చలలో పాల్గొనడం ప్రజాస్వామ్యానికి ప్రాణం. ఒకప్పుడు 'పార్లమెంటు దేవాలయం'గా పరిగణించబడే ఈ వేదికలో ప్రధాన మంత్రి తలచుకున్న విధానాలు, అడిగే ప్రశ్నలకు ఇచ్చే సమాధానాలు, ప్రతిపక్షాలతో ముట్టడులు, నిబద్ధత ప్రజల నమ్మకానికి పునాది. ఇప్పటివరకు భారత ప్రధాని మోదీ ప్రపంచవ్యాప్తంగా దాదాపు అన్ని దేశాలను సందర్శించి, విదేశీ సంబంధాలను మరింత బలోపేతం చేశారు. ఇది భారతదేశం అంతర్జాతీయ రంగంలో ఒక శక్తిగా ఎదగడం కోసం కీలకమైన ఘట్టం. మోదీ సర్కార్ 'వికాస్'తో పాటు 'విశ్వంలో గౌరవం' అనే లక్ష్యంతో చర్యలు తీసుకుంటోంది. అమెరికా, రష్యా, చైనా, ఆఫ్రికా, యూరోపియన్ యూనియన్, మధ్య ప్రాచ్యం వంటి కీలక ప్రాం తాల్లో భారతసంబంధాలు మరింత బలపడటంలో ఈ పర్యటనలు కీలక పాత్ర వహిస్తున్నాయి. పెట్టుబడులు రాక, వాణిజ్యం విస్తరించటం, సాంకేతిక సహకారాలు పొందటం, జాతీయ రక్షణను బలోపేతం చేయటం వంటి అంశాలలో ఈ విదేశీ పర్యటనలు అమూల్యంగా మారాయి. కానీ ఈ నేపథ్యంలో, మోదీ పార్లమెంటు సమావేశాల్లో అందుబాటులో లేకపోవడం, సమయం లేనటువంటి సమర్థనలు ప్రజలలో మరియు రాజకీయ వర్గాలలో చర్చకు దారితీస్తున్నాయి. పార్లమెంటు సమావేశాల్లో ప్రధాని హాజరు లేకపోవటం ప్రజాస్వామ్య విధానానికి వ్యతిరేకం అనే విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రజలకు తమ ప్రతినిధులైన పార్లమెంటు వేదిక మీద ప్రధానమంత్రి ప్రత్యక్షంగా ఉండటం ముఖ్యమని భావిస్తున్నారు. ముఖ్యంగా ఆర్థిక సంవత్సర బడ్జెట్ చర్చలు, దేశ భద్రత, అంతర్గత సమస్యలపై చర్చ జరుగుతున్నప్పుడు, ముఖ్య నాయకుడు దూరంగా ఉంటే అందులో లోతైన భావసారాన్ని పొందలేమని అనుకుంటున్నారు. ఇక్కడ మనం రెండు ముఖ్య అంశాలను అర్థం చేసుకోవాలి. ఒకటి విదేశీ పర్యటనల ప్రాముఖ్యత, రెండు దేశీయ రాజకీయ పార్లమెంటు సమావేశాలలో ప్రధాని హాజరు అవసరం. మోదీ విదేశీ పర్యటనలు భారతదేశం ప్రపంచంలో ప్రభావవంతమైన దేశంగా ఎదగడం కోసం, అంతర్జాతీయ వేదికపై దేశ గౌరవం నిలబెట్టుకోవడానికి కీలకమైనవి. ఈ పర్యటనల వలన దేశంకు పెట్టుబడులు, రవాణా, సాంకేతిక, రక్షణ రంగాల్లో భాగస్వామ్యం పెరుగుతోంది. ఈ కారణంగా, భారతదేశం అంతర్జాతీయ బలమైన వ్యవస్థల్లో స్థానం దక్కిస్తోంది. అటు, పార్లమెంటు సమావేశాల్లో ప్రధాన మంత్రి ప్రత్యక్ష హాజరు ఒక ప్రజాస్వామ్య ఆవశ్యకత. ఎందుకంటే పార్లమెంటులో చర్చలు, వాదవివాదాలు, ప్రశ్నోత్తరాల ద్వారా ప్రజలకు తమ నాయకుడి ఆలోచనలు ప్రత్యక్షంగా వినిపిస్తాయి. దీనివల్ల ప్రజలకు ప్రభుత్వంపై నమ్మకం ఏర్పడుతుంది. అలాగే, పార్లమెంటులో ప్రధాన మంత్రి సమర్థంగా ప్రత్యక్షంగా పాల్గొనేందుకు ప్రజాస్వామ్య విధానం బలపడుతుంది. రాజకీయ పరిస్థితులు, ప్రభుత్వ విధానాలపై సవాళ్లను ఎదుర్కొనేందుకు ఇది అవసరం. ఈ రెండింటి మధ్య సమ తుల్యత ఉండాలి. విదేశీ ప్రయాణాలకు ప్రధానమంత్రి కుదుర్చుకున్న సమయం, పార్లమెంటు సమావేశాలకు ఆయన సమయాన్ని సజావుగా పంచుకోవడం ముఖ్యం. అంతర్జాతీయ మైదానంలో భారతదేశం ఎదగాలనే లక్ష్యాన్ని తాక్కోవడమే కాకుండా, దేశీయ ప్రజాస్వామ్య వ్యవస్థ బలపర్చడం కూడా అలాంటి సమయాల్లో ప్రముఖ బాధ్యత.

ప్రధానమంత్రి మోదీ వ్యక్తిగత నాయకత్వ శైలి, పరిమిత సమయాన్ని విదేశీ పర్యటనలకు కేటాయించడం వల్ల కొంతమంది విమర్శలు చేస్తున్నారు. కొన్ని సందర్భాల్లో ప్రధాని పార్లమెంటులో ప్రత్యక్షంగా హాజరుకాలేకపోయినా, ఆయన కార్యదర్శులు, ఇతర ఉన్నత అధికారులు ప్రతినిధులుగా ముఖ్య అంశాలను వివరించడం జరుగుతుంది. కానీ ఇది ప్రజాస్వామ్య పరంగా సంతృప్తికరంగా ఉండదు. ముఖ్యంగా, ప్రజలు నేరుగా తమ ప్రధాని మాటలు వినాలని ఆశిస్తారు. ఈ సమస్యకు సమర్థవంతమైన పరిష్కార మార్గాలు కనుగొనాల్సి ఉంటుంది. ఉదాహరణకు, విదేశీ పర్యటనలకు సమయం కాస్త తక్కువగా కేటాయించడం, ఆ సమయాల్లో పార్లమెంటు సమావేశాల షెడ్యూల్ను కూడా సర్దుబాటు చేసుకోవడం, తద్వారా ప్రధాని ముఖ్య అంశాల్లో ప్రత్యక్షం గా పాల్గొనగలిగేలా వ్యవస్థలు రూపొందించడం అవసరం. మరొక పరిష్కారం, ప్రధానమంత్రి హాజరు అవసరం ఉన్న కీలక సదస్సులకు ప్రత్యేక ప్రాధాన్యత కల్పించడం కూడా. ఇందులో ప్రధాన అంశం ఏంటంటే, దేశీయ రాజకీయ బాధ్యతలు, అంతర్జాతీయ విధానాలు రెండింటి మధ్య సద్వినియోగం. ప్రపంచంలో భారతదేశం స్థానం పెంచుకోవడమే కాదు, ప్రజాస్వామ్య వ్యవస్థను మరింత బలపర్చడంలో కూడా ప్రధాని పాత్ర కీలకం. అందువల్ల, విదేశీ పర్యటనలతో పాటు పార్లమెంటులో ప్రత్యక్ష హాజరు కూడా సమాన ప్రాధాన్యం పొందాలి. ఈ సవాళ్లను పక్కన పెట్టకుండా దేశం ఎదగడం సాధ్యం కాదు. ఈ నేపథ్యంలో ప్రధానమంత్రి మోదీ ప్రత్యేక నాయకత్వంతో ఎలా ఈ సమస్యలపై వ్యవస్థలను రూపకల్పన చేస్తారో, పార్లమెంటు సమావేశాల్లో హాజరు పెంచేందుకు, విదేశీ పర్యటనలకు సమయాన్ని సమర్థవంతంగా సమన్వయం చేసుకునేందుకు ఎలాంటి చర్యలు తీసుకుంటారో వివరణాత్మకంగా పరిశీలిస్తాం. ఇలాంటి చర్చల ద్వారా ప్రజలకు, రాజకీయ వర్గాలకు, మీడియాకు ఒక స్పష్టమైన సందేశం చేరుతుంది. ప్రధాని దేశం కోసం ఎంత కృషి చేస్తున్నారో, అలాగే ప్రజాస్వామ్య బాధ్యతలు కూడా గౌరవిస్తున్నారో ప్రజలకు తెలుస్తుంది. దేశీయ రాజకీయాల్లో స్థిరత్వం, అంతర్జాతీయ మైదానంలో గౌరవం రెండూ ఇస్తున్నట్లు చైతన్యం కలుగుతుంది. ఇది ప్రజాస్వామ్యాన్ని మరింత బలపరుస్తుంది, దేశ అభివృద్ధికి దోహదపడుతుంది. మోదీ సర్కార్ తన ప్రత్యేక విధానాలతో దేశాన్ని గ్లోబల్ వ్యూహాల్లో ముందుకు తీసుకెళ్తోంది. ఇలాంటి సందర్భాల్లో ప్రధాన మంత్రి పార్లమెంటు సమావేశాల్లో పాల్గొనడం మరింత కీలకమవుతుంది. ఈ విదేశీ పర్యటనలు దేశానికి కొత్త పెట్టుబడులు, పరిశ్రమల అభివృద్ధి, ఉపాధి అవకాశాల పెరుగుదలతో పాటు, అంతర్జాతీయ వేదికపై భారత్ గౌరవాన్ని పెంచాయి. వర్తక, సాంకేతిక, రక్షణ రంగాల్లో కొత్త ఒప్పందాల వలన భారతదేశం అంతర్జాతీయ మాండలిక శక్తులలో ఒకటి గా మారుతోంది. అంతేకాదు, విభిన్న దేశాలతో మోడీ నిర్మించిన సాన్నిహిత్యం ద్వారా భారత ఆర్థిక వ్యవస్థకు ప్రపంచ బలాల మద్దతు లభిస్తోంది. ప్రధాని హాజరు లేకపోవడం వల్ల విమర్శలు ఉద్భవించడం సహజం. ప్రజలలో ప్రభుత్వ విధానాల పట్ల అవగాహన తగ్గడం, విమర్శలు, అనుమానాలు పెరగడం సహజమే. ప్రజాస్వామ్య వ్యవస్థలో నాయకులు ప్రజల ముందుండాలి, ప్రశ్నలకు ప్రత్యక్షంగా సమాధానం చెప్పాలి. ఇది ప్రభుత్వ పర్యవేక్షణకు, ప్రజాస్వామ్య వ్యవస్థ పటిష్టతకు మూలాధారం. ముఖ్యంగా ప్రధాని స్థాయి నాయకుడు పార్లమెంటులో ప్రాతినిధ్యం ఇవ్వకపోవడం, ప్రజల మన్ననలో కొంత మేరకు ప్రతికూలతను కలిగిస్తుంటుంది. అయితే, ప్రధాని విదేశీ పర్యటనలు కూడా దేశ అభివృద్ధికి ఎంతో కీలకం కావడంతో, ఈ రెండు అంశాలకు మధ్య సమతుల్యత సాధించాలి. పార్లమెంటు సమావేశాల షెడ్యూల్ను విదేశీ పర్యటనలతో సరిగ్గా సమన్వయం చేయడం, కీలక సమావేశాల్లో ప్రధాని హాజరు కల్పించడం అత్యవసరం. ప్రధాన మంత్రి తాను సమర్థించుకునే విధంగా, పనితీరు మెరుగుపరిచే విధంగా వ్యవస్థలను సృష్టించుకోవాలి. ప్రధాని విదేశీ పర్యటనలు ద్వారా అందుకున్న ఫలితాలను దేశ ప్రజలందరికీ స్పష్టంగా తెలియజేసి, పార్లమెంటులో ప్రజాస్వామ్య చర్చలకు మరింత గంభీరతతో హాజరవడం అవసరం. ఇదే మార్గం భారతదేశ ప్రజాస్వామ్యాన్ని మరింత బలపరుస్తుంది. అంతేకాకుండా, ఇతర ప్రధాన అంతర్జాతీయ నాయకుల విధానాలు పరిశీలిస్తే, పార్లమెంటు సమావేశాలతో విదేశీ పర్యటనలతో సమన్వయము చేసే విధానాలు ప్రపంచ దేశాలలో చక్కగా అమలు కావడాన్ని మనం గమనించవచ్చు. భారతదేశంలో కూడా ఇలాంటి సరైన సమన్వయ విధానాలు అవసరం. విదేశీ పర్యటనల అవసరం, పార్లమెంటు సమావేశాల్లో హాజరుకావలసిన బాధ్యత మధ్య సమతుల్యత సాధించడం ద్వారా మాత్రమే దేశ అభివృద్ధి మరియు ప్రజాస్వామ్యం రెండింటి సమగ్రమైన ప్రగతిని సాధించవచ్చు. అందుకే, ప్రధాన మంత్రి మోదీ తమ విదేశీ పర్యటనల సమయాన్ని సరిచూడటం, పార్లమెంటు సమావేశాల్లో కీలక సమయాల్లో ప్రత్యక్ష హాజరు ఇవ్వడం, ప్రజలకు తమ నాయకత్వంపై నమ్మకాన్ని బలపరచడం అవసరం.



## క్రిప్టోతో ట్రంప్ అద్భుత ప్రయోగం!

■ డిజిటల్ కరెన్సీకి బ్లాక్చెన్ అనే శక్తివంతమైన నిర్మాణం ■ ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో మార్పుని తీసుకువచ్చే మంత్రం ■ సమకాలీన ప్రపంచంలో, ఇది ఒక వాస్తవిక ఆర్థిక ఉద్యమం ■ విశ్వసనీయత, భద్రత, పారదర్శకత లతో గుర్తింపు ■ కరెన్సీలుగానే కాకుండా, డిజిటల్ ఆస్తులుగా మారుతున్న వైనం


తేజస్వి
హైదరాబాద్


ఇది డిజిటల్ యుగం. ఈ యుగంలో మన జీవనశైలి, ఆర్థిక వ్యవస్థ, వ్యవహార పరిమాణాలు అన్నీ నూతన దిశలో సాగిపోతున్నాయి. ప్రపంచం మొత్తాన్ని ఒక్క క్లిక్లో కలిపే సామర్థ్యం ఉన్న క్రిప్టోకరెన్సీ ఇప్పుడు కేవలం డిజిటల్ కరెన్సీ మాత్రమే కాదు, ఇది ఓ ఆర్థిక శక్తి, భద్రతా వ్యవస్థ, సమానత్వానికి నిదర్శనం. ఇది చరిత్రలోనే అతి వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆవిష్కరణలలో ఒకటి. సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన ఈ డిజిటల్ కరెన్సీకి బ్లాక్చెన్ అనే శక్తివంతమైన నిర్మాణం ఉంది. ఇది కేవలం భవిష్యత్తు అవకాశాలను అందించే సాధనం మాత్రమే కాదు, ప్రస్తుత ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో మార్పుని తీసుకువచ్చే మంత్రంగా మారింది. ట్రాన్సాక్షన్లలో పారదర్శకత, భద్రత, వేగం, కేంద్రాధీనత లేకుండా వ్యక్తిగత స్వేచ్ఛ అనే లక్షణాలతో క్రిప్టోకరెన్సీ గ్లోబల్ మార్కెట్లో ప్రాముఖ్యత పొందుతోంది.

క్రిప్టో అనేది ఇప్పటివరకు మనం చూసిన ద్రవ్య వ్యవస్థకు పూర్తిగా భిన్నమైన దిశ. ఇది మన సంపదను డిజిటల్ రూపంలో భద్రపరచడమే కాకుండా, ప్రపంచంలోని ఏ మూలనుండైనా మిగిలినవారితో తక్షణమే లావాదేవీలు జరిపే అవకాశాన్ని కల్పిస్తోంది. సమకాలీన ప్రపంచంలో, ఇది ఒక వాస్తవిక ఆర్థిక ఉద్యమంగా మారుతోంది. ప్రపంచవ్యాప్తంగా ప్రభుత్వాలు, పెట్టుబడిదారులు, యువత ఈ మార్పును స్వీకరిస్తున్నారు.

క్రిప్టోకరెన్సీ అనేది కేవలం డిజిటల్ రూపంలో లభ్యమయ్యే నూతన ఆర్థిక సాంకేతికత కాదు. ఇది ప్రపంచ ఆర్థిక వ్యవస్థను మౌలికంగా మార్చే సామర్థ్యం కలిగిన విప్లవాత్మక ఆవిష్కరణ. డిజిటల్ ప్రపంచం వేగంగా అభివృద్ధి చెందుతున్న ఈ యుగంలో, మనకు లభించే సంపత్తిని భద్రపరచడం, మార్పిడి చేయడం, మూడవ పక్షాల అవసరం లేకుండా ఆర్థిక లావాదేవీలు జరిపే అవకాశాన్ని క్రిప్టో అందిస్తోంది. కాగిత డబ్బుల యుగం నుండి డిజిటల్ కరెన్సీకి మారుతున్న ఈ ప్రయాణంలో, బ్లాక్చెన్ టెక్నాలజీ అగ్రగామిగా నిలుస్తోంది.

బ్లాక్చెన్ టెక్నాలజీ ద్వారా లావాదేవీలు ఎటువంటి మానవ జోక్యం లేకుండానేస్వయంచాలకంగా మరియు పూర్తిగా పారదర్శకంగా నిర్వహించ బడతాయి. దీని ప్రధాన బలం , అది నిలకడగా ఉండటం, మార్పులు చేయడం అసాధ్యంగా ఉండటం. ఒకసారి రికార్డు చేసిన డేటా అనేది శాశ్వతంగా నెట్వర్క్లో నిలుస్తుంది. అందుకే ప్రపంచ వ్యాప్తంగా, ముఖ్యంగా అమెరికా వంటి దేశాలు ఈ టెక్నాలజీపై భారీగా పెట్టుబడి పెడుతున్నాయి. క్రిప్టో మార్కెట్ ఆరంభ దశలో అనేక అనుమానాల మధ్య ప్రారంభమైంది. మొదట బిట్కాయిన్ అనే పేరుతో 2009లో వచ్చిన ఈ డిజిటల్ కరెన్సీ, తొలుత కొంత మంది టెక్నాలజీ ప్రేమికుల మధ్య మాత్రమే వినియోగించబడింది. కానీ కాలక్రమేణా దీనికి ఉన్న విశ్వసనీయత, భద్రత, పారదర్శకత వంటి లక్షణాలవల్ల ఇది ప్రపంచ స్థాయిలో గుర్తింపు పొందింది. అనంతరం ఈథీరియమ్, బైనాన్స్, కార్డానో, సోలానా వంటి అనేక క్రిప్టోకరెన్సీలు తెరపైకి వచ్చాయి. ఇవి కేవలం కరెన్సీలుగానే కాకుండా, డిజిటల్ ఆస్తులుగా మారాయి.

క్రిప్టోలోని విశ్వాసాన్ని పెంచడానికి 'నో యువర్ కస్టమర్' (కె వై సి )విధానం కీలక పాత్ర పోషించింది. ఈ విధానం ద్వారా వినియోగదా రుల గుర్తింపు, వారి ఆర్థిక సమాచారం, వారు ఎక్కడ నుండి లావా దేవీలు చేస్తున్నారో అన్నది ఖచ్చితంగా గుర్తించబడుతోంది. ఈ విధా నంతో చట్ట విరుద్ధమైన లావాదేవీలను గుర్తించి, అవినీతిని అరికట్టే దిశ గా ప్రయోజనం కలుగుతుంది. ప్రభుత్వం మద్దతు ఇచ్చిన ప్లాట్ఫా రమ్లు కూడా క్రిప్టోలో చట్టబద్ధతను కలిగించడంలో కీలకంగా మారాయి.

ప్రపంచ వ్యాప్తంగా పలు దేశాలు తమ-తమ ఆర్థిక విధానాల్లో డిజిటల్ కరెన్సీలను ప్రధాన అంశంగా తీసుకుంటున్నాయి. ముఖ్యంగా అమెరికా, జపాన్, జర్మనీ, చైనా వంటి దేశాలు క్రిప్టో ఆధారిత వ్యవస్థలను ముందుకు తీసుకెళ్తూ, డాలర్ ఆధిపత్యాన్ని మరింత బలోపేతం చేసే దిశగా ప్రణాళికలు రచిస్తున్నాయి. ఈ క్రమంలో "జీనియస్ బిల్" అనే చట్టం కీలక మలుపుగా మారింది. ఈ బిల్ ద్వారా అమెరికా ప్రభుత్వం డిజిటల్ డాలర్ను అధికారికంగా ప్రవేశపెట్టే విధానానికి శ్రీకారం చుట్టింది. దీని ప్రధాన ఉద్దేశ్యం డాలర్పై ఆధారపడి ఉన్న ప్రపంచ ఆర్థిక వ్యవస్థను, డిజిటల్ మాధ్యమం ద్వారా మరింత బలోపేతం చేయడం. ఇదే సమయంలో, క్రిప్టో కరెన్సీలను నియంత్రించగల నూతన చట్టాలను రూపొందించడం.

ట్రంప్ ప్రవేశపెట్టిన 'జీనియస్ బిల్' వల్ల బిట్కాయిన్ వంటి క్రిప్టోకరెన్సీలు కూడా విశ్వసనీయత పొందుతున్నాయి. అమెరికా అంతర్గతంగా ఈ చట్టం క్రిప్టో లావాదేవీలకు పటిష్టమైన నియంత్రణలను, రక్షణ కల్పిస్తోంది. ఇది ప్రజలకు ఒక కొత్త భద్రతా గోడను అందించడమే కాకుండా, డాలర్ విలువను క్రిప్టో మార్కెట్లో కూడా నిలుపుకునేలా చేస్తోంది. అంటే ప్రపంచవ్యాప్తంగా డాలర్ను క్రిప్టో మార్కెట్లోనూ అగ్రస్థానంలో ఉంచేందుకు అమెరికా ప్రయత్నిస్తోంది. అదే సమయంలో ఇతర దేశాల్లో ఉన్న క్రిప్టో కరెన్సీలు అమెరికన్ డిజిటల్ డాలర్ ఆధిపత్యాన్ని ఎదుర్కోవాల్సిన పరిస్థితిలో ఉన్నాయని చెప్పవచ్చు.

భారతదేశం ఇంకా ఈ విషయంలో స్పష్టత చూపలేదు. క్రిప్టోను పూర్తిగా నిషేధించకపోయినా, చట్టపరంగా గుర్తించలేదు. దీని వల్ల అనేక మంది యువత, పెట్టుబడిదారులు అంతర్జాతీయ ప్లాట్ఫారమ్లపై ఆధారపడుతున్నారు. ఇది దేశీయ ఆర్థిక లావాదేవీలపై ప్రభావం చూపించడంతో పాటు, విదేశీ క్రిప్టో ప్లాట్ఫారమ్లకు ఆదాయం కలుగుతోంది. ఇది ఒక రకంగా భారతీయ పెట్టుబడులను విదేశాలకు తరలిస్తున్నదీ అని చెప్పవచ్చు.

ఈ కాలంలో డిజిటల్ ఆర్థిక వ్యవస్థ ప్రపంచాన్ని మార్చేస్తోంది. ట్రాంప్ ప్రవేశపెట్టిన "జీనియస్ బిల్" ద్వారా అమెరికా తన ఆర్థిక ఆధిపత్యాన్ని క్రిప్టో రంగంలోకి విస్తరించే ప్రయత్నం చేస్తోంది. బిట్కాయిన్, ఎథిరియమ్ వంటి ప్రధాన క్రిప్టో కరెన్సీలను నియంత్రించగల చట్టపరమైన దృక్పథాన్ని ఏర్పరచి, ఆ మార్గంలో స్పష్టతనూ, భద్రతనూ ప్రజలకు అందిస్తోంది. ఈ బిల్లుతో అమెరికా కేవలం క్రిప్టో కరెన్సీలను ప్రోత్సహించడమే కాకుండా, ప్రపంచంలో డిజిటల్ డాలర్ను విశ్వసనీయమైన మార్గంగా నిలుపుకోవాలన్న ఆలోచనను ముందుకు తీసుకెళ్తోంది. డిజిటల్ డాలర్ ఆధారంగా అంతర్జాతీయ లావాదేవీలు జరిపే అవకాశం ఇస్తూ, డాలర్ పరిమాణాన్ని అధికంగా నిలబెట్టేందుకు ఈ బిల్ కీలక పాత్ర పోషిస్తుంది.

ఇదే సమయంలో భారతదేశం క్రిప్టో విషయంలో తేలికగా తీసుకోవడం ప్రమాదకరం. ప్రపంచమంతా డిజిటల్ ఆర్థిక వ్యూహాలపై దృష్టి సారిస్తుంటే, మనం నిశ్చలంగా ఉండటం భవిష్యత్లో తీవ్రంగా ప్రతికూ లంగా మారుతుంది. ఇప్పటికైనా భారత ప్రభుత్వం స్పష్టమైన విధానంతో ముందుకు రావాలి. డిజిటల్ రూపాయిని మరింత సమర్థవంతంగా రూపొందించి, ప్రజలకు భద్రతతో పాటు పారదర్శకతను అందించాలి. డిజిటల్ ట్రాన్సాక్షన్లు, బ్లాక్చెన్ ఆధారిత లావాదేవీలు దేశ ఆర్థిక వ్యవస్థను మరింత శక్తివంతంగా చేస్తాయి. స్టార్టప్ రంగం, ఐటీ రంగం, ఫైనాన్స్ రంగం ఇలా అనేక రంగాల్లో విప్లవాత్మక మార్పులు వస్తాయి.

గతాన్ని చూస్తే అద్భుతమైన అవకాశాలను సమయానికి గ్రహించకపో వడం వల్ల మనం ఎన్నో విషయాల్లో వెనుకపడ్డాం. ఈసారి అలా కాకుం డా, తక్షణమే క్రిప్టో విధానాలపై చర్యలు తీసుకోవాలి. సరైన రేగ్యులేషన్, సులభమైన టాక్స్ విధానం, ప్రజలలో అవగాహన కల్పించటం ద్వారా మన దేశం కూడా ప్రపంచ క్రిప్టో విప్లవంలో ముందంజలో నిలవగలదు. ఈ అవకాశాన్ని గౌరవించాలి ఎందుకంటే ఆలస్యం అనేది ఒక్కోసారి అవకాశాలను పరిగణించలేని స్థితికి తీసుకెళ్తుంది.

ఇప్పుడే భారతదేశం తన భవిష్యత్తు కోసం సాహసోపేతమైన, తెలివైన నిర్ణయాన్ని తీసుకోవాలి లేకపోతే ఈ సాంకేతిక విప్లవంలో మన స్థానాన్ని కోల్పోవాల్సిన పరిస్థితి వస్తుంది. క్రిప్టో కరెన్సీ ప్రపంచాన్ని మార్చేస్తోంది. మనం కూడా ఈ మార్పులో భాగస్వాములవ్వాలి. ఇదే సమయం.

ఈ పరిస్థితుల్లో కేంద్ర ప్రభుత్వం తక్షణమే క్రిప్టోకు సంబంధించి స్పష్టమైన విధానాన్ని రూపొందించాలి. జీనియస్ బిల్ తరహాలో ఒక సమగ్ర చట్టాన్ని తీసుకురావాలి. దీని ద్వారా భారతదేశం కూడా తన డిజిటల్ కరెన్సీని ప్రవేశపెట్టి, ప్రపంచ మార్కెట్లో ఒక స్థిరస్థానం ఏర్పరుచుకోవచ్చు. అంతేగాక, దేశీయంగా ఉద్యోగ అవకాశాలు, స్టార్టప్లు, నూతన ఆవిష్కరణలు వేగంగా అభివృద్ధి చెందేందుకు ఇదే సరైన సమయం. ఇతర దేశాలు ఈ టెక్నాలజీని నిర్లక్ష్యం చేస్తే, వారు ఈ ప్రగతిలో తక్కువ స్థాయిలో మిగిలిపోతారు. ఈ సందర్భంలో భారతదేశం తక్షణమే చర్యలు తీసుకోవాలి. క్రిప్టో మార్కెట్ను చట్టబద్ధంగా గుర్తించి, సరైన నియంత్రణలతో ప్రోత్సహించాలి. ఆలస్యమైతే అవకాశాలను కోల్పోయే ప్రమాదం ఉంది. ఎందుకంటే, ప్రపంచ ఆర్థిక పటంలో తలెత్తుతున్న మార్పులు చాలా వేగంగా జరిగిపోతున్నాయి. వాటిని సమయానికి అర్థం చేసుకుని స్పందించగలిగితేనే భారత్ ప్రయోజనాలను పొందగలదు.

## యుద్ధ పిపాసి శాంతి కాముకుడా?

■ నోబెల్ శాంతి బహుమతి కోసం పరితపిస్తున్న ట్రంప్ ■ నజరానా కోసం కాకుండా పేరుకోసమే తపనంతా ■ అనన్య సామాన్యమైన ప్రతిభకు నిదర్శనంగా నిలచే నోబెల్ ■ నోబెల్ వర్ధంతి సందర్భంగా బహూకరించే నోబెల్ పురస్కారాలు ■ ప్రపంచానికి శాంతి లేకుండా చేస్తూ శాంతి బహుమతి తనకివ్వాలంటూ డిమాండ్లు ■ భారత్- పాక్ ల మధ్య జరగాల్సిన యుద్ధాన్ని ఆపేసానంటూ పదే పదే ప్రకటనలు


- సుంకవల్లి సత్తిరాజు
9704903463




ఇటీవలి కాలంలో ప్రపంచంలో అత్యంత ప్రతిష్టాత్మకమైన నోబెల్ అవార్డుల గురించి తరచూ వార్తలో ఎక్కువగా చదువుతున్నాం. అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ నోబెల్ శాంతి బహుమతి కోసం పరితపించడమే ఇందుకు కారణం. ఈ సంవత్సరం నోబెల్ శాంతి బహుమతి కోసం 338 మంది నామినేట్ చేయబడ్డారు. 11 మిలియన్ల స్వీడిష్ క్రోనర్ల విలువ గల నోబెల్ బహుమతి ప్రస్తుత విలువ భారతీయ కరెన్సీ లో 8.9 కోట్ల రూపాయలకు సమానం. నోబెల్ బహుమతులను ఆశించే వారంతా భారీ మొత్తంలో లభించే నజరానా కోసం తపించడం లేదు. తమ ప్రతిభకు, వివిధ రంగాల్లో తాము చేసిన సేవలకు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు,గౌరవం దక్కాలనే లక్ష్యంతోనే నోబెల్ పురస్కారాల కోసం ఎంతో ఉత్సాహంగా ఎదురు చూస్తుంటారు. భౌతిక,రసాయన, వైద్య,ఆర్థిక శాస్త్ర రంగాలతో పాటు సాహిత్య విభాగంలోను ఏటా బహూకరించబడుతున్న నోబెల్ పురస్కారాల పరంపరలో ప్రపంచ శాంతి కోసం పాటు పడ్డ వ్యక్తులకు కూడా నోబెల్ బహుమతిని ప్రధానం చేయడం ప్రాముఖ్యతను సంతరించుకున్న అంశం. స్వీడన్ కు చెందిన రసాయన శాస్త్రవేత్త, డైనమైట్ సృష్టికర్త ఆల్ఫ్రెడ్ బెర్నార్డ్ నోబెల్ జ్ఞాపకార్థం ప్రతీ ఏటా ఆయన వర్ధంతి సందర్భంగా నోబెల్ అవార్డు లను వివిధ రంగాలకు చెందిన ప్రజ్ఞావంతులైన ప్రముఖులకు నోబెల్ ఫౌండేషన్ ద్వారా ప్రధానం చేయడం జరుగుతున్నది స్వీడన్ కు చెందిన ఆల్ఫ్రెడ్ నోబెల్ తన జీవిత కాలంలో ఎన్నో ఆవిష్కరణకు ఆద్యుడ య్యా డు. "డైనమైట్" నోబుల్ అనన్య సామాన్యమైన ప్రతిభకు నిదర్శనం. డైన్ మైట్ తో పాటు అనేక ఆవిష్కరణలను చేపట్టి, 355 పేటెంట్ హక్కులు కలిగిన నోబెల్ తన మేధస్సును వినియోగించి కనిపెట్టిన డైన మైట్ వలన పలు దేశాలు పేలుడు పదార్థాల కర్మాగారాల ను ఏర్పాటు చేసాయి. శాంతియుత ప్రజా ప్రయోజనాలకోసం వినియోగించ వలసిన డైనమైట్ ను యుద్ధాలలోను,విధ్వంస కార్యక్రమాల కోసం వినియోగించ డాన్ని ఆల్ఫ్రెడ్ నోబెల్ తీవ్రంగా వ్యతిరేకించాడు. తన ఆవిష్కరణ దుష్ఫలితాలకు దారితీయడం పట్ల ఎంతో మధనపడ్డాడు. ఆ పశ్చాత్తాపమే తన సంపదను వివిధ రంగాల్లోని ప్రముఖుల ప్రతిభకు ప్రోత్సాహంగా వినియోగించడానికి ఉపకరించే వీలునామా కు దారితీసింది. నోబెల్ తన మరణానంతరం నోబెల్ బహుమతుల కోసం తన ఆస్తిపాస్తులను వినియోగిం చాలని సూచించిన మేరకు నోబెల్ ఫౌండేషన్ ఏర్పడింది. ఎంత శాస్త్రవేత్త అయినా ఎన్ని పరిశోధనలు చేసినా,ఎన్నో అద్భుతాలు ఆవిష్కరించినా రెండవ ప్రపంచ యుద్ధ సందర్భంలో అణు బాంబుల తయారీకి,వాటిని ఇతర దేశాలపై వినియోగించడానికి వ్యతిరేకంగా గళం విప్పిన సుప్రసిద్ధ శాస్త్రవేత్త ఆల్బర్ట్ ఐన్ స్టీన్ గురించి ప్రత్యేకంగా వివరించ నక్కరలేదు. ఆల్ ఫ్రెడ్ నోబెల్ కూడా తన ఆవిష్కరణల వలన ప్రపంచానికి నష్టం చేకూరడం పట్ల తీవ్రంగా మనోవ్యాకులతకు గురైనాడు. నోబెల్ లోని మానవతావాది మేల్కొన్నాడు. విధ్వంసకరమైన పేలుడు పదార్థాల వినియోగం పట్ల తన వ్యతిరేకతను వ్యక్తం చేసాడు. ఈ పరిణామ ఫలితమే నోబుల్ ట్రస్ట్ ఏర్పాటుకు నాంది పలికింది. నోబెల్ మరణానంతరం ప్రధానం చేయబడుతున్న నోబెల్ బహుమతుల ఎంపిక కోసం ఎంతో విస్తృతమైన మేధోమధనం జరుగుతుంది. నోబెల్ అవార్డుల బహూకరణ ఒక సుదీర్ఘ ప్రక్రియ. రాయల్ స్వీడిష్ ఎకాడమీ ఆఫ్ సైన్సెస్ భౌతిక,రసాయన శాస్త్రాల్లోను, స్టాక్ హోం కు చెందిన కరోలిన్స్కా సంస్థ వైద్య విభాగంలోను, స్వీడిష్ అకాడమీ సాహిత్య విభాగం లోను, రాయల్ స్వీడిష్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ నియమించిన ఎకానమిక్ కమిటీ ఆర్థిక శాస్త్రంలోను నోబెల్ బహుమతులకు ఎంపిక కార్యక్రమం చేపడుతుంది. వ్యక్తుల గుణగుణాలు, శాంతి స్థాపన కోసం చేసిన ప్రయత్నాలను వాస్తవిక దృక్పథంతో పరిశీలన జరిపిన తర్వాత నార్వేజియన్ నోబెల్ కమిటీ నోబెల్ శాంతి బహుమతి గ్రహీతలను ఎంపిక చేస్తుంది. ఆల్ఫ్రెడ్ నోబెల్ వర్ధంతి సందర్భంగా బహూకరించే నోబెల్ పురస్కారాలు ప్రపంచంలోనే అత్యుత్తమ పురస్కారాలుగా పరిగణిస్తారు. ప్రపంచ ప్రఖ్యాత శాస్త్రవేత్త ఆల్ ఫ్రెడ్ నోబుల్ కేవలం సైన్స్లో మాత్రమే కాదు విభిన్న మైన రంగాల్లో తన విలక్షణశైలితో అత్యంత ప్రతిభగల వ్యక్తిగా రాణించాడు. ఈ కారణం వలనే నోబెల్ బహుమతిని వివిధ రంగాల్లోని ప్రముఖులకు ప్రతీ ఏటా బహూకరిస్తారు. అయితే డోనాల్డ్ ట్రంప్ లాంటి వారు నోబెల్ శాంతి బహుమతి కోసం ప్రాకులాడడం విచిత్రంగా ఉంది. ప్రపంచ శాంతి సాధన కోసం పాటు పడుతున్నానని ప్రగల్భాలు పలికే డోనాల్డ్ ట్రంప్ ప్రపంచానికి శాంతి లేకుండా చేస్తూ,నోబెల్ శాంతి బహుమతి కోసం వెంపర్లాడడం హాస్యాస్పదం. ఒకవైపు తన అహంకారంతో యుద్ధాలకు ఉసిగొల్పుతూ మరో వైపు శాంతి ప్రవచనాలు పలుకుతూ, నోబెల్ శాంతి బహుమతి కోసం ప్రయత్నించడంలో ఎలాంటి ఔచిత్యం కానరాదు. నోబెల్ పురస్కారం కోసం ట్రంప్ పైరవీలు చేస్తున్నారనే వార్త లు విభ్రాంతి కలిగిస్తున్నాయి. వ్యక్తుల గుణగుణాలు, శాంతి స్థాపన కోసం చేసిన ప్రయత్నాలను వాస్తవిక దృక్పథంతో పరిశీలన చేసి, విస్తృత మేథోమధనం జరిపిన తర్వాత నార్వేజియన్ నోబెల్ కమిటీ శాంతి బహుమతి గ్రహీతలను ఎంపిక చేస్తుంది. డిసెంబర్లో ప్రధానం చేయ బడే నోబెల్ శాంతి బహుమతి కి ఎంపికయ్యేదెవరో? నోబెల్ శాంతి బహుమతి ట్రంప్ కు దక్కితే, ఈ అవార్డుకున్న ప్రాధాన్యత కోల్పోవడం ఖాయం. శాంతి బహుమతికి ట్రంప్ కున్న అర్హత లేమిటి?గాజాలో హమాస్ ఇజ్రాయిల్ మధ్య సంధి కుదిర్చానని, ఇరాన్- ఇజ్రాయిల్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిర్చానని,భారత్ పాక్ లను బెదిరించి సీజ్ ఫైర్ కు ఒప్పించానని చెప్పుకుంటున్న ట్రంప్ రష్యా- ఉక్రెయిన్ల మధ్య సయోధ్య ఎందుకు కుదర్చలేదు? పైగా బెదిరిం పులేమిటి? రష్యా ఆయుధాలు కొనవద్దని,రష్యా చమురు దిగుమతి చేసుకోవద్దని భారత్ ను బెదిరించడమేమిటి? రష్యా కు భాగస్వామ్య మున్న గుజరాత్ రిఫైనరీ పై ఆంక్షలు విధించడమేమిటి? రష్యా- ఉక్రెయిన్ శాంతి ఒప్పందానికి అంగీకరించాలని పుతిన్ను ట్రంప్ హెచ్చ రించడం ప్రపంచాన్ని తన నియంతృత్వం క్రిందకు తీసుకు రావాలని అమెరికా చేసే దుష్ట ప్రయత్నాలకు పరాకాష్ట. అమెరికా ఇతర దేశాలపై బలవంతంగా తన నిర్ణయాలను రుద్దడం శాంతికి సంకేత మా? డోనాల్డ్ ట్రంప్ కేవలం అమెరికాకు మాత్రమే అధ్యక్షుడు ,ప్రప ంచానికి కాదు. భారత్ పై ఏ అధికారంతో ట్రంప్ రెచ్చిపోతున్నాడు? ఇరాన్ పై ప్రత్యక్ష దాడికి దిగిన అమెరికా అధ్యక్షుడు శాంతి బహుమతికి అర్హుడా? గాజాను స్వంతం చేసుకుంటానని, కెనడా అమెరికా లో విలీ నం కావాలని, పనామా కాలువ తనదేనని, గ్రీన్ లాండ్ తనదేనని, మెక్సికోను శాసించాలని కోరుకునే ట్రంప్ శాంతి కాముకుడా? శాంతి భక్షకుడా?గాజా లోని లక్షలాది మంది పాలస్తీనీయులను ఖాళీ చేయించి, గాజాను ఒక పర్యాటక ప్రాంతంగా మార్చాలని వాంఛించడం దేనికి నిదర్శనం? ఎన్నికల ముందు ఎన్నికల తర్వాత కొద్ది రోజుల వరకు ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీ పై విరుచుకు పడ్డ ట్రంప్ ఇప్పుడు రష్యా పై దాడులను పెంచాలని, అందుకు తాను ఆయుధాలు సమకూర్చు తానని చెప్పడం శాంతి కాముకుడి లక్షణమా?రష్యాకు మిత్రదేశమైన భారత్ పై నూరు శాతం సుంకాలు విధిస్తామని ట్రంప్ చెప్పడం,నాటో దేశాలు కూడా భారత్ పై ఆంక్షలు విధిస్తామని హెచ్చరించడం దేనికి సంకేతం? ఈ ఆధునిక ప్రపంచంలో ఈ అరాచకం ఏమిటి? ఈ నియంతృత్వం ఎందుకు? ఒకవైపు జెలెన్ స్కీ కి మద్దతునిస్తూ,మరొక వైపు రష్యా 50 రోజుల్లో యుద్ధాన్ని ఆపకపోతే భారీ సుంకాలు విధి స్తానని చెప్పడం సంధి ప్రయత్నమా? శాంతి ప్రతిపాదనా?

## బలవంతపు యుద్ధం.. ఇజ్రాయెల్ సైనికుల బలవన్మరణం



'నేను ఎన్నో మృతదేహాల వాసనను భరించాను. ఇక భరించలేను' ఇది గాజా స్ట్రిప్, లెబనాన్ యుద్ధంలో సైనిక సేవల్లో పాల్గొన్న డానియర్ ఎడ్రీ అనే సైనికుడు తన సూసైడ్ నోట్ లో రాసిన వ్యాఖ్యలివి. ఒక ఏడాది పాటు ఆపరేషనల్ డ్రైవర్ గా పని చేసిన అతను.. తీవ్రమైన మానసిక ఒత్తిడితో 2025లో జూలైలో బిరియా ఫారెస్ట్ లో తనను తాను గన్ తో కాల్చుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. గాజాలో యుద్ధ అనుభవాల తర్వాత ఎలిరాన్ మిజ్రాహీ అనే సైనికుడు పోస్ట్-ట్రామాటిక్ స్ట్రెస్ డిజార్డర్ (పీటీఎస్డీ) అనే మానసిక వ్యాధితో బాధపడుతూ.. మళ్లీ యుద్ధానికి పిలిచే ముందు బలవన్మరణానికి పాల్పడ్డాడు. గోలానీ బ్రిగేడ్ కు చెందిన మరో సైనికుడు స్డేతైమన్ సైనిక స్థావరంలో తన సహచరుడి రైఫిల్ తో కాల్చుకొని సూసైడ్ చేసుకున్నాడు. ఇవి కొన్ని ఉదాహరణలు మాత్రమే. 2023 అక్టోబర్ లో హమాస్-ఇజ్రాయెల్ యుద్ధం ప్రారంభమైన తర్వాత ఎంతో మంది ఇజ్రాయెలీ సైనికులు మానసిక కుంగుబాటుతో ప్రాణాలు తీసుకున్నట్టు అనేక నివేదికల ద్వారా స్పష్టమవుతున్నది.

**బలవంతంగా యుద్ధంలోకి..:** యుద్ధకాంక్షతో గాజాలో మారణహోమాన్ని సృష్టించడమే కాకుండా.. లెబనాన్ తోపాటు పలు దేశాలపై తరచూ దాడులకు పాల్పడుతూ సామాన్య ప్రజల ప్రాణాలు తీస్తున్న ఇజ్రాయెల్.. సొంత సైనికుల ప్రాణాల గురించి కూడా పట్టించుకోవడం లేదని స్పష్టమవుతున్నది. గాజాలో 2023 అక్టోబర్ లో యుద్ధం ప్రారంభమైన తర్వాత సుమారు 390 మంది సైనికులు మరణించినట్టు స్వయంగా ఐడీఎఫ్ వెల్లడించింది. అయితే ఇవి దీనికి రెట్టింపు ఉండవచ్చని తెలుస్తున్నది. సైనికుల కొరత కారణంగా ఇజ్రాయెల్ రిజర్విస్టుల పేరుతో లక్షలాది మందిని బలవంతంగా యుద్ధభూమిలోకి పంపిస్తున్నది. గాజాలో యుద్ధాన్ని విస్తరించడానికి ఇజ్రాయెల్ సుమారు మూడు లక్షల మంది రిజర్విస్టులను పిలిచింది. వీరిలో చాలా మందికి యుద్ధంలోకి వెళ్లడానికి ఇష్టం లేకపోయినా.. బలవంతంగా వెళ్లాల్సి వచ్చింది. మానసిక సమస్యలతో బాధపడుతున్న వారిని కూడా యుద్ధంలోకి తిరిగి పంపించినట్లు హారెట్జ్ అనే మీడియా సంస్థ తన నివేదికలో పేర్కొన్నది. 'మా సైనికులు యుద్ధం చేయడానికి నిబద్ధత చూపడం లేదు. అందుకే మేము మానసికంగా అస్థిరంగా ఉన్న వారిని కూడా నియమించుకోవాల్సి వస్తున్నది' అని ఒక సైనిక అధికారి తమకు చెప్పినట్లు హారెట్జ్ తన నివేదికలో పేర్కొన్నది.

**తీవ్రమైన మానసిక ఒత్తిడి..** సాధారణ పౌర జీవితంలో ఉన్న వారిని రిజర్విస్టులుగా.. గాజా, లెబనాన్ లో యుద్ధం కోసం ఇజ్రాయెల్ బలవంతంగా పంపించింది. యుద్ధ ఒత్తిడి, ఉద్యోగ, కుటుంబ బాధ్యతలతో ఈ రిజర్విస్టులు తీవ్ర మానసిక ఆరోగ్య సమస్యలకు గురయ్యారు. పదేపదే హింసాత్మక దృశ్యాలు, పౌర మరణాలు చూడడంతోపాటు మృతదేహాల రవాణా వంటి భయానక అనుభవాలను ఎదుర్కోవడంతో వారు తీవ్రమైన మానసిక ఒత్తిడికి గురవుతున్నారు. దీంతో సైనికుల్లో పోస్ట్-ట్రామాటిక్ స్ట్రెస్ డిజార్డర్ (పీటీడీఎస్) బాధితుల సంఖ్య పెరిగినట్టు అనేక నివేదికలు చెబుతున్నాయి.

**పెరుగుతున్న ఆత్మహత్య సంఖ్య..** బలవంతంగా యుద్ధంలోకి నెట్టడం, మానసిక ఆరోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేయడంతో ఇజ్రాయెల్ సైనికుల ఆత్మహత్యల సంఖ్య కూడా క్రమంగా పెరుగుతున్నది. ఇజ్రాయెలీ డిఫెన్స్ ఫోర్సెస్ (ఐడీఎఫ్) ఆత్మహత్యల గురించి అధికారికంగా ప్రకటించకపోయినప్పటికీ.. హారెట్జ్, అల్ మయాదీన్ వంటి మీడియా సంస్థలు పలు అంశాలను వెలుగులోకి తెస్తున్నాయి. గాజాలో యుద్ధం ప్రారంభమైన 2023 అక్టోబర్ నుండి 43 మంది సైనికులు ఆత్మహత్య చేసుకున్నట్లు ఈ సంస్థలు నివేదించాయి. ఈ సంఖ్య 2011 తర్వాత అత్యధికమని పేర్కొన్నాయి. కాగా, ఈ ఆత్మహత్యల్లో ఎక్కువ భాగం రిజర్విస్టులదని, వీరు గాజా, లెబనాన్లోని యుద్ధ రంగాల్లో తీవ్రమైన హింసను చూశారని పేర్కొన్నాయి.

**పట్టించుకోని ఇజ్రాయెల్ :** యుద్ధంలో ఇజ్రాయెల్ సైనికులు ప్రాణాలు కోల్పోతున్నా.. మానసిక సమస్యలతో ఆత్మహత్యలకు పాల్పడుతున్నా.. ఆ దేశ పాలకులు పట్టించుకోవడం లేదు. సైనికులకు మానసిక ఆరోగ్యం విషయంలో సహాయమందించడానికి 800 మంది మానసిక ఆరోగ్య అధికారులను నియమించినప్పటికీ.. చాలా మంది సైనికులు తగిన సమయంలో సహాయం పొందలేకపోతున్నారు. ఇజ్రాయిల్ రక్షణ మంత్రిత్వ శాఖ లెక్కల ప్రకారమే.. సుమారు పదివేల మంది మంది సైనికులు శారీరక లేదా మానసిక గాయాలతో బాధపడుతున్నారు. వీరిలో 35% మంది తీవ్ర మానసిక ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారు. ఒక నివేదిక ప్రకారం సుమారు తొమ్మిది వేల మంది సైనికులకు మానసికంగా అశక్తులుగా ఇజ్రాయెల్ వర్గీకరించింది. అయితే ఈ వాస్తవాలన్నింటినీ బహిర్గతం చేయడానికి ఇజ్రాయెల్ భయపడుతున్నది. మరోవైపు ఆత్మహత్య చేసుకున్న సోల్జర్స్ కు సైనిక అంత్యక్రియలు చేయడానికి కూడా నిరాకరిస్తున్నది.

– మహమ్మద్ ఆరిఫ్, 7013147990

# మెస్సే ఫ్రాంక్‌ఫర్ట్ తో ఎంఈఎక్స్ ఎగ్జిబిషన్స్ భాగస్వామ్యం




గిఫ్ట్ వరల్డ్ ఎక్స్‌పో – ఢిల్లీ 2025 వైభవోపేతమైన ప్రారంభోత్సవ సందర్భంగా చేసిన ఒక మైలురాయి ప్రకటనలో, పేపర్‌వరల్డ్ ఇండియా, కార్పొరేట్ గిఫ్ట్ షో మరియు గిఫ్ట్ వరల్డ్ ఎక్స్‌పో నిర్వాహకులు తమ ఎగ్జిబిషన్ పోర్ట్‌ఫోలియోలను విలీనం చేస్తున్నట్లు అధికారికంగా ప్రకటించారు.ఈ భాగస్వామ్యం గురించి మెస్సే ఫ్రాంక్‌ఫర్ట్ ఆసియా హోల్డింగ్ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మరియు బోర్డు సభ్యుడు రాజ్ మానెక్ మాట్లాడుతూ "ఎంఈఎక్స్ ఎగ్జిబిషన్స్‌తో మా నిరంతర భాగస్వామ్యం జాతీయంగా సంబంధితమైన , రంగాల పరంగా లోతైన పోర్ట్‌ఫోలియోను నిర్మించడానికి మా బలాలు , పరిశ్రమ పరిజ్ఞానంను సమలేఖనం చేయడమే లక్ష్యంగా పెట్టుకుంది. గిఫ్ట్ వరల్డ్ ఎక్స్‌పో ముంబైలోకి విస్తరించడం మరియు న్యూఢిల్లీలో పేపర్‌వరల్డ్ ఇండియా ప్రారంభించడంతో, సింగిల్-సోర్స్ వ్యాపార వేదికగా మెరుగైన ఆఫర్‌ల ద్వారా బలమైన బ్రాండ్‌తో బి2బి గిఫ్టింగ్ మరియు స్టేషనరీ విభాగాలు రెండింటికీ మరింత సమర్థవంతంగా సేవలందించడానికి మేము వ్యూహాత్మకంగా సిద్ధంగా ఉన్నాము. ఈ నాలుగు కీలక వాణిజ్య మరియు వినియోగ కేంద్రాలపై దృష్టి సారించిన, భారతదేశవ్యాప్తంగా వ్యూహాన్ని అవలంబించడం వల్ల భారతీయ , ప్రపంచ బ్రాండ్‌ల కోసం ఏడాది పొడవునా బలమైన మార్కెట్ పరిధిని, స్థిరమైన వ్యాపార అనుసంధానితను ఈ ప్రదర్శనలు మరింత ముందుకు తీసుకెళ్లడానికి వీలు కల్పిస్తుంది" అన్నారు.

## మనకి శ్రేష్ఠ బార్టెండర్ పోటీ తిరిగి వచ్చింది!




విలియమ్ గ్రాంట్ మరియు సన్స్ నుండి వచ్చే మంకీ షోల్డర్ 2025 ఏడాదిలో 8వ ఎడిషన్ అల్టిమేట్ బార్టెండర్ ఛాంపియన్‌షిప్ కోసం భారతదేశ బార్టెండర్లను రిజిస్ట్రేషన్‌కి ఆహ్వానిస్తోంది. ఈసారి కూడా "బార్టెండర్ రంబుల్" అనే థీమ్‌తో ఎంట్రీతో నిండిన పోటీని ఏర్పరుస్తున్నారు. న్యూఢిల్లీ నుండి మొదలై కోల్కతా, గోవా, ముంబై, పుణే, బెంగళూరు, హైదరాబాద్, గురుగ్రామ్‌లలో జరుగుతున్న ఈ పోటీ సెప్టెంబర్‌లో ఫైనల్‌తో ముగుస్తుంది. నెగ్గిన భారతీయ విజేత తొలిసారిగా టోక్యోలో జరిగే రీజినల్ ఫైనల్‌లో పాల్గొని దేశ ప్రతినిధిగా నిలుస్తారు. పోటీలో పాల్గొనే బార్టెండర్ల పౌరింగ్, నోజింగ్, స్పీడ్, పర్ఫెక్ట్ సర్వ్ వంటి 5 ముఖ్యమైన నైపుణ్యాలపై పరీక్షించబడతారు. ఇండియన్ బార్టెండింగ్ కమ్యూనిటీని ప్రోత్సహించేందుకు ఈ ఛాంపియన్‌షిప్ గొప్ప వేదికగా నిలుస్తోంది.

## కోటక్ సోలిటైర్: ఆహ్వానం ఉన్నవారికే బ్యాంకింగ్ ఘనత



కోటక్ మహీంద్రా బ్యాంక్ "సోలిటైర్" అనే ప్రత్యేక బ్యాంకింగ్ ప్రోగ్రాం ప్రారంభించింది, ఇది పూర్తిగా ఆహ్వానం ఆధారంగా మాత్రమే లభించేది. ఇది సంపన్న కుటుంబాల కోసం రూపొందించబడిన ఒక ప్రత్యేక అనుభవం, డిపాజిట్లు, పెట్టుబడులు, రుణాలు, బీమా మరియు డీమాట్ లాంటి అనేక ఆర్థిక సంబంధాల్లో, వారి కుటుంబ స్థాయిలో ఉన్న సంబంధాన్ని ఆధారంగా చేసుకొని ఎంపిక చేస్తారు. "సోలిటైర్" ద్వారా వినియోగదారులకు ₹8 కోట్ల వరకు ముందుగానే ఆమోదిత రుణ పరిమితులు, ప్రత్యేక పరిష్కారాలు, కుటుంబ-కేంద్రీకృత సేవలు మరియు ప్రత్యేక సేవా మేనేజర్లు అందిస్తారు. ఇందులో భాగంగా విడుదలైన సోలిటైర్ క్రెడిట్ కార్డ్ ద్వారా అత్యున్నత ప్రయోజనాలు, విదేశీ లావాదేవీలపై ఛార్జీల రద్దు, విమాన ప్రయాణ బహుమతులు, మరియు సంపూర్ణ కుటుంబానికి లాంజ్ ప్రవేశం లభిస్తాయి. ఇది గుర్తింపు, గౌరవం మరియు వ్యక్తిగతీకరించిన సేవలను ప్రాధాన్యంగా భావిస్తూ, కోటక్ యొక్క నమ్మకాన్ని మరియు విలువ వారసత్వాన్ని ప్రతిబింబిస్తుంది.

## ఢాకాలో విమాన ప్రమాదం -భారత సహాయం ప్రారంభం



ఢాకాలో జరిగిన భయానక విమాన ప్రమాదంలో 27 మంది ప్రాణాలు కోల్పోయిన ఘటనపై భారత ప్రభుత్వం మానవతా సహాయం అందిస్తూ ప్రత్యేక వైద్య బృందాన్ని బంగ్లాదేశ్‌కు పంపించింది. ఈ బృందంలో కాలిన గాయాల నిపుణులు, నర్సులు, అవసరమైన వైద్య సామగ్రి ఉన్నారు. వారు బాధితుల ఆరోగ్య పరిస్థితిని సమీక్షించి, అవసరమైతే వారిని భారతదేశంలో మరింత ప్రత్యేక వైద్యం అందించేందుకు సిఫార్సు చేస్తారు. మొదటి బృందం నివేదిక ఆధారంగా మరిన్ని బృందాలను పంపే అవకాశం ఉందని విదేశాంగ మంత్రిత్వ శాఖ తెలిపింది. భారత ప్రధానమంత్రి ఈ ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేసి, గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ విషాద సంఘటన రెండు దేశాలను శోకసంద్రంలో ముంచివేసింది.

## ఐక్యూఓఓ జెడ్ 10 ఆర్ వచ్చేసింది




న్యూ ఢిల్లీ – స్మార్ట్‌ఫోన్ బ్రాండ్ ఐక్యూఓఓ తన తాజా స్మార్ట్‌ఫోన్ ఐక్యూఓఓ జెడ్ 10 ఆర్‌ను ప్రారంభించింది. [illegible] వ్యక్తీకరించడానికి మరియు పంచుకోవడానికి ఇష్టపడే తరువాతి తరం కంటెంట్ సృష్టికర్తల కోసం రూపొందించబడిన ఐక్యూఓఓ జెడ్ 10 ఆర్ కెమెరా, పనితీరు మరియు డిజైన్ అంతటా పూర్తిగా లోడ్ చేయబడిన అనుభవాన్ని అందిస్తుంది.
ఐక్యూఓఓ జెడ్ 10 ఆర్ సెగ్మెంట్-లీడింగ్ 32 ఎంపి 4 కె ఫ్రంట్ కెమెరాతో ప్రత్యేకంగా నిలుస్తుంది, ఇది పదునైన, అధిక-నాణ్యత సెల్ఫీలు, వ్లాగ్‌లు మరియు రీల్‌లకు అనువైనది. ఇది ఏఐ ఎరేస్, ఏఐ ఫోటోఎన్‌హాన్స్, మల్టీ-ఫోకస్ పోర్ట్రెయిట్ మరియు అండర్ వాటర్ మోడ్ వంటి స్మార్ట్ కెమెరా సాధనాలను కూడా ప్యాక్ చేస్తుంది, మీడియా టెక్ డెన్సిటీ 7400 5 జి ప్రాసెసర్ మరియు బలమైన 7.5 ఎల్ ఓ టూటూ స్కోర్‌తో ఆధారితమైన ఇది, మల్టీ టాస్కింగ్, ఇమేజింగ్ మరియు ఏఐ సామర్థ్యాలను మెరుగుపరుస్తూ సమర్థవంతమైన పనితీరును అందిస్తుంది.

## జాతీయ విద్యా విధానం పై క్యూఎస్ఐ - గేజ్ నివేదిక



హైదరాబాద్, : భారతీయ సంస్థలకు స్వతంత్ర విద్యా రేటింగ్ వ్యవస్థ క్యూఎస్ఐ – గేజ్, భారతదేశంలోని ఉన్నత విద్యా సంస్థల్లో జాతీయ విద్యా విధానం 2020 అమలు పురోగతిపై వరుస ఫలితాలతో "దృష్టి నుండి వాస్తవికత వరకు: భారతీయ ఉన్నత విద్యలో జాతీయ విద్యా విధానం 2020 అమలును ట్రాక్ చేయడం" అనే నివేదికను విడుదల చేసింది.
జాతీయ విద్యా విధానం ఆదేశాలను అమలు చేసే దిశగా దేశం అడుగులు వేస్తున్నందున, భారత విద్య పరివర్తనలో కీలకమైన దశలో ఈ నివేదిక ప్రచురించబడింది. ఈ నివేదికను గౌరవనీయులైన తెలంగాణ గవర్నర్ శ్రీ జిష్ణు దేవ్ వర్మ ఈరోజు హైదరాబాద్‌లో జరిగిన %ఆ ×%-గేజ్ ఇండియా అకడమిక్ ఫోరంలో ఆవిష్కరించారు.
ఈ నివేదిక 165 ఉన్నత విద్యా సంస్థలలోని 21 రాష్ట్రాలు మరియు 3 కేంద్రపాలిత ప్రాంతాల నుండి డేటాను సంగ్రహించింది. ఇది ఇప్పటివరకు సంస్థలు సాధించిన పురోగతిని హైలైట్ చేయడమే కాకుండా, విధానం యొక్క పరివర్తన దృక్పథాన్ని సాకారం చేసుకోవడానికి పరిష్కరించాల్సిన కీలకమైన అంతరాలను మరియు ఉద్భవిస్తున్న అవకాశాలను కూడా గుర్తిస్తుంది. "భారతీయ విద్యలో నిజమైన పరివర్తన సంస్కరణతో ప్రారంభమవుతుంది, కానీ అది సంసిద్ధతతో సరిపోలాలి" అనిక్యూఎస్ఐ – గేజ్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ రవిన్ నాయర్ అన్నారు. "క్యూఎస్ఐ – గేజ్ లో, మేము ప్రతి స్థాయిలోనూ ఆత్మపరిశీలన చేసుకోవాలని సంస్థలను ప్రోత్సహిస్తాము."

## సింజీన్ లాభాల్లో జోరుగా ప్రారంభమైన ఆర్థిక సంవత్సరం

సింజీన్ ఇంటర్నేషనల్ మొదటి త్రైమాసికంలో 11 శాతం ఆదాయం వృద్ధిని నమోదు చేయగా, ఇది రూ. 875 కోట్లకు చేరుకుంది. ఈ కాలంలో లాభం 59 శాతం పెరిగి రూ. 87 కోట్లకు చేరింది. ఈ వృద్ధికి ప్రధాన కారణం పరిశోధన సేవల్లో పొందుపన్య ఒప్పందాల పెరుగుదల కాగా, బయోలాజిక్స్ విభాగంలో బంగారురులో కొత్త యూనిట్ ప్రారంభం, అమెరికాలో బేమ్యూ ప్రాంతంలో ప్రారంభించిన సన్నాహాలు కూడా ప్రత్యేకంగా ఉన్నాయి. కంపెనీ తాజా పెప్టైడ్ ప్రయోగశాల ప్రారంభించి శాస్త్రీయ సామర్థ్యాలను విస్తరించింది.

# నష్టాల్లో దేశీయ మార్కెట్ సూచీలు




దేశీయ మార్కెట్లు గురువారం నష్టాల్లో ప్రారంభమయ్యాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని సానుకూల సంకేతాలు కొనసాగుతున్నప్పటికీ.. మన సూచీలు ప్రతికూలంగా కదలాడుతున్నాయి. మదుపర్లు లాభాల స్వీకరణకు మొగ్గుచూపడం కూడా ఇందుకు కారణమైంది.
ఉదయం 9:32 గంటల సమయంలో సెన్సెక్స్ 180 పాయింట్ల నష్టంతో 82,552 వద్ద కొనసాగుతోంది. నిఫ్టీ 28 పాయింట్లు క్షీణించి 25,191 వద్ద ఉంది. డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ 86.33 వద్ద ఉంది. నిఫ్టీ సూచీలో డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్స్, టాటా మోటార్స్, టాటా కన్జ్యూమర్ ప్రొడక్ట్స్, ఎటర్నల్, జేఎస్‌డబ్ల్యూ షేర్లు లాభాల్లో ఉన్నాయి. హీరో మోటార్‌కార్ప్, ట్రెంట్, కొటక్ మహీంద్రా, అల్ట్రాటెక్ సిమెంట్, బజాజ్ ఫైనాన్స్ స్టాక్స్ నష్టాల్లో ఉన్నాయి. ఇదిలాఉంటే... ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2025-26) మొదటి త్రైమాసికంలోఇన్ఫోసిస్ అంచనాలు మించి రూ.6,921 కోట్ల నికర లాభాన్ని నమోదు చేసింది. 2024-25 కాలానికి వచ్చిన లాభం రూ.6,368 కోట్లతో పోలిస్తే ఇది 8.6% ఎక్కువడాక్టర్ రెడ్డీస్ లేబొరేటరీస్ ఈ ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికానికి రూ.8,545.2 కోట్ల ఆదాయం, రూ.1,417.8 కోట్ల నికరలాభం నమోదు చేసింది. అమెరికాతో జపాన్ వాణిజ్య ఒప్పందం కుదుర్చుకున్న నేపథ్యంలో ఆసియా మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలు అందడం వంటి పరిణామాలతో నిన్న సూచీలు లాభాల్లో ముగిశాయి. దాంతో మదపర్లు లాభాల స్వీకరణ వైపు మొగ్గుచూపుతున్నారు. ఇక బ్రిటన్‌లో భారత ప్రధాని నరేంద్రమోదీ పర్యటిస్తున్న నేపథ్యంలో ఇరుదేశాల మధ్య స్వేచ్ఛాయుత వాణిజ్య ఒప్పందం కుదిరే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో అప్రమత్తత పాటిస్తున్నారు.

## దత్తత పట్ల అపోహలు తొలగించేలా సన్ ఫీస్ట్ మామ్స్ మేజిక్ అడాప్షన్ ఇన్ ఇండియా




హైదరాబాద్: ఎన్నో సంవత్సరాలుగా ఐటీసీ వారి ప్రియతమ కుకీ బ్రాండ్ సన్ ఫీస్ట్ మామ్స్ మేజిక్ కేవలం రుచికరమైన కుకీస్ కోసం మాత్రమే కాకుండా మాతృత్వపు సారాంశాన్ని కూడా సంబరం చేసింది, ప్రతి చిన్నారి జీవితంలో "వార్మెస్ట్ సూపర్ పవర్"గా అమ్మలను గౌరవిస్తోంది. ఈ నమ్మకానికి విధేయతగా, ఈ ఏడాది మామ్స్ మేజిక్ 'అడాప్షన్ ఇన్ ఇండియా 'కు చైతన్యం కలిగించి మరియు ప్రోత్సహించే గొప్ప లక్ష్యాన్ని చేపట్టింది. 'నో మోర్ మిస్డ్ కాల్స్', 'హగ్ హర్ మోర్', మరియు 'విల్ ఆఫ్ ఛేంజ్' వంటి శక్తివంతమైన కాంపైన్స్ ను నిర్వహించిన తరువాత, బ్రాండ్ దత్తత స్వీకారం చేసిన అమ్మల పట్ల ఉన్న సామాజిక పక్షపాతంపై శక్తివంతమైన లక్ష్యాన్ని కొనసాగిస్తోంది, వారికి అర్హత గల గౌరవం పొంది మరియు సమానమైన ఆమోదం లభించేలా నిర్ధారించడానికి కృషి చేస్తోంది. చైతన్యం పెరుగుతున్నా, భారతదేశంలో దత్తత అనేది ముఖ్యంగా దత్తత స్వీకరించిన అమ్మలను సమానంగా గుర్తించడంలో కళంకం మరియు భావోద్వేగమైన పక్షపాతాలను కలిగి ఉంది. భౌతికమైన బంధాల అంశంగానే చాలామంది మాతృత్వాన్ని నిర్ణయించడం కొనసాగుతోంది, ఎంతోమంది పిల్లలు మరియు మహిళలకు బేషరతు ప్రేమను తిరస్కరిస్తోంది. ప్రతి చిన్నారికి జన్యుపరమైన అనుబంధంతో సంబంధం లేకుండా అమ్మ ప్రేమకు అర్హత ఉందని కాబట్టి దత్తత గురించి ఉన్న అపోహలు, అడ్డంకులను తొలగించడం కీలకం అని బ్రాండ్ స్థిరంగా విశ్వసిస్తుంది. ఈ విషయానికి ప్రాధాన్యత ఇవ్వడానికి, 'నార్మలైజింగ్ మరియు ఎంకరేజింగ్ అడాప్షన్ ఇన్ ఇండియా' పై మామ్స్ మేజిక్ ఈ రోజు కొల్ కత్తాలో ఆలోచనను కలిగించే ప్యానల్ చర్చను నిర్వహించింది. ఈ విశిష్టమైన ప్యానల్ లో సౌమేత మెధోర, ద ఇండియన్ సొసైటీ ఫర్ స్పాన్సర్ షిప్ మరియు అడాప్షన్ (ఐ ఎస్ ఎస్ ఏ) ప్రతినిధి నటి మందిర బేడీ, ఐటీసీ ఫుడ్స్ ఛీఫ్ డిజిటల్ మార్కెటింగ్ ఆఫీసర్ షువదీప్ బెనర్జీ, ప్రసిద్ధి చెందిన చిత్ర నిర్మాత అనిరుద్ధ రాయ్ చౌదరి, రాబోతున్న మూవీ డియర్ మా డైరెక్టర్, మూవీలో ప్రకముఖ పాత్ర పోషించిన ప్రసిద్ధి చెందిన నటుడు జయ అహ్సాన్ లు ఉన్నారు. మొత్తంగా, దత్తతను మరియు వ్యక్తిగత అనుభవాలు మరియు ఆసక్తికరమైన సంఘటనలను సమన్వయం చేయడంలో మూస పద్ధతిపై హృదయపూర్వకమైన సంభాషణను, సమగ్రతను చేర్చడం, అధికారులు మరియు ఎన్జీవో ల పాత్రను గురించి హృదయపూర్వకమైన సంభాషణను చేసారు.

## హెచ్‌పీసీఎల్‌తో రాపిడో భాగస్వామ్యం




హైదరాబాద్, : భారతదేశంలో అతిపెద్ద రైడ్-షేరింగ్ ప్లాట్‌ఫామ్ రాపిడో, తన బైక్ టాక్సీ, క్యాబ్ కెప్టెన్లకు గణనీయమైన వాహన నిర్వహణ ప్రయోజనాలను అందించేందుకు హిందుస్తాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్తో వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని నేడు ప్రకటించింది. ఈ భాగస్వామ్యం ద్వారా సానుకూల సామాజిక ప్రభావాన్ని పెంపొందించడంతో పాటు తన కెప్టెన్ల జీవనోపాధిని మెరుగుపరచేందుకు రాపిడో నిబద్ధతను చాటిచెబుతుంది. ఈ కార్యక్రమం మొదట హైదరాబాద్‌లో ప్రారంభిస్తుండగా, రానున్న రోజుల్లో భారతదేశంలోని 11 నగరాలకు విస్తరించేందుకు కంపెనీ ప్రణాళికలు రూపొందించుకుంది.
హైదరాబాద్‌లోని శ్రీ మల్లికార్జున హెచ్‌పీసీఎల్ స్టేషన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఈ భాగస్వామ్య ఒప్పందం అధికారికంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో హెచ్‌సీపీఎల్, హెచ్‌పీ వాహన్, రాపిడో నుంచి సీనియరు ప్రతినిధులు పాల్గొన్నారు. "మేము చేసే ప్రతి పనిలోనూ మా కెప్టెన్లు కీలక పాత్ర పోషిస్తారు. హెచ్‌పీసీఎల్‌తో ఈ భాగస్వామ్యం ఇంధన ఆదా, తక్కువ నిర్వహణ ఖర్చులు తదితర నిజమైన, రోజువారీ ప్రయోజనాలతో వారికి మద్దతు ఇవ్వడంలో ఒక ముందడుగు. ఇది వారి నిర్వహణ ఖర్చులను నేరుగా తగ్గిస్తుంది. ఇది ఆర్థిక ఒత్తిడిని తగ్గించడం మాత్రమే కాదుబీ వారి జీవితాల్లో మరింత స్థిరత్వాన్ని పెంపొందించడంలో వారికి సహాయపడుతుంది. హెచ్‌పీసీఎల్‌తో భాగస్వామ్యంగా, మేము మా కెప్టెన్ల కోసం మద్దతు వ్యవస్థను మరింత బలోపేతం చేస్తున్నాము. భారతదేశం వ్యాప్తంగా బలమైన, మరింత అనుసంధానించబడిన నెట్‌వర్క్ కోసం పునాది వేస్తున్నాము" అని రాపిడో సెంట్రల్ సప్లై డైరెక్టర్ కృష్ణ చైతన్య రఘునాథన్ వివరించారు.

## ఫెడెక్స్ మరియు మ్యాజిక్ బస్ ఇండియా ఫౌండేషన్ సైబర్ అవగాహన డ్రైవ్

ముంబై/హైదరాబాద్ : విద్య మరియు నైపుణ్యాభివృద్ధిలో ప్రముఖ లాభాపేక్షలేని సంస్థ అయిన మ్యాజిక్ బస్ ఇండియా ఫౌండేషన్, ప్రపంచంలోనే అతిపెద్ద ఎక్స్‌ప్రెస్ రవాణా సంస్థ అయిన ఫెడెక్స్ ఎక్స్‌ప్రెస్ (ఫెడెక్స్) సహకారంతో, సైబర్ నేరాలను నివారించడం లక్ష్యంగా దేశవ్యాప్తంగా చొరవతో సైబర్ సేఫ్ ఇండియా ప్రచారాన్ని ప్రారంభించింది. డిజిటల్ అవగాహనను బలోపేతం చేయడానికి మరియు విశ్వసనీయ సాధనాలు మరియు ప్లాట్‌ఫారమ్‌ల వినియోగాన్ని ప్రోత్సహించడానికి, ముఖ్యంగా సవాలుతో కూడిన నేపథ్యాల నుండి వచ్చిన కమ్యూనిటీలలో ఈ కార్యక్రమం రూపొందించబడింది. ఢిల్లీ, ముంబై, బెంగళూరు, చెన్నై, హైదరాబాద్, పూణే మరియు కోల్‌కతాతో సహా 13 రాష్ట్రాలు మరియు 29 నగరాల్లో ఈ కార్యక్రమం విస్తరించబడింది. ఈ కార్యక్రమం మ్యాజిక్ బస్ యొక్క 130 కి పైగా జీవనోపాధి కేంద్రాలు మరియు 1,000 కి పైగా కళాశాలల నెట్‌వర్క్‌ను ఉపయోగించి గరిష్ట ప్రభావాన్ని పెంచడానికి రెండు లక్షల మందికి చేరుకుంటుంది. అదనంగా, వీధి నాటకాలు, డిజిటల్ భద్రతా సెషన్‌లు, అవగాహన శిబిరాలు వంటి ఆకర్షణీయ-ంమైన సాధనాల ద్వారా మరియు స్థానిక సైబర్ క్రైమ్ అధికారులతో సహకారం ద్వారా సురక్షితమైన డిజిటల్ పద్ధతులపై విస్తృత అవగాహన కలిగిస్తుంది.
"నేటి హైపర్‌కనెక్టెడ్ ప్రపంచంలో, సైబర్ నేరాలకు వ్యతిరేకంగా అవగాహన మా బలమైన రక్షణ. 1.3 మిలియన్ల పౌరులు నివేదించిన మోసం కేసుల ద్వారా 43.86 బిలియన్లకు పైగా రక్షించబడిందని హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ నివేదించింది, ఇది సైబర్ నేరాలను ఎదుర్కోవడంలో అవగాహన మరియు సత్వర నివేదిక యొక్క కీలక ప్రభావాన్ని ప్రదర్శిస్తుంది

## టీన్ భద్రత కోసం మెటా కొత్త చర్యలు




మెటా సంస్థ యువత రక్షణను మరింత బలోపేతం చేయడంలో భాగంగా, టీనేజ్ అకౌంట్లకు డైరెక్ట్ మెసేజెస్‌లో భద్రతా లక్షణాలను పరిచయం చేసింది. సందేశాలు పంపించే ఖాతాల విశ్వసనీయతను అంచనా వేయడంలో టీనేజర్లకు సహాయపడే విధంగా ఖాతా నిర్మాణం, చేరిక తేదీ వంటి వివరాలు చాట్స్‌లో కనిపించేలా చేశారు. కొత్తగా బ్లాక్ చేయడం, నివేదించడాన్ని ఒకేసారి సులభంగా చేయే ఫీచర్లతో పాటు, సందేశాల్లో అపరిచితుల నుండి వచ్చే అశ్లీల చిత్రాలను గుర్తించి బ్లర్ చేయడం వంటి న్యూడిటీ ప్రొటెక్షన్‌ను డిఫాల్ట్‌గా కల్పించారు.
అదనంగా, ముఖ్యంగా చిన్న పిల్లల ఫోటోలు లేదా వీడియోలను పంచుకునే పెద్దలు నిర్వహించే అకౌంట్ల కోసం భద్రతా సెట్టింగ్‌లను కఠినంగా చేశారు. అవాంఛిత సందేశాలు, లైంగిక వ్యాఖ్యలు, గోప్యతా భంగం వంటి దుశ్చర్యల నుండి ఈ ఖాతాలను రక్షించేందుకు డిఫాల్ట్‌గా కఠిన మెసేజింగ్ నియంత్రణలు, హిడెన్ వర్డ్స్ వంటి ఫిల్టర్‌లు అమలు చేస్తున్నారు. వీటిని మరింత బలోపేతం చేసేందుకు ఖాతాదారులకు భద్రతా నవీకరణలపై నోటిఫికేషన్లు పంపిస్తున్నారు.
ఈ చర్యలతో పాటు, అసభ్య వ్యాఖ్యలు చేసే లేదా లైంగిక చిత్రాలు అభ్యర్థించే ఖాతాలను గుర్తించి, కఠినంగా తొలగిస్తున్నారు. ఈ ఏడాది మొదటి అర్థభాగంలోనే మెటా సంస్థ దాదాపు 1.35 లక్షల అకౌంట్లను తొలగించింది. అంతేకాక, వాటితో సంబంధం ఉన్న మరో 5 లక్షల ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలను కూడా తొలగించారు. ఈ అకౌంట్ల సమాచారం టెక్ కంపెనీల మధ్య సమాచార భాగస్వామ్యంగా షేర్ చేయడం ద్వారా, పర్యావరణాన్ని మరింత సురక్షితంగా మార్చే దిశగా మెటా ప్రయత్నిస్తోంది.

# ఆదిత్య ఇన్‌ఫోటెక్ ఐపీవో జూలై 29 ప్రారంభం




ఆదిత్య ఇన్‌ఫోటెక్ లిమిటెడ్ ₹1300 కోట్ల విలువైన ప్రారంభ ప్రజా ఆఫర్ (ఐపీవో)ను జూలై 29, 2025న ప్రారంభించబోతుంది. ఈ ఆఫర్‌లో షేర్ ధరలను ₹640 నుండి ₹675 మధ్య నిర్ణయించగా, ఉద్యోగుల కోసం ఒక్కో షేర్‌కు ₹60 డిస్కౌంట్ ఇవ్వబడుతుంది. కనీసం 22 షేర్ల కోసం బిడ్ వేయాలి మరియు దాని మల్టిపుల్స్‌లో మాత్రమే కొనుగోలు చేయవచ్చు. ఈ ఐపీవోలో ₹500 కోట్లు తాజా షేర్ల జారీగా, మిగిలిన ₹800 కోట్లు షేర్ విక్రయదారుల ద్వారా ఆఫర్ ఫర్ సేల్ రూపంలో ఉంటుంది.ఈ ఆఫర్ ద్వారా వచ్చిన నిధులను సంస్థ కొన్ని అప్పులను ముందస్తుగా చెల్లించేందుకు మరియు మిగిలిన మొత్తాన్ని సాధారణ కార్పొరేట్ అవసరాల కోసం వినియోగించనుంది. ఐసీఐసీఐ సెక్యూరిటీస్ మరియు ఐఐఎఫ్ఎల్ క్యాపిటల్ సర్వీసెస్ లిమిటెడ్ లీడ్ మేనేజర్లుగా ఉన్నారు. ఈ షేర్లు బిఎస్ఇ మరియు ఎన్ఎస్ఇలో లిస్టవుతాయి. ఈ బుక్ బిల్డింగ్ ప్రక్రియలో 75% షేర్లు క్వాలిఫైడ్ ఇన్వెస్టర్లకు కేటాయించబడతాయి. వీటిలో 60% యాంకర్ ఇన్వెస్టర్లకు కేటాయించబడతాయి. మిగిలిన వాటిని మ్యూచువల్ ఫండ్లు, పెద్ద పెట్టుబడిదారులు, మరియు రిటైల్ ఇన్వెస్టర్లకు నిబంధనల ప్రకారం కేటాయిస్తారు.

## షెల్కాల్ టోటల్‌తో టొరెంట్ వయోజన పోషణ




టొరెంట్ ఫార్మా తన ప్రసిద్ధ కాల్షియం బ్రాండ్ షెల్కాల్‌ను ఆధారంగా చేసుకుని, షెల్కాల్ టోటల్ అనే శాస్త్రీయంగా రూపొందించిన వయోజన పోషకాహార పౌడర్‌ను విడుదల చేసింది. ఇది ఎముకలు, కండరాలు, కీళ్ల ఆరోగ్యం, శక్తి, రోగనిరోధక శక్తి, ప్రేగులు, మెదడు, చర్మ ఆరోగ్యానికి అవసరమైన విటమిన్లు, ఖనిజాలు, ప్రోటీన్‌లతో కూడిన సమగ్ర నిత్య సప్లిమెంట్. చక్కెర, కృత్రిమ రంగులు లేకుండా శాకాహార మూల పదార్థాలతో తయారైన ఈ ఉత్పత్తి బిజీ జీవితశైలిలో ఉన్న వ్యక్తులకు సరైన పరిష్కారంగా నిలుస్తుంది. మార్కెట్లో వేగంగా పెరుగుతున్న పోషకాహార విభాగంలో ఇది ముఖ్యమైన భాగంగా మారుతుందని అంచనా. షెల్కాల్ టోటల్ ఇప్పుడు వనిల్లా, చాక్లెట్ రుచుల్లో ప్రముఖ ఫార్మసీలు, ఈ-కామర్స్ వేదికలపై లభ్యమవుతోంది.

## హెరో మోటోకార్ప్ కొత్త హెచ్ఎఫ్ డీలక్స్ ప్రో ఆవిష్కరణ



ప్రపంచంలో అతిపెద్ద ద్విచక్ర వాహన తయారీ సంస్థ అయిన హెరో మోటోకార్ప్, నూతన హెచ్ఎఫ్ డీలక్స్ ప్రో మోడల్‌ను విడుదల చేసింది. ఆధునిక శైలిలో రూపొందించిన ఈ బైక్‌లో బోల్డ్ డిజైన్, డిజిటల్ స్పీడోమీటర్, ఎల్ఈడీ హెడ్లైట్, క్రౌన్ లైటింగ్, ట్యూబ్‌లెస్ టైర్లు, మెరుగైన సస్పెన్షన్, బలమైన బ్రేకింగ్ వ్యవస్థతో పాటు అధిక మైలేజ్ కోసం ఐ3ఎస్ ఐడిల్-స్టాప్ టెక్నాలజీ, తక్కువ ఘర్షణతో పనిచేసే ఇంజిన్ వంటి సాంకేతికతలు ఉన్నాయి. ఇది రోజువారీ ప్రయాణాలకు అనువైనదిగా, విశ్వసనీయత మరియు వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా రూపొందించబడింది. ఢిల్లీ ఎక్స్-షోరూం ధర రూ. 73,550గా నిర్ణయించబడింది. 'నయే ఇండియన్ కీ డీలక్స్ బైక్'గా హెచ్ఎఫ్ డీలక్స్ ప్రో కొత్త తరానికి చక్కటి ఎంపికగా నిలవనుంది.

## అపోలో-సీమెన్స్ భాగస్వామ్యం కాలేయ ఆరోగ్య లోపల



అపోలో హాస్పిటల్స్ మరియు సీమెన్స్ హెల్తినీర్స్ కాలేయ సంబంధిత వ్యాధుల నిర్ధారణ, చికిత్సలో వినూత్నతను ముందుకు తీసుకెళ్లేందుకు ఉమ్మడి పరిశోధన భాగస్వామ్యాన్ని ప్రకటించాయి. ఈ భాగస్వామ్యం కృత్రిమ మేధస్సు మరియు అల్ట్రాసౌండ్ ఇమేజింగ్ వంటి ఆధునిక సాంకేతికతలను ఉపయోగించి కాలేయ వ్యాధులను తొలిదశలో గుర్తించడం, ప్రమాద స్థాయిని అంచనా వేయడం, చికిత్సకు స్పందనను పర్యవేక్షించడం వంటి అంశాలపై దృష్టి సారిస్తుంది. భారత్‌లో వేగంగా పెరుగుతున్న ఎంఏఎస్ఎల్డీ వ్యాధి నియంత్రణకు ఇది కీలకం. ఈ భాగస్వామ్యం ద్వారా ఖర్చు తక్కువగా ఉండే స్క్రీనింగ్, సరైన సమయంలో జోక్యం, మరియు వ్యక్తిగత రుగ్మతల నిర్వహణకు అవకాశం కలుగుతుంది. జూలై 23న హైదరాబాదులో జరిగిన ఒప్పంద హస్తాక్షర వేడుకతో ఈ భాగస్వామ్యం కొత్త దశలోకి ప్రవేశించింది.ద

## భారత్-యుకె ఎఫ్‌టిఎతో మేక్ ఇన్ ఇండియాకు బలమైన బోనస్



ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బ్రిటన్ పర్యటన సందర్భంగా భారత్-యుకె మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంపై సంతకం చేయడాన్ని టివిఎస్ మోటర్ హర్షంగా స్వాగతించింది. ఈ ఒప్పందం ద్వైపాక్షిక వాణిజ్యాన్ని రెండింతలు పెంచడమే కాక, 'మేక్ ఇన్ ఇండియా'కి అంతర్జాతీయ స్థాయిలో కొత్త అవకాశాలను తెరచనుంది. టివిఎస్ మోటర్ యుకెలో నార్టన్ మోటర్‌సైకిల్స్ కొత్త శ్రేణిని ప్రవేశపెట్టేందుకు సిద్ధంగా ఉండగా, ఈ ఒప్పందం వ్యూహాత్మకంగా ముఖ్యమైన మలుపుగా నిలుస్తోంది. టివిఎస్ మేనేజింగ్ డైరెక్టర్ సుదర్శన్ వేణు వ్యాఖ్యానిస్తూ, భారత్‌ను ప్రపంచ డిజైన్, తయారీ శక్తిగా మారుస్తున్న ప్రధాని నిబద్ధతకు ఇది ప్రేరణగా నిలుస్తుందన్నారు. ఈ ఒప్పందం ద్వారా భారత కంపెనీలకు ప్రపంచవ్యాప్తంగా తమ కార్యకలాపాలను విస్తరించే అవకాశాలు పెరుగుతాయని విశ్వాసం వ్యక్తం చేశారు.

## హైదరాబాద్‌లో మైండ్‌స్పేస్ తొలి బాహ్య కొనుగోలు

మైండ్‌స్పేస్ బిజినెస్ పార్క్స్ ఆర్జన వేసిన తొలి బాహ్య ఆస్తి కొనుగోలు ద్వారా హైదరాబాద్ ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లోకి ప్రవేశించింది. సుమారు 0.81 మిలియన్ చ.అ. విస్తీర్ణంలో ఉన్న క్యూ-సిటీని సుమారు 512 కోట్ల రూపాయల విలువపై కొనుగోలు చేయడం ద్వారా సంస్థ తన మొత్తం పోర్ట్‌ఫోలియోను 37.9 మిలియన్ చ.అ.కు పెంచింది. ఈ ఆస్తిని 'ద స్క్వేర్, 110 ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్'గా పునర్నామకరణ చేయనున్నారు. ప్రస్తుతం ఇది 65% లీజింగ్‌తో ఉంది, మిగిలిన భాగాన్ని వేగంగా లీజింగ్ చేయడం ద్వారా ఆదాయాన్ని పెంచే అవకాశముందని సంస్థ భావిస్తోంది. హైదరాబాద్‌లోని గ్లోబల్ కంపెనీల డిమాండ్ పెరుగుతోన్న నేపథ్యంలో, ఈ ఒప్పందం సంస్థకు దీర్ఘకాలిక విలువను కలిగించనుంది.

## ఫ్రాంక్స్ ఎస్‌యూవీ ఎగుమతుల్లో వేగవంతమైన ఘనత



మారుతి సుజుకి తయారు చేసిన ఫ్రాంక్స్ కేవలం 25 నెలలలోనే 1 లక్ష ఎగుమతులతో భారతదేశం నుంచి అత్యంత వేగంగా ఎగుమతైన ఎస్‌యూవీగా నిలిచింది. అత్యాధునిక గుజరాత్ ప్లాంటులో తయారైన ఈ మోడల్ 80కి పైగా దేశాలకు ఎగుమతవుతోంది. ముఖ్యంగా జపాన్‌లో మంచి ఆదరణ పొందిన ఫ్రాంక్స్, 2024-25 ఆర్థిక సంవత్సరంలో 69,000కు పైగా యూనిట్లతో భారత్ నుంచి అత్యధికంగా ఎగుమతైన ప్రయాణికుల వాహనంగా నిలిచింది. గత నాలుగు ఆర్థిక సంవత్సరాలుగా మారుతి సుజుకి భారతదేశం నుంచి ప్రయాణికుల వాహనాలను అత్యధికంగా ఎగుమతిస్తున్న సంస్థగా కొనసాగుతోంది. 2024-25లో మొత్తం 3.3 లక్షలకిపైగా వాహనాలను ఎగుమతి చేసి 17.5% వృద్ధిని సాధించింది.

## మేక్‌మైట్రిప్ ప్రారంభించింది గ్లోబల్ టూర్స్ ప్లాట్‌ఫామ్

భారతీయ ప్రయాణికుల కోసం ప్రత్యేకంగా రూపొందించిన మేక్‌మైట్రిప్ గ్లోబల్ టూర్స్ %ఆ% అట్రాక్షన్స్ బుకింగ్ ప్లాట్‌ఫామ్ 130 దేశాల్లోని 1100 నగరాల్లో 2 లక్షలకు పైగా అనుభవాలను అందిస్తోంది. ఈ ప్లాట్‌ఫామ్ వినియోగదారులకు విదేశీ కరెన్సీ, విస్తృత సమాచారం, సమగ్ర ప్రణాళికలతో ఒకే ఇంటిగ్రేటెడ్ ఇంటర్‌ఫేస్ ద్వారా సులభమైన బుకింగ్ అవకాశాన్ని కల్పిస్తోంది. ప్రముఖ గమ్యస్థానాలు, స్థానిక సాంస్కృతిక, అడ్వెంచర్ అనుభవాలను ఒక చోట సమకూర్చి, 24/7 మద్దతుతో ప్రయాణ సుఖసౌకర్యాలను మెరుగుపరుస్తోంది. ఇది భారతీయులకు ప్రపంచ అనుభవాలను అందించే ప్రధాన వేదికగా అభివృద్ధి చెందుతున్నది.

## అసోచామ్ కొత్త ఉపాధ్యక్షుల నియామకాన్ని ప్రకటించింది



అసోచామ్ 2025%-%26 ఆర్థిక సంవత్సరం తొలి మేనేజింగ్ కమిటీ సమావేశంలో, ఉనో మిండా ఎగ్జిక్యూటివ్ చైర్మన్ నిర్మల్ కె. మిండా సీనియర్ వైస్ ప్రెసిడెంట్‌గా, యాక్సిస్ బ్యాంక్ ఎండి %ఆ% సీఈఓ అమితాభ్ చౌధరీ వైస్ ప్రెసిడెంట్‌గా నియమితులయ్యారు. వీరి నాయకత్వం పరిశ్రమలో స్థిరమైన వృద్ధి, పోటీతత్వం మరియు నూతన ఆవిష్కరణల దిశగా సహకరించనుంది. మిండా ఆటో పార్ట్స్ రంగంలో, చౌధరీ ఆర్థిక రంగంలో గొప్ప అనుభవం కలిగినవారు. ఈ నియామకాల ద్వారా భారత పారిశ్రామిక రంగ అభివృద్ధిలో అసోచామ్ కీలక పాత్ర పోషించనున్నది.

# దేశం నుంచి అక్రమవలస బంగ్లాదేశీయుల బహిష్కరణ..



న్యూఢిల్లీ : అక్రమ బంగ్లాదేశ్ వలసదారుల్ని భారతదేశం గుర్తించి, వారిని సొంత దేశానికి పంపిస్తోంది. ముఖ్యంగా పలు రాష్ట్రాల్లో ఎలాంటి అనుమతులు లేకుండా బంగ్లాదేశీయులు, రోహింగ్యాలు దేశంలోకి చొరబడుతున్నారు. వీరందరిపై భారత్ ఇప్పుడు పోరాడుతోంది. అస్సాంతో పాటు ఈశాన్య రాష్ట్రాలు, ఉత్తర భారతదేశంలోని పలు ప్రాంతాల్లో వీరిని గుర్తించి సొంతదేశానికి తిప్పిపంపిస్తున్నారు. అయితే, ఇప్పుడు అంతర్జాతీయ హక్కుల సంస్థకు మాత్రం వీరిపై తెగ జాలి చూపిస్తోంది. భారత్ తీసుకుంటున్న చర్యలను విమర్శిస్తోంది.భారతదేశం "వందల మంది ముస్లింలను చట్టవిరుద్ధంగా బహిష్కరిస్తోంది" అని న్యూయార్కు చెందిన అంతర్జాతీయ ఎన్జీవో హ్యూమన్ రైట్స్ వాచ్ ఆరోపించింది. పత్రాలు లేని వలసదారులపై భారత్ తీసుకుంటున్న చర్యలు మతపరమైన పక్షపాతంతో జరుగుతున్నాయని ఆరోపించింది. బంగ్లాదేశ్కు బహిష్కరించిన వారిలో భారతీయులు, ముఖ్యంగా ముస్లింలు ఉన్నారని చెప్పింది. భారతదేశానికి సార్వభౌమ దేశంగా అక్రమ వలసదారుల్ని బహిష్కరించే హక్కు ఉందని, భారత చట్టం ప్రకారం, విదేశీయులుగా తేలిన రోహింగ్యాలను బహిష్కరించాలని సుప్రీంకోర్టు మేలో తీర్పు ఇచ్చింది. మే 2025 నుండి, ప్రభుత్వం వందలాది మంది జాతి బెంగాలీ మాట్లాడే ముస్లింలను "అక్రమ వలసదారులు" అని పేర్కొంటూ బంగ్లాదేశ్కు బహిష్కరించడానికి కార్యకలాపాలను ముమ్మరం చేసిందని హెచ్ ఆర్ డబ్ల్యూ నివేదిక ఆరోపించింది.బంగ్లాదేశ్ నుంచి వచ్చిన వారితో దేశంపై తీవ్ర ప్రభావం పడుతోంది. వీరు ఉగ్రవాదం, నేరాల్లో పాలుపంచుకోవడం ఆందోళన కలిగిస్తోంది. ఈ నేపథ్యంలో అక్రమ వలసదారుల్ని అధికారులు గుర్తించి, వారి దేశానికి డిపోర్ట్ చేస్తున్నారు. అస్సాం, పశ్చిమ బెంగాల్, బీహార్ , జార?ండ్ వంటి రాష్ట్రాల్లోని చాలా జిల్లాలు అక్రమ వలసలకు కేంద్రంగా మారాయని పలువురు నాయకులు, నిపుణులు చెబుతున్నారు. బంగ్లాదేశ్ వలసలు భౌగోళిక, మతపరమైన మార్పులకు కారణమైంది, ఈ దేశ ప్రజలపై జులుం చెలాయిస్తున్నారంటూ పలువురు ఆరోపిస్తున్నారు. హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ 2016 డేటా 20 మిలియన్ల అక్రమ బంగ్లాదేశ్ వలసదారులు నివసిస్తున్నారు.

# భారత్-యూకే మధ్య కుదిరిన "స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం"..

- సంతకాలు చేసిన ఇరు దేశాల వాణిజ్య మంత్రులు పియూష్ గోయల్, జొనాథన్ రేనాల్డ్
- చాకెట్ల నుంచి కార్ల వరకు తగ్గనున్న ధరలు .
- ద్వైపాక్షిక వాణిజ్యాన్ని ఏటా 34 బిలియన్ డాలర్లకు పెంచాలని లక్ష్యం
- భారతీయులకు వృద్ధి , నైపుణ్యాభివృద్ధి, ఉపాది అవకాశాలకు కొత్త మార్గాలు
- 60,000 మందికి పైగా ఐటీ నిపుణులకు ప్రయోజనం
- బ్రిటన్, భారత్ భాగస్వామ్యం కొత్త పుంతలు తొక్కనుంది

ప్రజాస్వామ్య స్వేచ్ఛను దుర్వినియోగం చేసేవారి పట్ల కఠినంగా ఉంటామని ప్రధాని మోడీ ప్రకటన

న్యూఢిల్లీ : భారత్, యూకే మధ్య ప్రతిష్టాత్మక "స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం(ఎఫ్టీఏ)" కుదిరింది. గురువారం లండన్లో ప్రధాని నరేంద్రమోడీ, యూకే ప్రధాని కీర్ స్టార్మర్ సమక్షంలో ఇరు దేశాల వాణిజ్య మంత్రులు పియూష్ గోయల్, జొనాథన్ రేనాల్డ్ సంతకాలు చేశారు. మూడేళ్లుగా చర్చల తర్వాత ఈ ఒప్పందం కుదిరింది. దీంతో, రెండు దేశాలు లబ్ధి పొందనున్నాయి. రెండు ఆర్థిక వ్యవస్థల మధ్య ద్వైపాక్షిక వాణిజ్యాన్ని ఏటా 34 బిలియన్ డాలర్లకు పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. అనేక రంగాల్లో భారతీయులకు వృద్ధి , నైపుణ్యాభివృద్ధి, ఉపాది అవకాశాలకు కొత్త మార్గాలు తెరవడం ద్వారా భారత్ గణనీయమైన ప్రయోజనాలు పొందనుంది.

ఈ వాణిజ్య ఒప్పందం ద్వారా భారతీయులకు కొన్ని వస్తువులు మరింత చౌకగా మారనున్నాయి. ముఖ్యంగా యూకే నుంచి దిగుమతి అయ్యే వస్తువుల ధరలు చాలా తగ్గుతాయి.

1) భారత పరిశ్రమలు, ప్రజలు యూకే నుంచి దిగుమతి అయ్యే మెడికల్ వస్తువులు, ఏరోస్పేస్ భాగాలు మరింత చౌకగా లభిస్తాయి.

2) సాఫ్ట్ డ్రింక్స్, సౌందర్య సాధనాలు, చాక్లెట్స్, బిస్కట్స్, సాల్మన్, లాంబ్, కార్ల ధరలు సరసమైన ధరలరకు లభిస్తాయి. సగటు సుంకాలు 15 శాతం నుంచి 3 శాతానికి తగ్గుతాయి. ఎలక్ట్రిక్ వాహనాలపై టారిఫ్స్ 110 శాతం నుంచి 10 శాతానికి తగ్గుతాయి.

3) ట్రేడ్ డీల్ కార్యరూపం దాల్చిన తర్వాత బ్రిటిష్ సంస్థలు తయారు చేసే విస్కీ, ఇతర ఉత్పత్తులు చౌక ధరలకు లభిస్తాయి. విస్కీపై సుంకం 150 నుంచి 75 శాతానికి తగ్గుతుంది. 10 ఏళ్లలో 40 శాతానికి తగ్గుతుంది.

4) వస్తువులతో పాటు భారతీయులు యూకేలో నివసించడాన్ని సులభతరం చేస్తుంది. భారతీయ నిపుణులు ఇప్పుడు దేశంలో కార్యాలయం లేకుండా కూడా 2 ఏళ్లు యూకేలోని 35 రంగాల్లో పనిచేయగలరు. దీని వల్ల 60,000 మందికి పైగా ఐటీ నిపుణులకు ప్రయోజనం కలుగుతుందని వాణిజ్య మంత్రిత్వ శాఖ పేర్కొంది.

5) ఈ ఒప్పందం ప్రకారం భారతీయ నిపుణులు కూడా 3 సంవత్సరాల పాటు సామాజిక భద్రతా చెల్లింపుల నుండి మినహాయించబడతారు.

6) ఈ ఒప్పందం ద్వారా చెఫ్, యోగా ఉపాధ్యాయులు, సంగీకారులు, ఇతర కాంట్రాక్ట్ ఆధారిత కార్మికుల్ని యూకే ఉద్యోగ మార్కెట్ లోకి ప్రవేశించడం సులువు అవుతుంది.

బ్రిటన్ ప్రయోజనాలు ఇవే:యూకే వ్యాపారులు భారతదేశంలో ప్రభుత్వ సేకరణ అవకాశాలు పొందుతాయి. బ్రిటిష్ కంపెనీలు రూ. 2 బిలియన్ కంటే ఎక్కువ విలువైన సున్నితమైన ప్రభుత్వ టెండర్లపై వేలం వేయగలవు. దీని అర్థం ఏంటంటే, యూకే ప్రతీ సంవత్సరం 40,000 టెండర్లలో పాల్గొనగలదు. యూకేలో కార్మికులకు ప్రతీ ఏడాది 2.2 బిలియన్ పౌండ్ల వరకు వేత పెరుగుదల లభిస్తుంది. బ్రిటిష్ ప్రజలకు భారత్ నుంచి వెళ్లే వస్తువులైన వస్త్రాలు, బూట్లు, ఆహార ఉత్పత్తులు తక్కువ ధరలకు దొరకుతాయి. ట్రేడ్ అగ్రిమెంట్ ఫలితంగా యూకే ప్రత్యక్షంగా 2200 ఉద్యోగాలను సృష్టిస్తుంది.ఒప్పందం అనంతరం ప్రధాని మోదీ మాట్లాడుతూ.. "భారత్-బ్రిటన్ భాగస్వామ్యంలో విజన్-2035 లక్ష్యంగా సాగుతున్నాం. ఏఐ, సైబర్ సెక్యూరిటీ వంటి అంశాల్లో కలిసి సాగుతాం. బ్రిటన్, భారత్ భాగస్వామ్యం కొత్త పుంతలు తొక్కనుంది. ఆరు బ్రిటన్ యూనివర్సిటీలు భారత్లో క్యాంపస్లు ఏర్పాటు చేస్తున్నాయి. పహల్గాం ఘటనను ఖండించిన బ్రిటన్ ప్రధానికి ధన్యవాదాలు. ఉగ్రవాదం విషయంలో ద్వంద్వ ప్రమాణాలకు అవకాశమే లేదు.ప్రజాస్వామ్య స్వేచ్ఛను దుర్వినియోగం చేసేవారి పట్ల కఠినంగా ఉంటాం. పలు దేశాల మధ్య తలెత్తుతున్న ఉద్రిక్తతల పట్ల ఆందోళన చెందుతున్నాం. ప్రపంచదేశాల మధ్య శాంతి నెలకొల్పే విషయంలో భారత్-బ్రిటన్లు కలిసి ముందుకు సాగుతాయి. ఇది విస్తరణవాదానికి కాలం కాదు.. ఇది శాంతికి సమయం. అహ్మదాబాద్ విమాన దుర్ఘటన మృతుల్లో బ్రిటన్లోని ఎన్నారైలు ఉన్నారు. మృతులకు మరోసారి సంతాపం తెలుపుతున్నా.ఎన్నారైలు భారత సంస్కృతీ, సంప్రదాయాలను కాపాడుతున్నారు. క్రికెట్ అంటే ఓ ఆట కాదు... అదో పాషన్. క్రికెట్ తరహాలో భారత్-బ్రిటన్ దీర్ఘకాల భాగస్వామ్యాన్ని కోరుకుంటున్నాం. బ్రిటన్ ప్రధాని ఆతిథ్యానికి ధన్యవాదాలు. స్టార్మర్



భారత్కు రావాలని ఆహ్వానిస్తున్నా" అని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఇది తమ దేశానికి దక్కిన భారీ విజయమని అభివర్ణించారు. దీనిద్వారా వేలాది మందికి ఉపాధి లభిస్తుందని పేర్కొన్నారు. వ్యాపారాలకు కొత్తదారులు తెరుచుకుంటాయని, అభివృద్ధి సాధ్యమవుతుందని ఆశాభావం వ్యక్తంచేశారు. స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం అంశంపై ఇరుదేశాల మధ్య మూడేళ్లుగా చర్చలు జరుగుతున్నాయి . బోరిస్ జాన్సన్ ప్రధానిగా ఉన్నప్పటినుంచి ఇరుదేశాల మధ్య చర్చలు నడుస్తూ వచ్చాయి. స్వేచ్ఛా మార్కెట్, వాణిజ్య ఆంక్షలు సడలించడం ద్వారా 2040 నాటికి ఇరుదేశాల వాణిజ్యాన్ని 25.5 బిలియన్ డాలర్లకు చేర్చడమే లక్ష్యంగా పలు దఫాలుగా చర్చలు జరిగిన సంగతి తెలిసిందే. ఒప్పందంలో భాగంగా భారత్ నుంచి ఎగుమతయ్యే 99 శాతం ఉత్పత్తులకు జీరో టారిఫ్ వర్తిస్తుంది.

## అనిల్ అంబానీకి ఈడీ షాక్.. 50 కంపెనీలపై సోదాలు




న్యూఢిల్లీ : ప్రముఖ బిజినెస్ మేన్ అనిల్ అంబానీకి ఊహించిన షాక్ తగిలింది. ఆయనకు చెందిన కంపెనీలపై గురువారం ఉదయం నుంచి ఈడీ సోదాలు మొదలు పెట్టింది. మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద సోదాలు చేస్తున్నారు. ముంబై, ఢిల్లీతోపాటు ఆయా కంపెనీలున్న దాదాపు 35 స్థలాలకు చెందిన 50 కంపెనీలు, 25 మందికి పైగా వ్యక్తులపై సోదాలు జరుగుతున్నట్లు సమాచారం.పారిశ్రామికవేత్త అనిల్ అంబానీ కార్యాలయాలపై ఈడీ ఎందుకు దాడులు చేస్తోంది? 2017-19 మధ్యకాలంలో ఎస్ బ్యాంక్ నుంచి మంజూరైన రూ.3,000 కోట్ల విలువైన రుణాలను షెల్ కంపెనీల ద్వారా ఇతర గ్రూపులకు మళ్లించినట్టు ప్రాథమిక దర్యాప్తు తేలింది. ఈ నేపథ్యంలో మనీ లాండరింగ్ కింద కేసు నమోదు చేయడం సోదాలు చేయడం మొదలుపెట్టింది.ఈడీ తెలిపిన వివరాల మేరకు బ్యాంకులు, వాటాదారులు, పెట్టుబడిదారులు, ఇతర ప్రభుత్వ సంస్థలను మోసం చేయడం ద్వారా ప్రజా ధనాన్ని మళ్లించడానికి ప్లాన్ వేసినట్లు ఈడీ ప్రాథమిక దర్యాప్తులో తేలింది. ఈ విషయంలో ఎస్ బ్యాంక్స్ లిమిటెడ్ ప్రమోటర్తో సహా బ్యాంకు అధికారులకు లంచం ఇచ్చినట్టు దర్యాప్తులో తేలిందని చెప్పాయి.సీబీఐ దాఖలు చేసిన రెండు ఎఫ్ఐఆర్ లు, నేషనల్ హౌసింగ్ బ్యాంక్- ఎన్ హెచ్ బి- సెబి , నేషనల్ ఫైనాన్షియల్ రిపోర్టింగ్ అథారిటీ, బ్యాంక్ ఆఫ్ బరోడా లాంటి సంస్థలు ఇచ్చిన సమాచారం ఆధారంగా ఈడీ సోదాలు చేసినట్టు సమాచారం.ప్రభుత్వ రంగ బ్యాంకింగ్ దిగ్గజం ఎస్బీఐ ఇప్పటికే అనిల్ అంబానీని ఫ్రాడ్గా గుర్తించిన విషయం తెలిసిందే. రిలయన్స్ కమ్యూనికేషన్స్, దాని అనుబంధ సంస్థలు ఎస్బీఐ సహా మిగతా బ్యాంకుల నుంచి దాదాపు రూ.31,580 కోట్ల రుణాన్ని తీసుకున్నట్టు తెలుస్తోంది. ఆయా నిధులను దుర్వినియోగపర్చినట్టు తాము గుర్తించామని, ఈ విషయాన్ని ఆర్కామ్కు పంపిన లేఖలో స్పష్టం చేసింది. నిబంధనలకు విరుద్ధంగా ఆర్కామ్ నడుచుకున్నట్టు పేర్కొంది.

### ముంబయి రైలు పేలుళ్ల ఘటన
## బాంబే హైకోర్టు తీర్పుపై సుప్రీంకోర్టుస్టే



న్యూఢిల్లీ : దాదాపు రెండు దశాబ్దాల క్రితం జరిగిన ముంబయి రై లు పేలుళ్ల కేసులో నిందితులుగా ఉన్న 12 మందిని నిర్దోషులుగా ప్రకటిస్తూ బాంబే హైకోర్టు ఇటీవల ఇచ్చిన తీర్పుపై తాజాగా సుప్రీంకోర్టు స్టే విధించింది. అయితే హైకోర్టు ఆదేశాలతో జైలు నుంచి విడుదలైన నిందితులను మళ్లీ అరెస్టు చేయాల్సిన అవసరం లేదని అత్యున్నత న్యాయస్థానం గురువారం ఉదయం వెల్లడించింది. మహారాష్ట్ర ప్రభుత్వం చేసిన అప్పీల్పై తమ స్పందన కూడా తెలియజేయాలంటూ నిందితులకు నోటీసులు జారీ చేస్తూ ఆదేశించింది.2006 జులై 11వ తేదీన ముంబయి పశ్చిమ రైల్వేలైన్లోని పలు సబర్బన్ రైళ్లలో ఒక్కసారిగా వరుసగా బాంబు పేలుళ్లు చోటు చేసుకున్నాయి. దీంతో యావత్ దేశమంతా ఉలికిపడింది. ఆ మారణహోమంలో 189 మంది అమాయక పౌరులు ప్రాణాలు విడిచారు. మరో 800 మందికి పైగా గాయాలపాలయ్యారు. అయితే ఆ ఘటనపై సుదీర్ఘ దర్యాప్తు అనంతరం 2015 అక్టోబరులో ప్రత్యేక కోర్టు, 12 మంది నిందితులను దోషులుగా తేల్చింది. రైళ్లలో బాంబు అమర్చారన్న అభియోగాలపై ఐదుగురికి మరణశిక్ష విధించింది. మిగతా ఏడుగురికి జీవితఖైదు విధిస్తూ అప్పట్లో తీర్పు వెలువరించింది.అయితే దోషుల్లో కమాల్ అన్సారీ అనే వ్యక్తి 2021లో కొవిడ్ కారణంగా నాగ్పుర్ జైల్లోనే చనిపోయాడు. ఆ తర్వాత ప్రత్యేక కోర్టు ఇచ్చిన తీర్పుపై దోషులు బాంబే హైకోర్టును కొన్నాళ్ల క్రితం ఆశ్రయించారు. దీనిపై సుదీర్ఘంగా విచారణ జరిపి ఉన్నత న్యాయస్థానం, ఆ 12 మందిని ఇటీవల నిర్దోషులుగా తేల్చింది. వారిపై ఉన్న అభియోగాలను నిర్ధరించడంలో ప్రాసిక్యూషన్ ఘోరంగా విఫలమైందని పేర్కొంది.అదే సమయంలో ఘటనలో ఎలాంటి పేలుడు పదార్థాలు వాడారన్నది నిరూపించలేకపోయారని తెలిపింది. దీంతో వారిని విడుదల చేయాలని ఆదేశాలు జారీ చేసింది. ఆ తర్వాత హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ మహారాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో అప్పీల్ చేసింది. దీనిపై విచారణ జరిపిన జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ కె వినోద్ చంద్రన్, జస్టిస్ ఎన్వీ అంజారియాలతో కూడిన త్రిసభ్య ధర్మాసనం, హైకోర్టు ఇచ్చిన తీర్పుపై తాజాగా స్టే విధించింది.

### ఛత్తీస్గఢ్లో 51 మంది
## మావోయిస్టుల లొంగుబాటు!



చర్ల: ఛత్తీస్గఢ్లో పెద్దఎత్తున మావోయిస్టులు పోలీసుల ఎదుట లొంగిపోయారు. నారాయణపూర్, సుక్మా, బీజాపూర్, కాంకేర్ జిల్లాల్లో కలిపి మొత్తం 51 మంది ఆయుధాలు వీడారు. మావోయిస్టు వ్యతిరేక ఆపరేషన్లు ముమ్మరం చేయడం, ప్రభుత్వ పునరావాస విధానం అమలుతో నక్సల్స్ కార్యకలాపాలు పూర్తిగా తగ్గిపోతున్నట్లు బస్తర్ ఐజీ సుందర్రాజ్ తెలిపారు. 2024 నుంచి ఇప్పటివరకు బీజాపూర్ జిల్లాలో జరిగిన వివిధ ఎన్కౌంటర్లలో 185 మంది మావోయిస్టులు హతమయ్యారని, 803 మంది అరెస్టు కాగా.. 431 మంది లొంగిపోయారన్నారు.బీజాపూర్ జిల్లాలో బస్తర్ ఐజీ సుందర్ రాజ్ ఎదుట 25 మంది లొంగిపోయారు. వీరిపై రూ.1.15 కోట్ల మేర రివార్డు ఉన్నట్టు ఐజీ వెల్లడించారు. ప్రోత్సాహకంగా వారికి రూ.50 వేల చొప్పున చెక్కులు అందజేశారు.కాంకేర్ జిల్లా ఎస్పీ కల్యాణ్ ఎలిసెల ఎదుట 13 మంది లొంగిపోయారు. వీరిలో మిలటరీ కంపెనీ కమాండర్ మంగులు ఉన్నట్లు ఎస్పీ వెల్లడించారు. వీరిపై రూ.62 లక్షల రివార్డు ఉన్నట్లు తెలిపారు. సుక్మా ఎస్పీ కిరణ్ జవాన్ ఎదుట ఐదుగురు లొంగిపోయారు. వీరిపై రూ.6 లక్షల రివార్డు ఉంది. వారిలో కొంతమంది గతంలో పలు విధ్వంసకర ఘటనల్లో పాల్గొన్నట్లు పోలీసులు తెలిపారు.నారాయణపూర్ ఎస్పీ రాబిన్సన్ గుడియా ఎదుట నలుగురు మహిళా మావోయిస్టులు సహా ఎనిమిది మంది లొంగిపోయారు. వీరిలో కమాండర్ కమలేశ్ ఉన్నట్లు ఎస్పీ వెల్లడించారు. వీరందరిపై రూ.33 లక్షల రివార్డు ఉన్నట్లు తెలిపారు.

# భారతీయులను నియమించుకోవద్దు

- టెక్ కంపెనీలకు ట్రంప్ హెచ్చరిక
- అమెరికన్లపై దృష్టిపెట్టాలని సందేశం
- టెక్నాలజీ కంపెనీలు మొత్తం అమెరికా కోసమే పనిచేయాలి
- వాషింగ్టన్ డీసీలో జరిగిన ఏఐ సదస్సులో ట్రంప్ తీవ్ర వ్యాఖ్యలు
- కృత్రిమ మేధకు సంబంధించి మూడు కీలక ఆదేశాల పై సంతకాలు




వాంఇంగ్టన్ : గూగు ల్, మైక్రోసాఫ్ట్ వంటి భారీ టెక్ కంపెనీలు భారతీయులను నియమించుకోవడం ఆపి.. అమెరికన్ల పై దృష్టిపెట్టాలని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ బలమైన సందేశం పంపా రు. ఆయన బుధవారం వాషింగ్టన్ డీసీలో జరిగిన ఏఐ సదస్సు లో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. టెక్ కంపెనీల గ్లోబలిస్ట్ మైండ్సెట్ను ఆయన విమర్శించారు. చాలామంది అమెరికన్లు తమను పట్టించుకోవడం లేదన్న భావనలో ఉన్నట్లు పేర్కొన్నారు. దేశంలో లభించిన స్వేచ్ఛను వాడుకొని చాలా టెక్ కంపెనీలు ఇతర దేశాల్లో పెట్టుబడులు పెడుతున్నాయన్నారు. తన పాలనలో ఆ రోజులు ముగిసిపోతాయని చెప్పారు."మన దేశంలోని చాలా భారీ టెక్ కంపెనీలు చైనాలో కంపెనీలు నిర్మిస్తూ.. భారతీయ ఉద్యోగులను నియమించుకొంటూ.. ఐర్లాండ్ను అడ్డంపెట్టుకొని తక్కువ లాభాలు చూపుతూ స్వేచ్ఛను అనుభవించాయి. ఆ విషయం మీకు తెలుసు. ఇక్కడి ప్రజల అవకాశాలను పట్టించుకోకపోవడం, నిర్లక్ష్యం చేయడం వంటివి చేశారు. ట్రంప్ పాలనలో ఆ రోజులు ముగిసిపోతాయి. ఏఐ రేసులో విజయం సాధించాలంటే సిలికాన్ వ్యాలీలో సరికొత్త దేశభక్తి అవసరం. ఇక్కడ ఉన్న టెక్నాలజీ కంపెనీలు మొత్తం అమెరికా కోసమే. దేశానికే మొదటి ప్రాధాన్యం ఇస్తూ పనిచేయాలి. మీరూ అది చేయాలి. అదే నేను కోరుతున్నాను" అని ట్రంప్ పేర్కొన్నారు. ఈ సదస్సులో ట్రంప్ కృత్రిమ మేధకు సంబంధించి మూడు కీలక ఆదేశాలపై సంతకాలు చేశారు. ఏఐకు ఉన్న ఆటంకాలను తొలగించడం.. అభివృద్ధిని వేగవంతం చేయడం, ఇక ప్రభుత్వ నిధులు పొందుతున్న సంస్థలు తయారుచేసే ఏఐ టూల్స్ రాజకీయంగా తటస్థ వైఖరితో ఉండేలా చూడటం వంటి అంశాలున్నాయి.

# పార్లమెంట్లో 'ఆపరేషన్ సిందూర్పై చర్చకు డేట్ ఫిక్స్

- బీఏసీ సమావేశంలో స్పష్టమైన నిర్ణయం
- ప్రధాని మోదీ విదేశీ పర్యటన నుంచి రాగానే చర్చ
- 29న ఉభయసభల్లో దీనిపై సుదీర్ఘంగా చర్చజరిగే అవకాశం
- లోక్సభలో 16 గంటలు, రాజ్యసభలో 9 గంటల పాటు చర్చ?
- ట్రంప్ వ్యాఆఖ్యలపైనా ప్రభుత్వం సమాధానం ఇచ్చే చాన్స్

డిల్లీ: పార్లమెంట్ వర్షాకాల సమావేశాలను కుదిపేస్తున్న పహల్గాం ఉగ్రదాడి, 'ఆపరేషన్ సిందూర్ ' అంశాలపై చర్చకు గ్రీన్ సిగ్నల్ పడింది. జులై 29న ఉభయసభల్లో దీనిపై సుదీర్ఘంగా చర్చ జరపనున్నట్లు తెలుస్తోంది. లోక్సభలో 16 గంటలు, రాజ్యసభలో 9 గంటల పాటు దీనిపై ఎంపీలు మాట్లాడనున్నట్లు ఆంగ్ల మీడియా కథనాలు వెల్లడించాయి. బుధవారం జరిగిన పార్లమెంట్ బిజినెస్ అడ్వైజరీ కమిటీ (బీఏసీ) సమావేశంలో దీనిపై నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం.ఈ ఏడాది ఏప్రిల్లో జమ్మూకశ్మీర్లోని పహల్గాంలో ఉగ్రదాడి జరిగిన సంగతి తెలిసిందే. దీనికి ప్రతీకారంగా భారత్ 'ఆపరేషన్ సిందూర్ ' చేపట్టింది. పాకిస్థాన్, పీఓకేలోని ఉగ్ర శిబిరాలే లక్ష్యంగా మెరుపుదాడులు చేసింది. అత్యంత కచ్చితత్వంలో కీలక ఉగ్ర స్థావరాలను ధ్వంసం చేసింది. దీనికి ప్రతిగా పాకిస్థాన్ కూడా భారత్ పైకి డ్రోన్లు, క్షిపణలు పంపించింది. దీంతో ఇరుదేశాల మధ్య కొన్ని రోజుల పాటు భీకర ఘర్షణ వాతావరణం నెలకొంది. అనంతరం పాక్ అభ్యర్థన మేరకు భారత్ కాల్పుల విరమణకు అంగీకరించింది. అయితే, ఈ రెండు దేశాల మధ్య యుద్ధాన్ని తానే ముగించానంటూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పదే పదే ప్రకటించుకుంటున్నారు. దీంతో అగ్రరాజ్య ఆరోపణలపై పార్లమెంట్ సమావేశాల్లో చర్చ జరపాలని కాంగ్రెస్ సహా విపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. ట్రంప్ వ్యాఖ్యలు, పహల్గాం దాడి వెనక నిఘా వైఫల్యం వంటి ఆరోపణలపై భారత ప్రధాని నరేంద్ర మోదీ సమాధానం చెప్పాలని పట్టుబడుతున్నాయి. విపక్షాల నిరసనలతో పార్లమెంట్ కార్యకలాపాలకు అంతరాయం కలుగుతోంది. ఈనేపథ్యంలో దీనిపై చర్చకు తాజాగా తేదీని నిర్ణయించారు.ప్రస్తుతం ప్రధాని మోదీ విదేశీ



పర్యటనకు వెళ్లారు. మాల్దీవులు, యూకే పర్యటన ముగించుకొని జులై 26న స్వదేశానికి తిరిగొస్తున్నారు. దీంతో జులై 29న లోక్సభలో జరిగే చర్చలో ప్రధాని పాల్గొనే అవకాశాలున్నట్లు తెలుస్తోంది.

## విజయం తర్వాతే.. సంకీర్ణ ప్రభుత్వంపై నిర్ణయం
### బీజేపీ సీనియర్ నేత తమిళిసై



వేలూరు(చెన్నై): రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల అనంతరం సంకీర్ణ ప్రభుత్వం పై అమిత్ షా, ఎడప్పాడి పళనిస్వామి కలిసి నిర్ణయం తీసుకుంటారని బీజేపీ సీనియర్ నేత తమిళిసై సౌందర్రాజన్ తెలిపారు. స్థానికంగా ఓ ప్రైవేటు కార్యక్రమంలో పాల్గొనేందుకు బుధవారం వచ్చిన తమిళిసై మీడియాతో మాట్లాడుతూ... ప్రభుత్వ నిధులు వెచ్చించి'ఉంగళుడన్ స్టాలిన్' పేరుతో డీఎంకే ఎన్నికల ప్రచారం చేపట్టిందని ఆరోపించారు. నాలుగేళ్లలో చేయని పనులు 45 రోజుల్లో చేస్తున్నట్లు ప్రచార ఆర్భాటంలో తెలుపుతున్నారన్నారు.ఉంగళుడన్ స్టాలిన్ కార్యక్రమంలో అవినీతి జరుగుతోందన్నారు. సర్టిఫికెట్లు ఇచ్చేందుకు ప్రజల నుంచి లంచాలు ఆశిస్తున్నారని ఆరోపించారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గంగై కొండ చోళవందాన్ రావడం గౌరవంగా భావిస్తున్నామన్నారు ప్రధాని పర్యటన బీజేపీ శ్రేణులకు మరింత ఉత్తేజం అందిస్తుందన్నారు. సీమాన్, విజయ్ తదితరులు కూటమిలోకి రావాలని పళనిస్వామి ఆశిస్తున్నారని, బీజేపీ-అన్నాడీఎంకే కూటమిలో ఎలాంటి భేధాభిప్రాయాలు లేవన్నారు.రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి తప్పకుండా విజయం సాధిస్తుందని ఆమె తెలిపారు. డీఎంకే కూటమిలో తిరుమావళవన్, కార్తీ చిదంబరం, సెల్వపెరుందగై, కమ్యూనిస్ట్ నేతలు తమకు ఎన్ని సీట్లు ఇస్తారు అని బెదిరిస్తున్నారన్నారు. గ్రూప్-4 పరీక్షల్లో అవతవకలు జరిగాయని అన్నాడీఎంకేలాగే బీజేపీ కూడా అభిప్రాయ పడుతుందన్నారు. ఉప రాష్ట్రపతి రాజీనామాపై అభిప్రాయం తెలియజేయడం లేదని, రాష్ట్రానికి చెందిన వారు ఉప రాష్ట్రపతిగా రావాలని కోరుకుంటున్న తరుణంలో, ఈ రేసులో తాను లేనని తమిళిసై తెలిపారు.

## ఉపరాష్ట్రపతి అధికారిక నివాసానికి సీల్ వాస్తవం కాదు

న్యూఢిల్లీః జగదీప్ ధన?డ్ ఉపరాష్ట్రపతి పదవికి రాజీనామా చేసిన విషయం తెలిసిందే.. ఆరోగ్య కారణాల దృష్ట్యా వైద్యుల సూచనల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నానని తన రాజీనామా లేఖలో ధన?డ్ పేర్కొన్నారు. అయితే.. ధన?డ్ తన రాజీనామా లేఖను రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు పంపించగా.. వెంటనే ఆమోదించారు. అయితే.. జగదీప్ ధన?డ్ ఉప రాష్ట్రపతి పదవికి రాజీనామా చేసిన తర్వాత.. సోషల్ మీడియాలో అనేక ఊహగానాలు, అసత్య ప్రచారాలు మొదలయ్యాయి.. ఈ వాదనలలో ఇదొకటి.. ఉపరాష్ట్రపతి అధికారిక నివాసాన్ని సీలు చేశారని, రాజీనామ వెంటనే మాజీ ఉపరాష్ట్రపతిని వెంటనే తన నివాసాన్ని ఖాళీ చేయమని కోరారని సోషల్ మీడియాలో జోరుగా ప్రచారం జరుగుతోంది. వాస్తవానికి ఈ వాదన నిజం కాదు. ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో ఫ్యాక్ట్ చెక్ ఈ వాదనను పూర్తి నకిలీదిగా పేర్కొనడంతోపాటు.. అసత్య ప్రచారంగా స్పష్టంచేసింది. తప్పుడు సమాచారాన్ని పట్టించుకోవద్దని ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో తెలిపింది. ఏదైనా వార్తను షేర్ చేసే ముందు దానిని ఎల్లప్పుడూ జగదీప్ ధన?డ్ ఈ వారం చివరి నాటికి తన ప్రభుత్వ నివాసాన్ని ఖాళీ చేయనున్నారు. ఆరోగ్య కారణాలతో ఆయన సోమవారం దానిపై అనేక ఊహాగానాలు వినిపిస్తున్నాయి.

# మళ్లీ నడక నేర్చుకుంటున్న శుభాంశు శుక్లా



న్యూఢిల్లీ : ఇంటర్నేషనల్ స్పేస్ సెంటర్ లో 18 రోజు లు గడిపి చరిత్ర సృష్టించిన.. భారత వ్యోమగామి శు భాంశు శుక్లా నడక నేర్చుకుంటున్నారు. అవును ఆయన ఇప్పుడు మళ్లీ నడక ప్రాక్టీస్ చేస్తున్నారు. 18 రోజుల పాటు జీరో గ్రావిటీలో ఉండటంతో.. ఆయన శరీరంలో చాలా మార్పులు చోటు చేసుకున్నాయి. సాధారణంగా నడవటానికి కూడా ఇబ్బంది పడే పరిస్థితి లో ఉన్నారు. దీంతో ఆయన వైద్యుల పర్యవేక్షణలో నడక ప్రాక్టీస్ చేస్తున్నారు. భూ వాతావరణానికి అలవాటు పడే విధంగా చర్యలు తీసుకుంటున్నారు. ప్రస్తుతం క్వారంటైన్ లో ఉన్న శు భాంశు ఆరోగ్యానికి సంబంధించిన వీడియోలను ఇన్స్టాగ్రామ్లో పోస్ట్ చేశారు. తన ఆరోగ్యం గురించి మెసేజ్లు చేసిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. భూ వాతావరణ పరిస్థితులకు తన శరీరం వేగంగా స్పందిస్తున్న తీరు.. ఆశ్చర్యానికి గురిచేస్తుందని ఈ సందర్భంగా ఆయన అన్నారు.జీరో గ్రావిటీలో గడిపిన అనుభవం:జూన్ 25న ప్రారంభమైన యాక్సియం-4 మిషన్ లో భాగంగా, శుభాన్షుతో పాటు మరో ముగ్గురు వ్యోమగాములు కు వెళ్లారు. ఈ మిషన్లో ఆయన 60 రకాల శాస్త్రీయ పరిశోధనలు చేపట్టారు. అంతరిక్ష కేంద్రంలో త్రివర్ణ పతకాన్ని ఎగరేసి భారత గర్వాన్ని ప్రపంచానికి చాటిచెప్పారు. అంతేకాకుండా అంతరిక్షంలో హెయిర్ కట్ చేయించుకున్న తొలి భారతీయుడిగా.. మరో అరుదైన ఘనతను కూడా సాధించారు.భూమిపైకి సేఫ్ రిటర్న్:మిషన్ ముగిసిన తర్వాత, శుభాన్షు శుక్లా, వారి బృందం క్యాలిఫోర్నియా పసిఫిక్ తీరంలో సురక్షితంగా ల్యాండ్ అయ్యారు. డ్రాగన్ క్యాప్స్యూల్ నుండి బయటకు వచ్చి, నవ్వుతూ అభివాదం చేశారు. అక్కడి నుంచే భూ వాతావరణానికి మళ్లీ అలవాటు పడే ప్రాసెస్ ప్రారంభమైంది. శరీరం మళ్లీ గమనాన్ని తేలికగా అంగీకరించదు, ముఖ్యంగా గుండె పనితీరు, నరాలు, కండరాలు, బోన్ డెన్సిటీ పునఃసాధనకు సమయం పడుతుంది.నడక ప్రాక్టీస్ - ఒక కొత్త మిషన్:అంతరిక్ష మిషన్ ముగిసిన తర్వాత.. ఆయన వైద్యుల పర్యవేక్షణలో నడక సాధన చేస్తున్నారు. నడకలో తేలికగా కనిపించే ప్రతి అడుగు వెనుక శ్రమ, పట్టుదల, శరీరానికి తిరిగి శక్తిని ఇచ్చే ప్రయత్నం చేస్తున్నారు. క్వారంటైన్లో ఉన్న శుభాన్షు తన ఆరోగ్య పరిస్థితిని సంబంధించిన.. వీడియోలను సోషల్ మీడియాలో షేర్ చేస్తూ, అభిమానులకు ధన్యవాదాలు తెలిపారు. తన శరీరం భూ వాతావరణానికి వేగంగా స్పందిస్తున్న తీరు.. తనకే ఆశ్చర్యంగా ఉందని పేర్కొన్నారు.

ఇండియా కోసం ప్రౌడ్ మూమెంట్:ప్రపంచ వ్యాప్తంగా భారత ప్రతిష్టను పెంచిన శుక్లా, ఐఎ ఎస్కు వెళ్లిన తొలి భారతీయుడిగా చరిత్రలో నిలిచారు. రీసెర్చ్ తో పాటు భారత జెండాను అంతరిక్షంలో ఎగరవేసి.. 140 కోట్ల ప్రజలకు గర్వకారణంగా మారారు.ఈ యాత్ర ఒక్క శుభాన్షుకే కాదు, భారత అంతరిక్ష పరిశోధన రంగానికి ఒక మైలురాయి. భవిష్యత్తులో మరిన్ని భారత వ్యోమగాములు.. అంతరిక్షం వైపు ప్రయాణం చేసే దిశగా.. ఇది మార్గనిర్దేశకంగా నిలిచే అవకాశం ఉంది.

### కంబోడియాలో105మంది
## భారతీయులు అరెస్టు



న్యూఢిల్లీ : సైబర్ నేరగాళ్లు, ఆన్లైన్ మోసగాళ్లను పట్టుకునేందుకు కంబోడియాలో పెద్దఎత్తున సోదాలు నిర్వహించారు. దేశవ్యాప్తంగా 15 రోజుల పాటు 138 ప్రాంతాల్లో జరిగిన ఈ దాడుల్లో పలు దేశాలకు చెందిన 3 వేల మందికి పైగా వ్యక్తులను అరెస్టు చేశారు. వీరిలో 105 మంది భారతీయులు ఉన్నట్లు తెలిసింది. అరెస్టయిన వారిని భారత్కు రప్పించేందుకు కంబోడియా అధికారులతో భారత ప్రభుత్వం చర్చలు జరుపుతోంది.గత నెల కంబోడియా, భారత్ల మధ్య ఉన్నతస్థాయి సమావేశం జరిగింది. భారత్ సహా పలు దేశాలకు చెందిన వ్యక్తులు కంబోడియా కేంద్రంగా సైబర్ మోసాలకు పాల్పడుతున్నారని న్యూదిల్లీ వివరించింది. ఇందుకు సంబంధించి కొంత కీలక సమాచారాన్ని కూడా ఆ దేశ అధికారులతో పంచుకున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో కంబోడియా అధికారులు తాజాగా సోదాలు జరిపినట్లు తెలుస్తోంది. ఈ తనిఖీల్లో సైబర్ నేరాలకు పాల్పడుతున్న మొత్తం 20 దేశాలకు చెందిన 3,075 మందిని స్థానిక అధికారులు అరెస్టు చేశారు. వీరిలో భారత్తో పాటు చైనా, వియత్నాం, ఇండోనేషియా, బంగ్లాదేశ్, పాకిస్థాన్ తదితర దేశాలకు చెందిన వారున్నారు. అత్యధికంగా 1028 మంది చైనా పౌరులను అదుపులోకి తీసుకున్నారు. నిందితుల నుంచి కంప్యూటర్లు, ల్యాప్టాప్లు, మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. వీరి వద్ద భారత్, చైనా పోలీసుల నకిలీ యూనిఫామ్లు, ఆయుధాలు, ఇతర నార్కోటిక్స్ ఉన్నట్లు గుర్తించారు.అరెస్టయిన భారతీయులను స్వదేశానికి రప్పించే ప్రక్రియ ప్రారంభించినట్లు కేంద్ర ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. భారత్కు వ్యతిరేకంగా సైబర్ నేరాలకు పాల్పడేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కేంద్రం హెచ్చరించింది. కంబోడియాలో ఉద్యోగాల పేరుతో యువకులను పిలిపించి.. అక్కడ వారితో సైబర్ నేరాలు చేయిస్తున్న ఘటనలు ఆ మధ్య వెలుగు చూసిన విషయం తెలిసిందే. అలా చిక్కుకుపోయిన యువకులను రక్షించేందుకు కూడా కేంద్రం ప్రయత్నాలు చేస్తోంది.

## ధనఖడ్కు వీడ్కోలు పలుకుదామన్న కాంగ్రెస్
### మౌనాన్ని ఆశ్రయించిన కేంద్రం



న్యూఢిల్లీ : ఉప రాష్ట్రపతి పదవికి జగదీప్ ధన?డ్ రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. ఈసందర్భంగా ఆయనకు వీడ్కోలు పలకాలని కాంగ్రెస్ కోరగా, కేంద్రం స్పందించలేదని తెలుస్తోంది.గురువారం రాజ్యసభలో ఏడుగురు సభ్యులకు వీడ్కోలు కార్యక్రమం ఉంది. ఈనేపథ్యంలో బిజినెస్ అడ్వైజరీ కమిటీ (బీఏసీ)లో కాంగ్రెస్ సీనియర్ నేత జై రాం రమేశ్ ధన?ఢ్కు కూడా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించాలని డిమాండ్ చేశారు. అయితే, కేంద్రం దీనిపై స్పందించలేదు. కేంద్ర మంత్రులు కిరణ్ రిజిజు, జేపీ నడ్డా కూడా ఈ విషయంపై ఏం మాట్లాడలేదని అధికార వర్గాలు తెలిపాయి. కాగా.. జైరాం రమేశ్ డిమాండ్కు మిగిలిన ప్రతిపక్ష నేతల నుంచి కూడా ఎలాంటి మద్దతు లభించలేదని వెల్లడించారు. ధన?డ్ రాజీనామాపై ప్రతిపక్షాలు అనుమానాలు వ్యక్తంచేస్తున్న నేపథ్యంలో వీడ్కోలు కార్యక్రమంపై కేంద్రం స్పందించకపోవడం మరిన్ని ప్రశ్నలకు తావిస్తోంది.ఇక, సోమవారం ఉప రాష్ట్రపతి ధన?ఢ్ తన పదవికి రాజీనామా చేస్తున్నట్లు అనూహ్యంగా ప్రకటించారు.



## ఆగస్టు 2, 3న విజ్ఞాన్స్ యూనివర్సిటీ స్నాతకోత్సవాలు

### ముఖ్యఅతిథిగా హాజరుకానున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ సయ్యద్ అబ్దుల్ నజీర్

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : ఆగస్టు 2వ తేదీ శనివారం విజ్ఞాన్స్ యూనివర్సిటీ 13వ స్నాతకోత్సవం, ఆగస్టు 3వ తేదీ ఆదివారం విజ్ఞాన్స్ యూనివర్సిటీ ఆన్లైన్ ఎడ్యుకేషన్ 3వ ,పాలిటెక్నిక్ ఎడ్యుకేషన్ మొదటి స్నాతకోత్సవాలను కలిపి సంయుక్తంగా నిర్వహిస్తున్నట్లు విశ్వవిద్యాలయ వైస్ చాన్సలర్ కల్నల్, ప్రొఫెసర్ పి.నాగభూషణ్ గురువారం తెలిపారు. చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ పి.నాగభూషణ్ మాట్లాడుతూ ఆగస్టు 2న జరిగే 13వ స్నాతకోత్సవానికి ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ సయ్యద్ అబ్దుల్ నజీర్ , గౌరవ అతిథులుగా హైదరాబాద్లోని బల్క్ గ్రూప్ ఫౌండర్ చింతలపాటి శ్రీనివాసరాజు, హైదరాబాద్లోని జెన్ టెక్నాలజీస్ మేనేజింగ్ డైరెక్టర్ అశోక్ అట్లూరి, మ్యాజిక్ గురు, ఇండియన్ ఫ్లైట్ సింగర్ కంపోజర్, లిటిల్ మ్యాజిషియన్స్ అకాడమీ ఫౌండర్ డాక్టర్ కొమండూరి రామాచారి హాజరవుతున్నారని పేర్కొన్నారు. ఆగస్టు 3న జరిగే ఆన్లైన్ ఎడ్యుకేషన్ 3వ, పాలిటెక్నిక్ ఎడ్యుకేషన్ మొదటి స్నాతకోత్సవానికి ముఖ్య అతిథిగా ఐబిఎం రాయపూర్ మాజీ డైరెక్టర్ డాక్టర్ రామ్ కుమార్ కాకాని, అతిథిగా విజయవాడలోని ఆర్ఆర్ స్పోర్ట్స్ ఫౌండర్ గల్లా రాధా రాణి హాజరవుతున్నారని తెలియజేశారు. 3200 మందికి పైగా డిగ్రీలు అందజేత ఆగస్టు 2న జరిగే 13వ స్నాతకోత్సవం సందర్భంగా తమ యూనివర్సిటీ 2000 మందికి పైగా విద్యార్థులకు డిగ్రీలు ప్రదానం చేయనుందని వైస్ చాన్సలర్ తెలిపారు. వీటితో పాటు బెస్ట్ అవుట్ గోయింగ్ స్టూడెంట్ మెడల్, ఎండోమెంట్ అవార్డులు, బహుముఖ ప్రతిభ కనబరిచిన విద్యార్థికి ఛైర్మన్ బంగారు పతకం, బెస్ట్ ఎన్ఎస్ఎస్, ఎన్సీసీ, సోషల్ ఎంగేజ్మెంట్ అవార్డు, బెస్ట్ లీడర్ మెడల్స్ ఉంటాయన్నారు. వివిధ విభాగాలలో అద్భుత ప్రతిభ చూపిన విద్యార్థులకు కూడా ప్రత్యేక బహుమతులు ఇస్తున్నట్లు తెలిపారు. ఆగస్టు 3న జరిగే ఆన్లైన్ ఎడ్యుకేషన్ 3వ, పాలిటెక్నిక్ ఎడ్యుకేషన్ మొదటి స్నాతకోత్సవం సందర్భంగా తమ యూనివర్సిటీ 1200 మందికి పైగా విద్యార్థులకు డిగ్రీలు ప్రదానం చేయనుందని వైస్ చాన్సలర్ తెలిపారు.

# రూ.80 వేల కోట్ల పెట్టుబడుల ప్రతిపాదనలకు ఆమోదం

- 1.50 లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు ● పెట్టుబడిదారులకు గమ్యస్థానంగా ఏపీ
- కూటమి లక్ష్యాల సాధనకు అనుకూలంగా క్యాబినెట్ నిర్ణయాలు ● మెగా ప్రాజెక్టులకు అనుకూలంగా ప్రోత్సాహకాలు
- మంత్రి వర్గ సమావేశం వివరాలను వెల్లడించిన మంత్రి పార్థసారథి



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : పెట్టుబడులకు ఏపీ గమ్యస్థానంగా నిలిచేందుకు అనువుగా గురువారం నాటి మంత్రి వర్గ సమావేశం నిర్ణయాలు తీసుకున్నది. ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలు, కూటమి లక్ష్యాల సాధనకు అనుకూలంగా క్యాబినెట్ సమావేశంలో నిర్ణయాలు తీసుకున్నారు. ఒక సమావేశంలోనే ఏపీకి రూ.80 వేల కోట్ల పెట్టుబడులు రాబడునికి, తద్వారా 1.50 లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి అనువుగా నిర్ణయాలు తీసుకుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఏపీలో వివిధ పథకాల అమలు, అమరావతి నిర్మాణం, పోలవరం ప్రాజెక్టు వంటి ముఖ్య పథకాలపై స్పష్టమైన వివరాలను అందించారు. అలాగే మంత్రి వర్గ సమావేశానికి ముందు ఇటీవల ఇద్దరు మంత్రులు చేసిన వ్యాఖ్యలు, ఒక శాసన సభ్యుని వైఖరి పట్ల అంతర్గతంగా చర్చ జరిగింది. పార్టీ ప్రతిష్ట ఇనుమడించే విధంగా మంత్రులు, సీనియర్లు వ్యవహరించాలని, మీడియా ముందు ఎంతో సంయమనంతో వ్యవహరించాలని సీఎం సూచించారు. మంత్రి వర్గ సమావేశ వివరాలను మంత్రి సారథి మీడియాకు వివరించారు. వివరాలు ఇవి. సమావేశం ప్రారంభానికి ముందు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నటించిన సినిమా హరిహర వీరమల్లు విజయవంతం అయిన సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు, ఇతర మంత్రులు అభినందించారు.

**ఆమోదించిన అంశాలు శాఖల వారీగా ...** 1.ఐ.టి.ఇ. సి. శాఖ:ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రానిక్స్ కాంపొనెంట్స్ మాన్యుఫ్యాక్చరింగ్ పాలసీ 4.0 ఐ.టి.ఇ, సి. శాఖఆమోదం కొరకు చేసిన ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది.ఈ విధానం వ్యాపార వేగాన్ని పెంచడంతో పాటు దేశీయ మరియు ప్రపంచ స్థాయిలో పెద్ద ఎత్తున పెట్టుబడులను ఎలక్ట్రానిక్స్ భాగాల పర్యావరణ వ్యవస్థని ఉత్తేజపరచనుంది. ఆంధ్రప్రదేశ్లో పెట్టుబడి పెట్టే ఎలక్ట్రానిక్ భాగాల తయారీ కంపెనీలు ముందస్తు ప్రోత్సాహకాలు, మ్యాచింగ్ ప్రోత్సాహకాలు, మద్యంతర మద్దతు చర్యలు మరియు ప్రత్యేక క్లస్టర్లలో ప్లగ్-అండ్-ప్లే తయారీ సౌకర్యాలను పొందవచ్చు. మెగా ప్రాజెక్టులకు అనుకూలంగా ప్రోత్సాహకాలు మరియు రాయితీలను కూడా కంపెనీలు పొందవచ్చు. తిరుపతి సమీపంలోని శ్రీ సిటీ, కర్నూలు సమీపంలోని ఓర్వకల్, కొప్పర్తి మరియు హిందూపూర్ వంటి ప్రాంతాల్లో గణనీయంగా ఉద్యోగ కల్పనకు అవకాశం ఏర్పడ నుంది. 2.ఐ.టి.ఇ సి. శాఖ: విశాఖపట్నం జిల్లా మధురావాడ లో ఫీనమ్ పీపుల్ ప్రైవేట్ లిమిటెడ్కు 0.45 ఎకరాలు భూమిని కేటాయించడానికి మరియు రూ.207.5 కోట్ల పెట్టుబడితో 2500 ఉద్యోగాలు కల్పించే ప్రాజెక్ట్కు ప్రోత్సాహకాలు అందించడానికి రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది. రెండు సంవత్సరాలలో 1250 ఉద్యోగాలు, తరువాతి రెండు సంవత్సరాలలో 1250 ఉద్యోగాలు సృష్టించాలని షరతు విధించబడింది. 3.ఐ.టి.ఇ. సి శాఖ రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు సిపార్సు మేరకు విశాఖపట్నం జిల్లా మధురవాడ ఐటీ హిల్ నం.3 పై 3.6 ఎకరాల భూమిని ఎకరం రూ.1 కోటి చొప్పున మరియు పరదేసీపాలెం వద్ద 50 ఎకరాలను రూ.50 లక్షల చొప్పున సిఫీ ఇన్ఫినిట్ స్పేసెస్ లిమిటెడ్కు రూ.16,466 కోట్ల పెట్టుబడులను మరియు 600 ఉద్యోగాలను కల్పించేందుకు ఐ.టి.ఇ. అండ్ సి శాఖ చేసిన ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెల్పింది.ఈ వ్యూహాత్మక అభివృద్ధి విశాఖపట్నంను కీలక డేటా హబ్గా స్థాపించి, టెక్నాలజీ ఆధారిత సంస్థలను ఆకర్షించి రాష్ట్ర సామర్థ్యాలను క్లౌడ్ కంప్యూటింగ్, డేటా స్టోరేజ్, డిజిటల్ సేవలలో మెరుగుపరుస్తుంది. 4.ఐ.టి.ఇ. సి శాఖ విశాఖపట్నం జిల్లా విశాఖపట్నం గ్రామీణ మండలం మధురవాడ ఐటి హిల్ నెం. 4 పై సబ్సిడీ రేటుతో మెస్సర్స్ సత్వ డెవలపర్స్ ప్రైవేట్ లిమిటెడ్కు కేటాయించడానికి, రూ.1,500 కోట్ల ప్రతిపాదిత పెట్టుబడికి ప్రోత్సాహకాలను అందించి తద్వారా 25,000 ఉద్యోగాల కల్పనకై ఐ.టి.ఇ. అండ్ సి శాఖ చేసిన ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెల్పింది. 5.ఐ.టి.ఇ. సి శాఖ విశాఖపట్నం జిల్లా విశాఖపట్నం గ్రామీణ మండలం మధురవాడ ఐటి హిల్ నెం. 3 పై ప్లాట్ నంబర్ 6 వద్ద 2.5 ఎకరాల భూమిని మరియు హిల్ నంబర్ 4 పై ఏ ఎన్ ఎస్ ఆర్ గ్లోబల్ కార్పొరేషన్ ప్రైవేట్ లిమిటెడ్కు రూ.1,000 కోట్ల ప్రతిపాదిత పెట్టుబడికి ప్రోత్సాహకాలను విస్తరించి తద్వారా 10,000 ఉద్యోగాల కల్పనకై ఐ.టి.ఇ. అండ్ సి శాఖ చేసిన ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెల్పింది. 6.ఐ.టి.ఇ. సి శాఖ విశాఖపట్నం జిల్లా విశాఖపట్నం గ్రామీణ మండలం యెండాడ గ్రామంలో బివిఎం ఎనర్జీ అండ్ రెసిడెన్సీ ప్రైవేట్ లిమిటెడ్కు కేటాయించడానికి రూ.1250 కోట్ల ప్రతిపాదిత పెట్టుబడి ద్వారా 15,000 ఉద్యోగాల కల్పనకై ఐ.టి.ఇ. అండ్ సి శాఖ చేసిన ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెల్పింది. 7.పురపాలక మరియు పట్టణాభివృద్ధి శాఖ:ఆంధ్రప్రదేశ్ అనధికృత లేఅవుట్లు మరియు ప్లాట్లు నియంత్రణ నిబంధనలు, సవరణలను చేసేందుకు పురపాలక మరియు పట్టణాభివృద్ధి శాఖచేసిన ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది. 8.పురపాలక మరియు పట్టణాభివృద్ధి శాఖ: విశాఖపట్నం మెట్రోపాలిటన్ రీజియన్ డెవలప్మెంట్ అథారిటీ మెట్రోపాలిటన్ కమిషనర్కు అనకాపల్లి జిల్లా చెర్లోపల్లికందం గ్రామంలో 2007 సంవత్సరంలో ప్రారంభించిన ల్యాండ్ పూలింగ్ ప్రక్రియను కొనసాగించడానికి అనుమతి ఇచ్చే ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది. 9.పురపాలక మరియు పట్టణాభివృద్ధి శాఖ:విశాఖపట్నం, విజయనగరంఅనకాపల్లి జిల్లాలలో, విశాఖపట్నం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ల్యాండ్ పూలింగ్ పథకం భూ సేకరణ చేపట్టడానికి అనుమతి ఇచ్చే ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది.

10.పురపాలక మరియు పట్టణాభివృద్ధి శాఖ:ఆసియన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్మెంట్ బ్యాంక్ నిధులతో ఆంధ్ర ప్రదేశ్ అర్బన్ వాటర్ సప్లై అండ్ సెప్టేజ్ మేనేజ్మెంట్ ఇంప్రూవ్మెంట్ ప్రాజెక్ట్ కింద ఇప్పటికే ఉన్న 20 ప్యాకేజీల నిర్మాణ పనులు పూర్తి చేయడానికై టెక్నికల్ కమిటీ తన చివరి నివేదికలో చేసిన సిఫార్సులను ఆమోదించడానికి మరియు మిగిలిన పనుల కోసం టెండర్లను ఆహ్వానించడానికి చేసిన ప్రతిపాదనలకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది. 11.పురపాలక మరియు పట్టణాభివృద్ధి శాఖ:నెగోషియేటెడ్ సెటిల్మెంట్ పాలసీలోని సవరణను ఆమోదించే ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది. 12.పురపాలక మరియు పట్టణాభివృద్ధి శాఖ:స్మార్ట్ టౌన్ షిప్స్ లోని ఎంఐజీ లేఅవుట్లకు సంబంధించి స్టేట్ లెవల్ కమిటీ చేసిన సిఫార్సులలో నిర్దిష్ట మార్పులను ఆమోదించేందుకు చేసిన ప్రతిపాదనలకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది. 13.పరిశ్రమలు వాణిజ్య శాఖ (గనులవిభాగం):బాండ్ హోల్డర్లకు బాండ్లను కేటాయించడం మరియు వివిధ లావాదేవీలకు సంబంధించిన పత్రాలను అమలు చేయడం వంటి కీలక కార్యకలాపాలను ధృవీకరించే ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది. 14.పరిశ్రమలు వాణిజ్య శాఖ (ఫాక్టరీవిభాగం): శ్రీజా మహిళ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ పెట్టుబడి ప్రతిపాదనకు సంబంధించి 17.07.2025న జరిగిన సమావేశ సిఫార్సులను ఆమోదించే ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది. 15.పరిశ్రమలు వాణిజ్య శాఖ:రాష్ట్రంలో ప్రాజెక్టుల ప్రారంభాన్ని వేగవంతం చేయడానికి జెఎస్ డబ్ల్యు, ఏపీ స్టీల్ లిమిటెడ్ పెట్టుబడి ప్రతిపాదనకు సంబంధించి సమావేశ సిఫార్సులను ఆమోదించే ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది. 16.పరిశ్రమలు వాణిజ్య శాఖ:ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో ప్రాజెక్టుల ప్రారంభాన్ని వేగవంతం చేయడానికి . గ్రీన్లామ్ లిమిటెడ్, ఆక్సెలెంట్ ఫార్మా సైన్స్ ప్రైవేట్ లిమిటెడ్, అగస్త్య ఎనర్జీ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్,. రీన్యూ ఫోటోవోల్టాయిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ పెట్టుబడి ప్రతిపాదనలకు సంబంధించి సమావేశ సిఫార్సులను ఆమోదించే ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది. 17.పరిశ్రమలు వాణిజ్య శాఖ:రాష్ట్రంలో ప్రాజెక్టుల ప్రారంభాన్ని వేగవంతం చేయడానికి. లారస్ ల్యాబ్స్ లిమిటెడ్ మరియు. ఏస్ ఇంటర్నేషనల్ పెట్టుబడి ప్రతిపాదనలకు సంబంధించి సమావేశ సిఫార్సులను ఆమోదించే ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది. 18.ఇంధన శాఖ:విజయనగరం జిల్లావంగార మండలం, అరసాడ గ్రామంలో గ్రూప్ ద్వారా కంప్రెస్డ్ బయోగ్యాస్ ప్లాంట్ ఏర్పాటుకై చేసిన అభ్యర్థనకు సంబంధించి ఇంధన శాఖ చేసిన ప్రతిపాదనలకు ఆమోదించే ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది. 19.ఇంధన శాఖ:విజయవాడకు రాష్ట్ర యుటిలిటీల వినియోగానికి అధికారం ఇచ్చేందుకు ఇంధన శాఖ చేసిన ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది. 20.ఇంధన శాఖ:అంతర్రాష్ట్ర సరిహద్దు వివాదాలచే ప్రభావితమైన కురుకుట్టి ,కర్రివలస కేటాయింపును రద్దు చేయడానికి గుజరాత్కు చెందిన అదానీ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ అభ్యర్థనను ఆమోదించే ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది. 21.ఇంధన శాఖ:నంద్యాల్ జిల్లాలోని అవుకులో ఆర్ వి ఆర్ ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా పంప్డ్ స్టోరేజ్ పవర్ ప్రాజెక్ట్ ను ఆ సంస్థకు కేటాయించేందుకై చేసిన అభ్యర్థనను ఆమోదించే ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది. 22.ఇంధన శాఖ:శ్రీకాకుళం జిల్లా సంతవురిటీ గ్రామం, జి.సిగడం మండలంలో పీవిఎస్ రామ్మోహన్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా కంప్రెస్డ్ బయోగ్యాస్2ప్లాంట్లను ఏర్పాటు చేసేందుకై చేసిన అభ్యర్థనను ఆమోదించే ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది. 23.ఇంధన శాఖ:కర్నూల్ మరియు నంద్యాల్ జిల్లాలలోని డోన్ పశ్చిమ ప్రాంతంలో విండ్ పవర్ కెపాసిటీలను కేటాయించడం కోసం సవరించిన ప్రభుత్వ ఆదేశాలను సవరించి అనుమతినివ్వాలని రీన్యూ వ్యోమన్ పవర్ ప్రైవేట్ లిమిటెడ్ అభ్యర్థనను ఆమోదించే ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది. 24.ఇంధన శాఖ:కర్నూల్ మరియు నంద్యాల్ జిల్లాలలోని డోన్ పశ్చిమ ప్రాంతంలో విండ్ పవర్ ప్రాజెక్ట్ కేటాయింపుకు రీన్యూ విక్రమ్ శక్తి ప్రైవేట్ లిమిటెడ్ అభ్యర్థనను ఆమోదించే ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది. 25.ఇంధన శాఖ:కర్నూల్ జిల్లా గుండు తండ వద్ద గతంలో అనుమతించబడిన శ్రీజా ఇన్ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్కుకేటాయించిన విండ్ పవర్ కెపాసిటీని ప్రాజెక్టు అమలులో ఆలస్యం కారణంగా అనుమతి రద్దు చేయడానికి చేసిన ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది. 26.ఇంధన శాఖ:ఆంధ్రప్రదేశ్ సెంట్రల్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కార్పొరేషన్ లిమిటెడ్ కొత్త షేర్హోల్డర్గా చేసి, 2044-2045 వరకు అప్పుల కాలపరిమితిలో రూ.1724 కోట్ల మొత్తానికి పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ రివాల్వింగ్ ప్రభుత్వ గ్యారెంటీని అందించడానికి మేనేజ్మెంట్లో మార్పులు/పునర్నిర్మాణానికి చేసిన ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది. 27.ఇంధన శాఖ:అనంతపురం జిల్లాలో. ఆరో ఇన్ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్ సింగనమల కెపాసిటీ ప్రాజెక్ట్ రద్దుకై చేసిన ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది. 28.ఇంధన శాఖ:కాదప జిల్లా జమ్మలమాడుగు మండలంలోని శ్రీ సత్య సాయి జిల్లా ముదిగుబ్బ మండలం బదులుగా సున్నపురల్లపల్లె మరియు ఇతర గ్రామాలలో సోలార్ పవర్ ప్రాజెక్ట్ ఏర్పాటుకు .ఎనర్జీ లిమిటెడ్ అభ్యర్థనను ఆమోదించే ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది.ప్రభుత్వంచే మంజూరు చేయబడిన పవర్ ప్రాజెక్ట్ లో నుండి సోలార్ పవర్ ప్రాజెక్ట్ఏర్పాటును కడప జిల్లా జమ్మలమడుగు మండలంలోని శ్రీ సత్య సాయి జిల్లా ముదిగుబ్బ మండలం బదులుగా సున్నపురాళ్ళపల్లె మరియు ఇతర గ్రామాలలో ఏర్పాటుకు నియో ఎనర్జీ లిమిటెడ్ అభ్యర్థనను ఆమోదించే ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది. 29.ఇంధన శాఖ:అమరావతిలో గ్రీన్ హైడ్రోజెన్ వ్యాలీ డిక్లరేషన్ కై చేసిన ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది. 30.జల వనరుల శాఖ: విశాఖపట్నం జిల్లా గోలుగొండ మండలంలో మాక్స్ ఇన్ఫ్రా లిమిటెడ్కు "తాండవ రిజర్వాయర్ ప్రాజెక్ట్లో కాలువ వ్యవస్థ మెరుగుదల మరియు ఆధునీకరణ" పనుల కాంట్రాక్ట్ ముందస్తు ముగింపుకై చేసిన ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది. 31.జల వనరుల శాఖ:కడప జిల్లాలో రూ.291.00 లక్షలకు "గండికోట లిఫ్ట్ ఇర్రిగేషన్ స్కీమ్ అంచనాకు పరిపాలనా ఆమోదం మరియు రూ.291.00 లక్షలకు నామినేషన్ ఆధారంగా . మేఘా ఇంజనీరింగ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్, హైదరాబాద్కు పని అప్పగించేందుకై చేసిన ధృవీకరణ ప్రతిపాదనలకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది. 32.జల వనరుల శాఖ:నంద్యాల్ జిల్లా, పాణ్యం మండలం, గోరకల్లు గ్రామంలోని గోరకల్లు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్కింద "శ్రీ నరసింహరాయ సాగర్ ప్రాజెక్ట్ (గోరకల్లు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్) రక్షణ పనులు" ఫేజ్ కోసం రూ.53.00 కోట్లకు పరిపాలనా ఆమోదానికై చేసిన ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది. 33.వ్యవసాయ సహకార శాఖ:పొగాకు సేకరణ, రైతు షెడ్యూలింగ్, పరిమాణ పరిమితులు, కేంద్ర విస్తరణ మరియు లాజిస్టిక్స్ కు సంబంధించిన సవరించిన కార్యాచరణ మార్గదర్శకాలను ఆమోదించే ప్రతిపాదనలకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది.-. ప్రతి రైతుకు 20 క్వింటల్స్ పరిమితిగా నిర్ణయించడం.-14.07.2025 నుండి 1 క్వింటల్ నుండి 20 క్వింటల్స్ వరకు ఉన్న రైతులను అత్యల్పం నుండి అత్యధికం క్రమంలో షెడ్యూల్ చేయడం, ప్రస్తుతం అనుసరిస్తున్న ఫస్ట్ కమ్ ఫస్ట్ సర్వ్ పద్ధతికి బదులుగా చేస్తుంది.12-07-2025 వరకు ఇప్పటికే షెడ్యూల్ చేయబడిన వారిని కొనసాగిస్తుంది.20 క్వింటల్స్ కంటే ఎక్కువ ఉన్న రైతులను కూడా 20 క్వింటల్స్కు పరిమితం చేసే విధంగా షెడ్యూల్ చేయడం. సేకరణ కేంద్రాలను ప్రారంభిస్తుంది.- ప్రస్తుత సేకరణ కేంద్రాల సామర్థ్యానికి మించిన ఉత్పత్తులను నిల్వ చేయడానికి స్టోరేజీ స్థాయిని పెంచనుంది. తద్వారా కొనుగోలు కేంద్రాల్లో అంతరాయం లేకుండా సేకరణ నిర్వహించిస్తుంది.ఈ ఉత్పత్తుల రవాణా ఖర్చును ఉత్పాదిత వ్యయానికి జోడించి రైతులను భారం కలగకుండా చూస్తుంది. 34.వ్యవసాయ సహకార శాఖ: బానగనపల్లెలో మార్కెట్ యార్డుకు దక్షిణంగా కోయిలకుంట్ల రోడ్డుకు వద్ద బాలికల రెసిడెన్షియల్ స్కూల్ కమ్ హాస్టల్ నిర్మాణం కొరకు యాజమాన్య హక్కులను బదిలీ చేయకుండా మరియు అద్దె ఆధారం లేకుండా 5.97 ఎకరాలకు భూమి కేటాయింపుకువ్యవసాయ, సహకార శాఖ చేసిన ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది. 35.రెవెన్యూ శాఖ:అనకాపల్లి మండలం అనకాపల్లి జిల్లాలోని కేంద్రీయ విద్యాలయ సంఘటన్ , సికందరాబాద్ వారికి పర్మనెంట్ స్కూల్ భవనం, స్టాఫ్ క్వార్టర్లు మరియు ఇతర మౌలిక సదుపాయాల నిర్మాణం కోసం రూ.1,75,00,000/- చెల్లింపుపై సీతానగరం గ్రామంలోని 10 ఎకరాల వరకు ప్రభుత్వ భూమి అప్పగింపుకై రెవెన్యూ శాఖ చేసిన ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది. 36.రెవెన్యూ శాఖ:మైదుకూర్ బదులుగా ఎన్ .మైదుకూర్ అని గ్రామ పేరును సవరించి పేర్కొనడంలో జరిగిన లోపానికి ఎర్రాటా జారీ చేయడానికి మరియు నేషనల్ అగ్రికల్చరల్ కోఆపరేటివ్ మార్కెటింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్) అనుకూలంగా రూ.21,08,000/- భూమి విలువ చెల్లింపుపై జనరల్ వేర్హౌస్ నిర్మాణం కోసం మైదుకూర్ మండలంలోని మైదుకూర్ గ్రామంలో 5.08 ఎకరాను అప్పగింపు ఆమోదానికై చేసిన ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది. 37.రెవెన్యూ శాఖ:2024-25 నాటికి వాటర్ ట్యాక్స్ బకాయిలపై రూ.85.81 కోట్ల అసాధారణ వడ్డీ మొత్తాన్ని రైతుల నుండి వాటర్ ట్యాక్స్ బకాయిలను వసూలు చేసేటప్పుడు ఒక్కసారిగా మాఫీ చేసే ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది. 38.సాధారణ పరిపాలనా శాఖ (పొలిటికల్)తిరుపతిలోని బైరాగిపట్టేడలోగల పద్మావతి పార్క్ వద్ద 08.01.2025 తేదీన జరిగిన తొక్కిసలాట సంఘటనపై విచారణ కొరకు నియమించబడిన ఆంధ్రప్రదేశ్ హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ ఎం. సత్యనారాయణ మూర్తి నేతృత్వంలో ఏర్పడ్డ ఏకసభ్య కమీషన్ సమర్పించిన విచారణ నివేదకకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెల్పింది. 39.న్యాయ శాఖ (గృహ, కోర్టులు.ఎ)న్యాయూర్తులకు మరియు ఇతర ప్రముఖులు సెలవు సమయంలో ప్రోటోకాల్ బాధ్యతల నిర్వహణలో భాగంగా ఇప్పటివరకు అవుట్ సోర్సింగ్ విధానంలో ఉన్న 7 డ్రైవర్(1 సీనియర్ డ్రైవర్ ం 6 డ్రైవర్లు) పోస్టులను శాశ్వత ప్రాతిపదికన నియమించేందుకు న్యాయ శాఖ చేసిన ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెల్పింది. యువజనాభివృద్ధి, పర్యాటకమరియుసాంస్కృతికశాఖ: రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో వన్యప్రాణులు, సాహసం, వారసత్వం, పర్యావరణ మరియు టెంపుల్ టూరిజం సర్క్యూట్లను స్థాపించడం మరియు ఉపాధి కల్పనకు ప్రోత్సాహకాలు ఇవ్వబడతాయని మంత్రి సారది వివరించారు.

## సైబర్ మోసాలపై రాష్ట్రవ్యాప్తంగా అవగాహన సదస్సులు

- అరికట్టేందుకు ఏపీటీఎస్ నూతన సాంకేతికత సహకారం
- సైబర్ సెక్యూరిటీలో శిక్షణ పూర్తి చేస్తే అనేక అవకాశాలు కల్పిస్తున్న ఐటీ రంగం
- రాష్ట్రంలో టెక్నాలజీ సర్వీసులను ప్రజలకు మరింత చేరువ చేస్తాం
- ఆంధ్రప్రదేశ్ టెక్నాలజీ సర్వీసెస్ చైర్మన్, మన్నవ మోహన కృష్ణ



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : సైబర్ నేరగాళ్ల నుంచి ప్రజలను రక్షించేందుకు ఏపీటీఎస్ ఆధ్వర్యంలో సైబర్ సెక్యూరిటీ అవగాహన సదస్సులు నిర్వహిస్తామని ఆంధ్రప్రదేశ్ టెక్నాలజీ సర్వీసెస్ చైర్మన్ మన్నవ మోహన కృష్ణ తెలిపారు. గురువారం విజయవాడ ఆర్ అండ్ బీ బిల్డింగ్ లోని ఆంధ్రప్రదేశ్ టెక్నాలజీ సర్వీసెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో చైర్మన్ మన్నవ మోహన కృష్ణ మాట్లాడుతూ రాష్ట్రంలో 24 గంటలూ ఐటీ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ ను పర్యవేక్షిస్తూ ముందస్తు హెచ్చరికలు అందిస్తూ ఆంధ్రప్రదేశ్ టెక్నాలజీ సర్వీసెస్ (ఏపీటీఎస్) కీలక భూమి పోషిస్తుందన్నారు. సైబర్ మోసాలపై ప్రజల్లో అవగాహన, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రాష్ట్రవ్యాప్తంగా సైబర్ సెక్యూరిటీ అవగాహన సదస్సులు నిర్వహిస్తామన్నారు. దీనివల్ల సైబర్ నేరాలకు నేరగాళ్లు ఏ విధంగా నేరాలకు పాల్పడుతున్నారు అనే విషయాలతోపాటు మోసపోయిన అనంతరం ఎలా ఫిర్యాదు చేయాలి అనే విషయాలపై అవగాహన సదస్సుల్లో తెలియజేస్తామన్నారు. ఇటీవల కాలంలో ప్రపంచవ్యాప్తంగా సైబర్ నేరాలు విపరీతంగా పెరిగిపోయాయని సాంకేతికత ద్వారా వీటిని అరికట్ట వలసిన అవసరం ఉందన్నారు. సైబర్ సెక్యూరిటీ రంగంపై ఆసక్తి ఉన్న గ్రాడ్యుయేషన్ పూర్తి అయిన విద్యార్థులు మరియు ఐటీ నిపుణులకు శిక్షణ కోసం రాష్ట్రస్థాయి సైబర్ సెక్యూరిటీ హ్యాకథాన్ ను నిర్వహించడం జరిగిందని, అందులో ఎంపికైన వారికి ఆరు నెలలపాటు సైబర్ సెక్యూరిటీ లో శిక్షణ ఇచ్చామని, శిక్షణా కాలంలో నెలకు రూ. 10 వేల స్టయ్ ఫండ్ అందించామన్నారు. అనంతరం ఇంటర్న్ షిప్ పూర్తిచేసిన 30 మందికి సర్టిఫికెట్స్ ను అందించామన్నారు. సైబర్ సెక్యూరిటీ లో నిపుణులుగా శిక్షణ పూర్తి చేసుకున్న వారికి దేశ, విదేశాల్లో అనేక ఐటీ కంపెనీల్లో అవకాశాలున్నాయన్నారు. సైబర్ నేరగాళ్లు డేటాను దొంగిలించటం, బెట్టింగ్ యాప్ ల ద్వారా ప్రజలను తప్పుదోవ పట్టించి దోచుకుంటున్నారని అంతేకాకుండా వ్యాపార సంస్థల వ్యాపారాలపై దాడులు చేసి వారిని ఆర్థికంగా నష్టం కలిగిస్తున్నారన్నారు. సైబర్ నేరాలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు సినీ ప్రముఖులతో పలు మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం చేయిస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ లు సైబర్ మోసాలపై చర్యలకు ఆదేశించారన్నారు. 2013 లో సైబర్ సెక్యూరిటీపై కేంద్ర ప్రభుత్వం చట్టం తీసుకొచ్చిందని ఆ చట్టానికి అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం కూడా 2017 లో సైబర్ సెక్యూరిటీ పాలసీని తీసుకొచ్చిందని దానికి ఏపీటీఎస్ నోడల్ ఏజెన్సీగా పనిచేస్తుందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం 2018 లో ఏపీ సైబర్ సెక్యూరిటీ ఆపరేషనల్ సెంటర్ ను ఏర్పాటు చేశారన్నారు. ఈ సంస్థ ప్రభుత్వ విభాగాలకు సైబర్ సెక్యూరిటీ ముప్పు రాకుండా నిరంతరం పర్యవేక్షించే ప్రత్యేక కేంద్రమన్నారు. ఏపీటీఎస్ తన సైబర్ సెక్యూరిటీ ఆడిట్ సేవలను ప్రభుత్వ సెక్టార్ లోనే కాకుండా ప్రైవేట్ సెక్టార్ లోకి కూడా విస్తరించాలని అంతేకాకుండా దేశంలోని ఇతర రాష్ట్రాలకు విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు.తద్వారా ఏపీకి సైబర్ సెక్యూరిటీ ఆడిటింగ్ మీద వచ్చే ఆదాయం గణనీయంగా పెరుగుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్ ను సెక్యూర్డ్ డిజిటల్ ఫ్యూచర్ గా నిర్మించడానికి యువతను నడిపించే లక్ష్యంగా ఏపీటీఎస్ పనిచేస్తుందని చైర్మన్ మన్నవ మోహన కృష్ణ తెలియజేశారు.

## కొండను తవ్వి ఎలుకను పడుతున్న సిట్

- లిక్కర్ కుంభకోణంలో పూర్తిస్థాయి విచారణ జరగడం లేదు
- చీప్ లిక్కర్ అమ్మకాలతో కోట్లాది మంది అనారోగ్యం పాలైన విషయంపైనా సమగ్ర విచారణ జరగాలి ● సిట్పై ఏపి పిసిసి అధ్యక్షురాలు షర్మిలా రెడ్డి డిమాండ్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : మద్యం కుంభకోణం పై సమగ్రంగా విచారణ చేపట్టాలని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. గురువారం విజయవాడలో పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల విలేకర్లతో మాట్లాడుతూ..వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ చీఫ్ లిక్కర్ అమ్మకాలను చేపట్టడంతో కోట్లాది మంది అనారోగ్యానికి గురయ్యారని చెప్పారు. దీనిపై విచారణ జరుపుతున్న ప్రత్యేక దర్యాప్తు సంస్థ (సిట్)పై కూడా అమె విమర్శలు గుప్పించారు.సిట్ పద్ధతి చూస్తే కొండను తవ్వి ఎలుకను పట్టిన చందంగా ఉందన్నారు. డిస్టలరీల వద్ద కమీషన్లు, బినామీలు, నగదు రవాణా అంశాలతోపాటు వైఎస్ జగన్కి నెలకు రూ. 60 కోట్లు అందేవని మాత్రమే సిట్ అధికారులు చెబుతున్నారన్నారు. దీంతో ఈ మద్యం కుంభకోణంలో తయారీ నుంచి చివర విక్రయాల వరకు అవినీతి జరిగిందనేది అర్థమవుతుందని స్పష్టం చేశారు. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా ఈ డిజిటల్ యుగంలో సైతం కేవలం నగదు రూపంలో మద్యం విక్రయాలు జరిపారని చెప్పారు.కేవలం బ్లాక్ మనీ కోసమే డిజిటల్ పేమెంట్లను నిలిపి వేశారని ఆమె ఆరోపించారు. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా నాటి ప్రభుత్వం చేసిన ఆర్థిక నేరంగా ఈ మద్యం విక్రయాలను ఆమె అభివర్ణించారు. రూ. 3, 500 కోట్లు మద్యం కుంభకోణం ఒక్కటే కాదు.. పన్నులు ఎగ్గొట్టాలనే క్యాష్ పరంగా ఈ విక్రయాలు జరిపారని విమర్శించారు. ఈ మొత్తం వ్యవహారంపై పూర్తిగా విచారణ జరగాలని ఆమె పేర్కొన్నారు. చివరకు నాన్ డ్యూటీ పేమెంట్లు మొత్తం బ్లాక్లోనే జరిగాయని చెప్పారు.ఈ మొత్తం వ్యవహారంపై విచారణ జరపాలని సీఎం చంద్రబాబును ఈ సందర్భంగా ఆమె డిమాండ్ చేశారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో బ్రాండ్ లిక్కర్లను నిలిపి చేసి.. చీప్ లిక్కర్ తయారీని ఎందుకు ప్రోత్సహించారని వైసీపీ అగ్రనేతను వైఎస్ షర్మిల సూటిగా ప్రశ్నించారు. ఇదంతా కుట్రలో భాగంగా జరిగిందన్నారు. గత ఐదేళ్లలో ముప్పై లక్షల మందికి కిడ్నీ సమస్యలు వచ్చాయని.. మరో ముప్పై వేల మందికి పైగా చీప్ లిక్కర్ కారణంగా చనిపోయారని చెప్పారు.కోట్లాది మంది ప్రజలు ఏదో ఒక రూపంలో అనారోగ్యం బారిన పడ్డారని విమర్శించారు. ఈ మొత్తం వ్యవహారంపై దృష్టి పెట్టాలని సిట్తోపాటు సీఎం చంద్రబాబుకు ఆమె సూచించారు.నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్ ఎంత అమ్మారో తేల్చాలన్నారు.డిజిటల్ పేమెంట్ ఆపడం వెనుకే అవినీతి ఉందన్నారు. వీటన్నింటికి వైఎస్ జగన్ సమాధానం చెప్పాలని ఈ విలేకర్ల సమావేశంలో నిలదీశారు. అసెంబ్లీ సమావేశాలకు వెళ్లి కేవలం క్యాష్ విధానం ఎందుకు అమలు చేశారో ప్రజలకు చెప్పాలని సోదరుడు, వైసీపీ అధినేత వైఎస్ జగన్కు సూచించారు. నాసి రకం బ్రాండ్లు ఎందుకు అనుమతి ఇచ్చారో కూడా చెప్పాలని వైఎస్ జగన్ను డిమాండ్ చేశారు. అయితే ఈ మద్యం వ్యవహారంలో తనకు అనుకూలంగా ఉన్న అంశాలనే వైఎస్ జగన్ తరచూ చెబుతున్నారని చెప్పారు.

## పేర్ని నానికి హైకోర్టులో ఊరట..



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి పేర్ని నానికి మరోసారి కోర్టులో ఊరట లభించింది.. ఈ నెల 31వ తేదీ వరకు పేర్ని నానిపై ఎటువంటి తొందరపాటు చర్యలు తీసుకోవద్దని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఉత్తర్వులు పొడిగించింది.. కాగా, మాజీ మంత్రి పేర్ని నాని ఇటీవల రెచ్చగొట్టేలా వ్యాఖ్యలు చేశారంటూ ఆయనపై కేసులు నమోదు అయ్యాయి.. దీంతో, ముందస్తు రక్షణ కోరుతూ హైకోర్టును ఆశ్రయించారు నాని.. మరోవైపు, ఈ రోజు కేసు రీచ్ కాక పోవడంతో మధ్యంతర ఉత్తర్వులను పొడిగించాలని కోరారు పేర్ని నాని తరపు న్యాయవాదులు.. దీంతో, కేసు తదుపరి విచారణను ఈ నెల 31వ తేదీకి వాయిదా వేసిన హైకోర్టు.. అప్పటి వరకు ఉత్తర్వులను పొడిగిస్తున్నట్టు పేర్కొంది.. దీంతో, హైకోర్టులో మాజీ మంత్రి పేర్ని నానికి మరోసారి ఏపీ హైకోర్టులో ఊరట దక్కినట్టు అయ్యింది.

# ఇరకాటంలో టీడీపీ

- ఇద్దరు మంత్రులు...ఒక ఎమ్మెల్యే వైఖరి ● అచ్చెంనాయుడు తొందరపాటు...నారాయణ ధర్మాగ్రహం
- ఎప్పుడూ వివాదాల్లో ఉండే కొలికపూడి : మంత్రి వర్గ సమావేశంలో హాట్ టాపిక్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : వారం రోజుల వ్యవధిలో టీడీపీ ప్రభుత్వం ఇరకాటంలో పడింది. ఇద్దరు మంత్రులు, ఒక శాసన సభ్యుని వైఖరి కారణంగా తెలుగుదేశం పార్టీ ప్రజలకు సంజాయిషీ ఇచ్చుకోవాల్సి వచ్చింది. వ్యవసాయశాఖ మంత్రి అచ్చెంనాయుడు, మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ, తిరువూరు శాసన సభ్యులు కొలికపూడి శ్రీనివాసరావులు అనూహ్యంగా వివాదాస్పదమయ్యారు.సూపర్ సిక్స్ పథకాలను ప్రజల్లో తీసుకువెళ్లాలని, ఏడాది కాలంలో ప్రభుత్వం చేసిన పనులపై విస్తృతంగా ప్రచారం చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పదేపదే చెబుతున్న నేపథ్యంలో అందుకు భిన్నంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెంనాయుడు ఒక పథకంపై చేసిన ప్రకటన పార్టీలో చర్చనీయాంశం అయింది. గతంలో అచ్చెం నాయుడు పార్టీకి నష్టం కలిగించే విధంగా అనేకసార్లు విమర్శలు చేశారు. వైఎస్ జగన్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో టీడీపీ పరిస్థితి అగమ్యగోచరంగా ఉందని, ఇలానే కొనసాగితే పార్టీ మూసుకోవాల్సి వస్తుందనే అర్థం వచ్చే విధంగా వ్యాఖ్యలు చేశారు. వీటిని పార్టీలోని కొందరు నాయకులు, కార్యకర్తలు వీడియో తీసి సోషల్ మీడియాలో వైరల్ చేశారు. పార్టీలో సీనియర్ నాయకుడై ఉండి కూడా ఇటువంటి వ్యాఖ్యలు చేశారేమిటనే విమర్శలను ఆయన ఎదుర్కొన్నారు. పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత గతంలో అయన చేసిన వ్యాఖ్యలను చంద్రబాబు పరిగణనలోకి తీసుకోకుండా మంత్రి వర్గంలో కీలకమైన వ్యవసాయశాఖను ఇచ్చారు. మంత్రి పదవి బాధ్యతలను ఆయన పూర్తి స్థాయిలో విజయవంతంగా నిర్వహించలేకపోతున్నారనే విమర్శలు లేకపోలేదు. ప్రస్తుతం ఖరీఫ్ సీజను పనులు ముంచుకు వస్తున్న తరుణంలో ఏపీలో ఎరువుల కొరతతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. రైతులు ఎరువులు కోసం రోడ్ల మీదకు వచ్చే పరిస్థితులు కూడా నెలకొన్నాయి. ఈ తరుణంలో మంత్రి తల్లికి దీవెన పథకం కూడా వివాదాస్పదంగా వ్యాఖ్యలు చేశారు. ఆ పథకాన్ని అమలు చేయాలంటే ఏపీని అమ్ముకోవాల్సిందే నంటూ పలువురు నాయకులు, అధికారులు ఉండగానే వ్యాఖ్యానించారు. ఇది పార్టీలో పెద్ద దుమారాన్ని రేపింది. అంతే కాకుండా టీడీపీపై విమర్శలు చేయడానికి వైసీపీ నాయకులకు ఒక అవకాశం ఏర్పడింది. ఎన్నికలకు ముందు పథకాన్ని అమలు చేయడానికి ఎంత నిధులు అవసరం అవుతాయి అనే అంచనా లేకుండా టీడీపీ ఎలా ప్రజలకు హామీ ఇచ్చిందనే విమర్శలు భాహాటంగా వినవచ్చాయి.ఇది సర్దుమణిగే సమయంలో మంత్రి నారాయణ అమరావతి పనులను చేస్తున్న నిర్మాణ సంస్థ ప్రతినిధిని తీవ్రవస్థాయిలో ధూషించారు. అమరావతి పనుల విషయంలో మంత్రి నారాయణ కీలకంగానే వ్యవహరిస్తున్నారు. భూ సమీకరణ, అమరావతిలోని పనులు, నిధులు సమీకరణ వంటి ముఖ్య విషయాల్లో ముఖ్యమంత్రి చంద్రబాబుకు చేదోడువాదోడుగా ఉంటున్నారు. సమర్థంగానే పనులను ముందుకు తీసుకువెళ్లుతున్నారు. అయితే రెండు రోజుల క్రితం అమరావతిలోని పనుల పరిశీలనకు వెళ్ళిన సమయంలో ఒక నిర్మాణ సంస్థ ప్రతినిధి అక్కడి పనులు చేయడానికి మరి కొంత సమయం పడుతుందని తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. దీంతో మంత్రి నారాయణ ఆగ్రహంతో ఆ ప్రతినిధిని యూజ్ లెస్ ఫెలో అంటూ వ్యాఖ్యానించారు. పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ఇప్పటిక అమరావతిలోని పనులు ఇంకా పూర్తి స్థాయిలో ఊపందుకోలేదు. ఇటువంటి సమయంలో నిర్మాణ సంస్థ ప్రతినిధిని కించపరిచే విధంగా చేసిన వ్యాఖ్యలు వల్ల ఇతర నిర్మాణ సంస్థలు కూడా ఏకమయ్యే పరిస్థితులు ఉన్నాయనే భయం పార్టీని వెన్నాడుతోంది. ఎంతో సమంయమనం, ప్రశాంతంగా పనులు చేయించగల నేర్పు, సహనం కలిగిన నారాయణ ఇటువంటి వ్యాఖ్యలు చేయడం పార్టీలో చర్చనీయాంశం అయ్యాయి.తిరువూరు శాసన సభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు ఎప్పుడు వివాదస్పదంగానే ఉంటున్నారు. పార్టీ అధికారంలో లేని సమయంలో అమరావతి ఉద్యమంలో కీలకపాత్ర వహించారు. ఉద్యమాన్ని ఉధ్రూతలూగించారు. ఆయన సేవలకు గుర్తింపుగా కొలికపూడికి చంద్రబాబు తిరువూరు నియోజకవర్గ సీటును కేటాయించారు. నియోజకవర్గానికి కొత్త వ్యక్తి అయినప్పటికీ సులభంగా విజయం సాధించారు. అయితే గెలిచిన తరువాత నియోజకవర్గం లోని ముఖ్య సామాజికవర్గానికి ప్రాధాన్యత ఇవ్వకపోవడంతో వారందరికీ ఆయన దూరం అయ్యారు. తమ పనులకోసం వెళ్లిన ఆ సామాజిక వర్గం పట్ల కొలికపూడి సానుకూలంగా స్పందించకపోవడంతో వారంతా విజయవాడ పార్లమెంట్ సభ్యులు



కేశినేని చిన్నాకు చేరువయ్యారు. దీంతో నియోకవర్గం రెండు వర్గాలు చీలిపోయింది. ఈ కారణంగా అనేకసార్లు నియోజకవర్గంలో పెద్ద పెద్ద వివాదాలు అయ్యాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు, పార్టీ సీనియర్ నేతలు కొలికపూడిని హెచ్చరించారు. నియోజకవర్గ ఇన్చార్జిగా మరోనేతను నియమించాలనే భావనకు వచ్చారు, అయితే గతంలో ఆయన చేసిన సేవలను పరిగణనలోకి తీసుకుని ముఖ్యమంత్రి కొలికిపూడా సానుకూలంగానే ఉన్నారు.అయితే వీటిని పట్టించుకోకుండా వైసీపీ సీనియర్ నేత, ముఖ్యమంత్రి చంద్రబాబుకు మొదటి నుంచి శత్రువుగా వ్యవహరిస్తున్న పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డితో తిరుపతి విమానాశ్రయంలో రెండు నిమిషాలు చర్చించారు. ఇందులో ఎటువంటి ఉద్దేశం లేకపోయినప్పటికీ, పెద్దిరెడ్డి కుమారుడుని లిక్కర్ కేసులో అరెస్టు చేసిన ప్రస్తుత పరిస్థితిలో కొలికపూడి చర్య వివాదాస్పదం అయింది. దీనిపై సీఎం కార్యాలయం పిలిపించి మాట్లాడింది. ఆ తరువాత కూడా కొలికపూడి తన వ్యవహారశైలిని మార్చుకోకుండా అంతకు ముందు వైసీపీ సీనియర్ నేత బొత్స సత్సనారాయణ, స్పీకర్ అయ్యన్నపాత్రుడులు ఒక సందర్భంలో మాట్లాడుకున్న సంఘటనను ప్రస్తావించారు. వారిద్దరు మాట్లాడుకుంటే తప్పులేదు. నేను మాట్లాడితే పెద్ద తప్పుగా పార్టీ పరిగణించిందని మీడియా ఎదుటనే ప్రస్తావించారు. వారం రోజుల వ్యవధిలో జరిగిన ఈ సంఘటనలు పార్టీలో చర్చనీయాంశం అయింది. ఇదే సంఘటనలు గురువారం జరిగిన మంత్రి వర్గ సమావేశంలో కూడా హాట్ టాపిక్ గా మారింది.





# పెళ్లి వేడుకకు వేళాయెరా!

మంచి ముహుర్తాల రాకతో తెలుగు రాష్ట్రాలలో కొత్త శోభ
పూజలు, వ్రతాలు, వివాహాలు, వేడుకలు తదితర శుభ కార్యాలు

**శ్రావణం వచ్చింది. పండుగలకు, శుభకార్యాలకు నెలవు అయిన ఈ శ్రావన మాసం వచ్చిందంటే మహిళల హడావిడి అంతా ఇంతకాదు. అలాగే శ్రావనం వ్యాపారులకు కలిసొచ్చే మాసం అనడంలో ఎలాంటి సందేహం లేదు. ఓవైపు పండుగలు మరోవైపు పెళ్లిలు, శుభకార్యాలతో పల్లెలు, పట్టణాలు నూతన శోభను సంతరించుకుంటాయి. ఈ నేపథ్యంలో షాపింగ్లు చేయడానికి ప్రజలు క్యూ కడతారు. మూడు నెలల విరామం తర్వాత పెళ్లిలు స్టార్ట్ అవుతుండటంలో ఫంక్షన్ హాళ్లు, బంగారం షాపులు, వస్త్ర దుకాణాలు సందడిగా మారాయి. పురోహితులు, ఫొటో గ్రాఫర్లు, బ్యూటీపార్లర్లు బిజీ కానున్నాయి. మరిన్ని వివరాలలోకి వెళితే...**



ఏడాదిలో 12 నెలలు ఉన్నా.. శుభకరమైన మాసం ఏదంటే మాత్రం ఎవరైనా శ్రావణ మాసమని చెబుతారు. ఆ తర్వాత శ్రావణం రాగానే 27 నుంచి వచ్చే నెల 20 దాకా మంచి ముహూర్తాలు ఉన్నా యి. ఇవి దాటిపోతే మళ్లీ కార్తిక మాసంలోనే వివాహాలకు మంచి ఘడియలు ఉన్నాయి. ఈ క్రమంలో పిల్లలకు వివాహాలు జరిపించేందుకు తల్లిదండ్రులు సన్నద్ధం అవుతున్నారు. శ్రావణ మాసం అంటేనే.. పూజలు, వ్రతాలు, వివాహాలు, వేడుకలు తదితర శుభ కార్యాలు నిర్వహిస్తారు. మరి ముఖ్యంగా అమ్మవారి ఆలయాలకు మహిళలు పోటెత్తుతారు. అదీకాక ఈ మాసంలో శుభ ముహూర్తాలు భారీగా ఉండడంతో.. వివాహా వేడుకల ద్వారా పలు జంటలు పెళ్లి పీటలు ఎక్కను న్నాయి. శ్రావణమాసం 2025 జూలై 26వ తేదీ నుంచి ప్రారంభం కానున్న నేపథ్యంలో వివాహా లకు, గృహప్రవేశాలకు, శుభ కార్యాలకు సైతం మంచి రోజులు ప్రారంభం కానున్నాయి. ఈసారి శుభ ముహూర్తాలు సైతం బాగా ఉండటంతో శుభకార్యాలు భారీ సంఖ్యలోనే జరగనున్నాయి. అలాగే.. శ్రావణ మాసం ప్రారంభం కానుండటంతో పూజలు, నోములు, వ్రతాలకు కూడా ఈ మాసం ఎంతో అనువైనది. ఇక ఈ మాసంలో పండుగలు కూడా బాగానే ఉన్నాయి.

## 2026 ఫిబ్రవరి మొదటి వారం వరకూ

డిసెంబరు నుంచి 2026 ఫిబ్రవరి మొదటి వారం దాకా శుక్ర మూఢం కారణంగా ముహూర్తాలు అనేవి లేవని పురోహితులు చెబుతున్నారు. ఈ ఏడాది డిసెంబరులోగా కేవలం జులై/ఆగస్టు(శ్రావణం), అక్టోబరు/నవంబరు (కార్తికం)లలో మాత్రమే పెళ్లిళ్లకు ముహూర్తాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఇప్పటికే పిల్లల పెళ్లిళ్లు నిశ్చయం చేసుకున్నవారు వచ్చే నెలకు ఫంక్షన్హాలు, వస్త్రాలు, ఆభరణాలు కొనుగోలు వంటి పనులపై దృష్టి పెట్టారు. ఈనెల 8 వరకూ గురు మూఢం ఉన్న కారణంగా ఎవరూ పెళ్లి పనుల జోలికి వెళ్లలేదని, గత రెండు రోజులుగా కొనుగోళ్లు క్రమంగా పెరుగుతున్నాయని వస్త్రాలు, బంగారు ఆభరణాల దుకాణాల వారు చెబుతున్నారు. శ్రావణ మాసం ప్రారంభంలోనే ముహూర్తాలు కుదుర్చుకున్న వారు గడువు తక్కువగా ఉన్నందున పెళ్లి పనుల్లో వేగం పెంచారని పేర్కొంటున్నారు.



## ముహూర్తాలు తక్కువగా

ముహూర్తాలు తక్కువగా ఉన్నందున త్వరగా పెళ్లి కుదుర్చుకోవాలనుకునే తల్లిదండ్రుల సంఖ్య బాగా పెరిగిపోయింది. కానీ యువతీ, యువకులే రాజీపడటం లేదని నగరానికి చెందిన ఓ మ్యారేజీ బ్యూరో ప్రతినిధి సైతం చెప్పారు. అమెరికాలో నెలకొన్న పరిస్థితులు, అక్కడ ఉద్యోగాలు సరిగా దొరక్కపోవడం, ఉన్నవారి కొలువులు కూడా ఊడుతున్నాయని సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారంతో ఎన్నారై సంబంధాలను హడావిడిగా కుదుర్చుకోవడం గతంలో మాదిరిగా ఇప్పుడు కనిపించడం లేదని పలు బ్యూరోల వారు చెబుతున్నారు. ఫంక్షన్ హాళ్లకు డిమాండ్ బాగా పెరిగిపోయింది. శ్రావణ మాసంలో ముహూర్తాలున్న రోజుల్లో ఇప్పటికే బుకింగ్ పూర్తి అయిందని హైదరాబాద్కు చెందిన పలు ఫంక్షన్ హాళ్ల ప్రతినిధులు సైతం తెలిపారు. గత నెల రోజులుగా గురు మూఢం, ఆషాఢం కారణంగా హాళ్లు ఖాళీగా ఉన్నాయని, శ్రావణం వెళ్లిపోతే మళ్లీ అక్టోబరు 24 దాకా పెద్దగా బుకింగ్లు లేవని వెల్లడించారు. హైదరాబాద్లో అధిక డిమాండ్ కారణంగా ఒక పెళ్లి కార్యక్రమానికి ఒక రోజంతా కాకుండా కేవలం 12 గంటల సమయం మాత్రమే ఫంక్షన్ హాళ్లను అద్దెకిస్తున్నారు.

## భోజనం ప్లేటు ధర రూ.800 నుంచి రూ.3000 :

ఇలా ఇస్తున్నా అద్దె రేట్లు ఏమాత్రం తగ్గించడం లేదు. కొన్ని చోట్ల హాలు అద్దె అడగకుండా భోజనం ప్లేటు ధర రూ.800 నుంచి రూ.3 వేలు దాకా నిర్ణయించారు. అదే తీరులో వసూలు చేస్తున్నారు. ఎల్బీనగర్ ఒక ఫంక్షన్ హాలులో 800 మంది కూర్చునే సదుపాయం సైతం ఉంది. ఒక ప్లేటు భోజనానికి రూ.1000 చొప్పున కనీసం 600 ప్లేట్లకు ధర చెల్లిస్తే హాలు ఉచితంగా ఇస్తున్నట్లు అక్కడి ప్రతినిధి తెలిపారు. మరోవైపు ఫంక్షన్ హాళ్లకు దగ్గరలో ఉన్న హొటళ్లలో గదులకు ముహూర్తాలున్న రోజుల్లో బుకింగ్ డిమాండ్ బాగా పెరిగిపోయింది.



## శుభ ముహూర్తాల తేదీలివే!




ఈ శ్రావణ మాసం ప్రారంభమయ్యే జూలై నెలలో 26, 30, 31 తేదీలు, ఆగస్టు నెలలో 1, 3, 5, 7, 8, 9, 10, 11, 12, 13, 14, 17 తేదీల్లో మంచి ముహూర్తాలు ఉన్నట్లు సమాచారం. ఇక ఆగస్టు 21 నుంచి సెప్టెంబర్ 21 వరకు భాద్రపద మాసం ఉంటుంది. ఇది శూన్యమాసం కాబట్టి శుభముహూర్తాలు ఉండవు. అనంతరం సెప్టెంబర్లో తిరిగి 23 నుంచి శుభ ముహూర్తాలు ప్రారంహం కానున్నాయి. ఆనెలలో 24, 26, 27, 28 తేదీల్లో మంచి ముహూర్తాలు ఉన్నాయి. ఆ తర్వాత అక్టోబర్, నవంబర్ నెలల్లో కూడా ఈసారి శుభ ముహూర్తాలు బాగానే ఉన్నాయి. అక్టోబర్ నెలలో 1, 2, 3, 4, 8, 10,11, 12, 22, 24, 29, 30, 30 తేదీల్లో మంచి ముహూర్తాలు ఉన్నాయి. నవంబర్ నెలలో.. 1, 2, 7, 8, 12, 13, 15, 22, 23, 26, 27, 29, 30 తేదీల్లో మంచి ఘడియలు ఉన్నాయి. ఆ తర్వాత డిసెంబర్ 8 నుంచి ఫిబ్రవరి 6వ తేదీ వరకు శుభ ముహూర్తాలు లేవు.

## పెళ్లి బాజాలు మోగే అవకాశం



ఈ నెలంతా శుక్ర, గురువులు బాగా అనుకూలంగా ఉన్న రాశుల వారి ఇళ్లల్లో పెళ్లి బాజాలు మోగే అవకాశం ఉంది. ఈ పెళ్లి యోగం ఆడవారికే కాక, మగవారికి కూడా వర్తిస్తుంది. పెళ్లిళ్లు, ప్రేమలు, దాంపత్య జీవితానికి కారకుడైన శుక్రుడు ఆగస్టు 26 వరకూ స్వక్షేత్రమైన వృషభ రాశిలో, శుభకార్యాలకు కారకుడైన గురువు 2026 జూన్ 2వరకూ మిథున రాశిలో సంచారం చేయడం జరుగుతుంది. శ్రావణ మాసంలో మేషం, వృషభం, కర్కాటకం, కన్య, వృశ్చికం, మకర రాశుల వారికి తప్ప కుండా పెళ్లి ప్రయత్నాలు విజయవంతం కావడం, పెళ్లి కావడం వంటివి జరిగే అవకాశం ఉంది.

**మేషం:** ఈ రాశివారికి ద్వితీయ స్థానంలో, అంటే కుటుంబ స్థానంలో శుక్రుడి స్వక్షేత్ర సంచారంతో పాటు, గురువు తృతీయంలో బాగా అనుకూలంగా ఉన్నందువల్ల బంధువులు లేదా మిత్రుల సహాయంతో పెళ్లి సంబంధం కుదిరే అవకాశం ఉంది. కొద్ది ప్రయత్నంతో సంపన్న కుటుంబానికి చెందిన వ్యక్తితో, అందులోనూ సొంత ఊర్లోనే ఉన్న వ్యక్తితో పెళ్లి కుదురుతుంది. ఎంతో వైభవంగా పెళ్లి జరిగే అవకాశం ఉంది. సమయం అనుకూలంగా ఉన్నందువల్ల ప్రేమ వ్యవహారాలు విజయవంతం అవుతాయి.

**వృషభం:** రాశ్యధిపతి శుక్రుడు ఇదే రాశిలోనూ, శుభ కార్యాలకు కారకుడైన గురువు ఈ రాశికి కుటుంబ స్థానంలోనూ సంచారం చేస్తున్నందువల్ల ఈ రాశివారు తప్పకుండా పెళ్లి పీటలు ఎక్కడం జరుగుతుంది. కొద్ది ప్రయత్నంతో పెళ్లి సంబంధం కుదురుతుంది. పెళ్లి ప్రయత్నాలు ప్రారంభించడానికి కూడా ఇది అనుకూల సమయం. ఇష్టపడిన బంధువుతో గానీ, ప్రేమించిన వ్యక్తితో గానీ పెళ్లి జరిగే అవకాశం ఉంది. సొంత ఊర్లో, సంప్రదాయ బద్ధంగా, ఆర్భాటంగా పెళ్లి జరిగే సూచనలున్నాయి.

**కర్కాటకం:** కళత్ర కారకుడైన శుక్రుడు ఈ రాశికి లాభ స్థానంలో స్వక్షేత్రంలో సంచారం చేస్తున్నందువల్ల ఈ రాశివారికి త్వరలో, కొద్ది ప్రయత్నంతో పెళ్లి సంబంధం కుదిరే అవకాశం ఉంది. సాధారణంగా విదేశీ సంబంధం కుదిరే సూచనలున్నాయి. ఉన్నత కుటుంబానికి చెందిన సహోద్యోగితో పెళ్లయ్యే అవకాశం కూడా ఉంది. శ్రావణ మాసంలో ఈ రాశివారు పెళ్లి ప్రయత్నాలు ప్రారంభించే పక్షంలో తప్పకుండా సానుకూల ఫలితాలనిస్తాయి. సంప్రదాయబద్ధంగా, వైభవంగా పెళ్లి జరిగే అవకాశం ఉంది.

**కన్య:** ఈ రాశికి భాగ్య స్థానంలో శుక్రుడు, దశమ స్థానంలో గురువు సంచారం వల్ల సంపన్న కుటుంబానికి చెందిన వ్యక్తితో మంచి పెళ్లి సంబంధం కుదిరే సూచనలున్నాయి. ఈ శుక్రుడు స్వక్షేత్రంలో ఉన్నందువల్ల సొంత ఊర్లో, సొంత బంధువుతో పెళ్లి కుదురుతుంది. కొద్ది ప్రయత్నంతో ఈ రాశి వారికి విదేశీ సంబంధం నిశ్చయం అయ్యే అవకాశం కూడా ఉంది. బాగా ఆడంబరంగా వివాహం జరిగే అవకాశం ఉంది. ఈ రాశివారి ప్రేమ ప్రయత్నాలు తప్పకుండా విజయవంతమవుతాయి.

**వృశ్చికం:** ఈ రాశికి సప్తమ స్థానంలో సప్తమాధిపతి శుక్రుడి సంచారం వల్ల కొద్ది ప్రయత్నంతో ఈ రాశివారికి మంచి పెళ్లి కుదిరే అవకాశం ఉంది. ఇది ప్రేమ లేదా కులాంతర వివాహం కూడా కావచ్చు. శుక్రుడి స్వక్షేత్ర స్థితి, గురువు అష్టమ స్థితి వల్ల ఉన్నత స్థాయి కుటుంబంతో పెళ్లి నిశ్చయం అవుతుంది. ప్రేమ వ్యవహారాల్లో విజయం సాధిస్తారు. ఇప్పుడు ప్రారంభించే పెళ్లి ప్రయత్నాలు సమీప భవిష్యత్తులో తప్పకుండా సఫలమవుతాయి. సాదాసీదాగా పెళ్లి జరిగే అవకాశం ఉంది.

**మకరం:** ఈ రాశికి పంచమ స్థానాధిపతి అయిన శుక్రుడు పంచమ స్థానంలోనే ఉండడం వల్ల ప్రేమ జీవితం పెళ్లి జీవితంగా మారే అవకాశం ఉంది. బాగా పరిచయస్థులతో గానీ, సహోద్యోగితో గానీ పెళ్లి కుదిరే సూచనలున్నాయి. సాధారణంగా సంపన్న కుటుంబానికి చెందిన వ్యక్తితో ప్రేమలో పడడం, పెళ్లి కావడం జరుగుతుంది. ఈ శ్రావణ మాసంలో చేపట్టే పెళ్లి ప్రయత్నాలు అతి తక్కువ కాలంలో తప్పకుండా విజయవంతం అవుతాయి. పెళ్లి మీద అంచనాలను మించి ఖర్చు జరిగే అవకాశం ఉంది.

సూర్య
స్పోర్ట్స్
సూర్య
విజయవాడ
శుక్రవారం
25 జూలై 2025



# కొత్త క్రీడా బిల్లులో ఏమున్నాయంటే...



న్యూఢిల్లీ: పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో భాగంగా.... భారత ప్రభుత్వం కొత్త క్రీడా బిల్లును ప్రవేశపెట్టింది. కేంద్ర క్రీడా శాఖ మంత్రి మన్సుఖ్ మాండవీయ బుధవారం లోక్సభలో 'నేషనల్ స్పోర్ట్స్ గవర్నెన్స్ బిల్లు'ను ప్రవేశ పెట్టారు. నేషనల్ స్పోర్ట్స్ బోర్డు, నేషనల్ స్పోర్ట్స్ ట్రిబ్యునల్, నేషనల్ స్పోర్ట్స్ ఎలక్షన్ ప్యానెల్, సమాచార హక్కు చట్టం అమలు, ప్రభుత్వ విచక్షణాధికారాలు, వయో పరిమితికి సంబంధించిన నిబంధనలు, జాతీయ డోపింగ్ నిరోధక (సవరణ) బిల్లు%-%2025 ఇలా అందులోని కొన్ని కీలక అంశాలు ఇవి... జాతీయ క్రీడా బోర్డు (ఎన్ఎస్బీ)కు ఓ చైర్పర్సన్ ఉండనున్నాడు. అతడిని కేంద్ర ప్రభుత్వం నియమిస్తుంది. సామర్థ్యం, సమగ్రత, అర్హత ప్రతిపాదికన బోర్డు సభ్యుల ఎంపిక జరుగుతుంది. క్రీడలపై అవగాహనతో పాటు పాలన అనుభవం ఉన్న వ్యక్తులకు పెద్దపీట వేయనుంది. ప్రజల నుంచి సలహాలు సూచనలు తీసుకొని విస్తృత సంప్రదింపులు జరిపిన అనంతరం సెలక్షన్ కమిటీ సిఫార్సులతో ఈ నియమకాలు జరుగుతాయి. సెలక్షన్ కమిటీకి క్యాబినెట్ సెక్రటరీ లేదా కేంద్ర క్రీడా శాఖ కార్యదర్శి, జాతీయ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ జనరల్ చైర్ పర్సన్ అవుతారు. ఇందులో జాతీయ క్రీడా సంఘాలకు అధ్యక్ష, కార్యదర్శులుగా పనిచేసిన ఇద్దరు క్రీడా నిర్వాహకులతో పాటు ఖేల్రత్న, ద్రోణాచార్య, అర్జున అవార్డు పొందిన ఓ ప్రముఖ క్రీడాకారుడు ఉంటాడు. భారత ఎన్నికల సంఘం మాజీ సభ్యులు లేదా రాష్ట్రాల మాజీ ప్రధాన ఎన్నికల అధికారులతో కూడిన జాతీయ క్రీడా ఎన్నికల ప్యానెల్ను కూడా ఈ బిల్లు అందించనుంది. ఈ ప్యానెల్ జాతీయ క్రీడా సంస్థల కార్యనిర్వాహక కమిటీలు, అథ్లెట్ల కమిటీకి ఎన్నికలు నిర్వహించనుంది.క్రీడల్లో డోపింగ్కు ఏమాత్రం అవకాశం ఉండకూడదనే ఉద్దేశంతో... సమగ్ర ప్రక్షాళనకు కేంద్ర నడుం బిగించింది.

జాతీయ డోపింగ్ నిరోధక (సవరణ) బిల్లు-2025 ప్రకారం క్రీడా కార్యకలాపాలు, దర్యాప్తులకు సంబంధించిన నిర్ణయాల్లో స్వయంప్రతిపత్తి ఉంటుంది. సివిల్ కోర్టుకు ఉండే అన్నీ అధికారాలు గల జాతీయ క్రీడా ట్రిబ్యునల్ ప్రతిపాదన కూడా బిల్లులో ఉంది. ఇది వేర్వేరు క్రీడాంశాల్లో ప్లేయర్ల ఎంపికల నుంచి మొదలుకొని... సంఘాల ఎన్నికలు, వాటి వివాదాలను పరిష్కరించనుంది. ఇది అమల్లోకి వచ్చాక కేవలం సుప్రీంకోర్టుకు మాత్రమే ఈ నిర్ణయాలను సవాలు చేసే అధికారం ఉండనుంది. క్రీడా మంత్రిత్వ శాఖ లెక్కల ప్రకారం... ప్రస్తుతం క్రీడా రంగానికి సంబంధించిన 350 కేసులు వేర్వేరు న్యాయస్థానాల్లో నడుస్తున్నాయి. జాతీయ స్పోర్ట్స్ ట్రిబ్యునల్ ప్రారంభమైతే... అథ్లెట్లకు ఎంతో ఉపకరించనుంది. జాతీయ డోపింగ్ నిరోధక (సవరణ) బిల్లు-2025ను సైతం కేంద్ర మంత్రి లోక్సభలో ప్రవేశపెట్టారు. ప్రపంచ డోపింగ్ నిరోధక సంస్థ (వాడా) సూచించిన మార్పులను ఇందులో పొందుపరిచారు.

జాతీయ డోపింగ్ నిరోధక సంస్థ (నాడా) పనితీరులో ప్రభుత్వాల జోక్యం అధికంగా ఉండటంపై 'వాడా' గతంలో అభ్యంతరం వ్యక్తం చేసింది. 2022లో ఈ చట్టాన్ని ఆమోదించారు. అయితే 'వాడా' లేవనెత్తిన అభ్యంతరాల కారణంగా దాని అమలును నిలిపి వేయాల్సి వచ్చింది. గతంలో కేంద్ర ప్రభుత్వం నియమించిన చైర్పర్సన్, ఇద్దరు సభ్యులతో కూడిన బోర్డు... 'నాడా'ను పర్యవేక్షించేది. అయితే స్వయం ప్రతిపత్తి గల సంస్థలో ప్రభుత్వ జోక్యాన్ని 'వాడా' తప్పుబట్టింది.

# రీఎంట్రీలో దుమ్ములేపుతున్న టెన్నిస్ దిగ్గజం



వాషింగ్టన్: సుదీర్ఘ విరామం తర్వాత ప్రొఫెషనల్ టెన్నిస్లో పునరాగమనం చేసిన అమెరికా దిగ్గజం వీనస్ విలియమ్స్ సింగిల్స్ విభాగంలోనూ శుభారంభం చేసింది. సిటీ డీసీ ఓపెన్-500 టోర్నీ మహిళల సింగిల్స్ విభాగంలో 45 ఏళ్ల వీనస్ ప్రిక్వార్టర్ ఫైనల్ చేరుకుంది. బుధవారం జరిగిన తొలి రౌండ్ మ్యాచ్లో వీనస్ 6-3, 6-4తో ప్రపంచ 35వ ర్యాంకర్, 23 ఏళ్ల పేటన్ స్టెర్న్స్ను గెలుపొందింది.97 నిమిషాలపాటు జరిగిన ఈ మ్యాచ్లో వీనస్ తొమ్మిది ఏస్లు సంధించడంతోపాటు ప్రత్యర్థి సర్వీస్ను ఆరుసార్లు బ్రేక్ చేసింది.ఈ గెలుపుతో మహిళల ప్రొఫెషనల్ టెన్నిస్లో విజయం సాధించిన రెండో అతిపెద్ద వయస్కురాలిగా వీనస్ గుర్తింపు పొందింది. ఇంతకుముందు 2004లో మార్టినా నవ్రతిలోవా 47 ఏళ్ల వయస్సులో సింగిల్స్ మ్యాచ్ నెగ్గింది. 2024 మయామి ఓపెన్లో చివరిసారి ఆడిన వీనస్ ఆ తర్వాత గాయాల కారణంగా ఆటకు విరామం ఇచ్చింది. 2023 ఆగస్టులో జరిగిన సిన్సినాటి ఓపెన్ టోర్నీ తర్వాత వీనస్ సింగిల్స్ మ్యాచ్ నెగ్గడం ఇదే మొదటిసారి కావడం విశేషం.నేను పూర్తి ఆరోగ్యంగా ఉండాలని దేవుడిని పదేపదే ప్రార్థిస్తున్నాను' పేటన్పై విజయానంతరం వీనస్ వ్యాఖ్యానించింది. ఈ మ్యాచ్ను వీనస్ కాబోయే భర్త, ఇటలీకి చెందిన సినీ నటుడు, నిర్మాత ఆండ్రియా ప్రెటి కూడా తిలకించాడు.

**విజయంతో రీఎంట్రీ :**ఇక పునరాగమనంలో వీనస్ విలియమ్స్ అదరగొట్టిన విషయం తెలిసిందే. ఏడాది తర్వాత రాకెట్ పట్టిన ఆమె డీసీ ఓపెన్లో శుభారంభం చేసింది. కెరీర్లో సింగిల్స్, డబుల్స్లో కలిపి 21 గ్రాండ్స్లామ్ టైటిల్స్ నెగ్గిన 45 ఏళ్ల వీనస్ తన దేశానికే చెందిన హైలీ బాప్టిస్ట్తో కలిసి డీసీ ఓపెన్ డబుల్స్లో ఆడుతోంది.

తొలి రౌండ్లో వీనస్-హైలీ జంట 6-3, 6-1తో 2014 వింబుల్డన్ రన్నరప్ యూజీనీ బుచార్డ్ (కెనడా)-క్లార్వీ (అమెరికా) ద్వయంపై విజయం సాధించింది.మూడేళ్ల తర్వాత డబుల్స్ మ్యాచ్ ఆడిన వీనస్... కిక్కిరిసిన మైదానంలో మొదట తడబడినా... ఆ తర్వాత తన ట్రేడ్మార్క్ షాట్లతో ఆకట్టుకుంది. 'ఆటను ఆస్వాదించాలనే ఉద్దేశంతోనే బరిలోకి దిగాను. ప్రస్తుతం అదే నా ప్రాథమిక లక్ష్యం. నాపై నేను ఎక్కువ ఒత్తిడి పెంచుకోవాలని అనుకోవడం లేదు. గెలుపంటే నాకు ఇష్టం.ఎలాంటి స్థితిలో అయినా గెలిచేందుకే ప్రయత్నిస్తా.

అత్యుత్తమ ప్రదర్శన చేసేందుకు ప్రయత్నించా' అని వీనస్ వెల్లడించింది.

2024 మయామి ఓపెన్ తర్వాత టెన్నిస్కు దూరమైన వీనస్... వైల్డ్ కార్డ్తో తాజా టోర్నీలో బరిలోకి దిగింది.దీంతో తమ అభిమాన ప్లేయర్ ఆటను ప్రత్యక్షంగా వీక్షించేందుకు అభిమానులు ఈ మ్యాచ్కు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

2022 యూఎస్ ఓపెన్లో సోదరి సెరెనా విలియమ్స్తో కలిసి బరిలోకి దిగిన అనంతరం వీనస్ ఇక డబుల్స్ మ్యాచ్ ఆడలేదు. వింబుల్డన్లో ఐదు (2000, 2001, 2005, 2007, 2008) సింగిల్స్ టైటిల్స్ గెలిచిన వీనస్... 2000, 2001లో యూఎస్ ఓపెన్ టైటిల్స్ ఖాతాలో వేసుకుంది.డబుల్స్లో 14 గ్రాండ్స్లామ్లు నెగ్గిన వీనస్... ఒలింపిక్స్లో 4 పసిడి పతకాలు చేజిక్కించుకుంది. ఇక ఇదే టోర్నీ సింగిల్స్లో సైతం వీనస్ బరిలోకి దిగనుంది. తొలి రౌండ్లో ప్రపంచ 35వ ర్యాంకర్ 23 ఏళ్ల పేటన్ స్టెర్న్స్తో తలపడనుంది.

**యూఎస్ ఓపెన్లో వీనస్ :** వచ్చే నెలలో జరగనున్న గ్రాండ్స్లామ్ టోర్నీ యూఎస్ ఓపెన్లో వీనస్ విలియమ్స్ బరిలోకి దిగనుంది. మిక్స్డ్ డబుల్స్లో అమెరికాకే చెందిన రీలీ ఒపెల్కాతో కలిసి వీనస్ ఆడనుంది. వింబుల్డన్ రన్నరప్ అమండా అనిసిమోవా (అమెరికా) కూడా యూఎస్ ఓపెన్ మిక్స్డ్ డబుల్స్లో పాల్గొననుంది.

హోల్గర్ రూనె (డెన్మార్క్)తో కలిసి ఆమె డబుల్స్లో బరిలోకి దిగనుంది.ఈ మేరకు యూఎస్ ఓపెన్ నిర్వాహకులు వివరాలు వెల్లడించారు. కొత్తగా చేర్చిన జాబితాలో మొత్తం 25 జోడీలు పోటీపడుతున్నాయి. పేర్లు నమోదు చేసుకునేందుకు మరో వారం రోజులు గడువు ఉన్న నేపథ్యంలో ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది. సింగిల్స్ మ్యాచ్లు ఆగస్టు 24 నుంచి ప్రారంభం కానుండగా... అందుకు వారం రోజులు ముందుగానే మిక్స్డ్ డబుల్స్ మ్యాచ్లు మొదలవుతాయి.

# 30 మంది సభ్యుల జట్టును ప్రకటించిన న్యూకాజిల్

ఈ వేసవిలో ఆసియా ప్రీ-సీజన్ టూర్కు దూరమైన తర్వాత అలెగ్జాండర్ ఇసాక్ న్యూకాజిల్ నుండి దూరంగా వెళ్లడానికి తన ఎంపికలను అన్వేషించాలనుకుంటున్నాడు.న్యూకాజిల్ 30 మంది సభ్యుల జట్టును ఎంపిక చేసింది, కానీ స్వీడన్ స్ట్రైకర్ "తొడ గాయం కారణంగా అతను దూరమయ్యాడు" అని అన్నారు.ఇసాక్ తన కెరీర్లో తదుపరి అడుగు వేయాలని చూస్తున్నాడని యూరప్లోని కొన్ని అగ్ర క్లబ్లకు తెలుసునని అర్థం చేసుకోవచ్చు.ఐన్ట్రాచ్ట్ ఫ్రాంక్ఫర్ట్ స్ట్రైకర్ హ్యూగో ఎకిటికేను ప్రారంభˇ69 మిలియన్లకు సంతకం చేసినప్పటికీ, లివర్పూల్ ఇప్పటికీ 25 ఏళ్ల యువకుడిని సంతకం చేయడానికి ఆసక్తి చూపుతోందని ఒక మూలం %దీదీజ% స్పోర్ట్కు తెలిపింది. శనివారం న్యూకాజిల్ మేనేజర్ ఎడ్డీ హోవే మాట్లాడుతూ, ఇసాక్ సింగపూర్ మరియు దక్షిణ కొరియాలో జరిగే మ్యాచ్లకు "ఖచ్చితంగా" జట్టులో ఉంటాడని చెప్పాడు.%దీదీజ% స్పోర్ట్ వ్యాఖ్య కోసం న్యూకాజిల్ను సంప్రదించింది.గత సీజన్లో న్యూకాజిల్ తరపున 42 మ్యాచ్లలో ఇసాక్ 27 గోల్స్ చేశాడు.న్యూకాజిల్ వారి ప్రీ-సీజన్ మ్యాచ్లను ప్రారంభించడంతో సెల్టిక్లో శనివారం జరిగిన 4-0 ఓటమి నుండి అతను తప్పించబడ్డాడు.ఇసాక్ అమ్మకానికి లేదని న్యూకాజిల్ వాదించింది మరియు సీజన్ ప్రారంభంలో ఆటగాడు క్లబ్లో ఉంటాడని తాను నమ్మకంగా ఉన్నానని హోవే వారాంతంలో చెప్పాడు.ఏ ఆటగాడి గురించి అయినా నాకు స్పష్టత ఇవ్వడం కష్టం" అని సెల్టిక్ ఆట తర్వాత హోవే అన్నాడు.అలెక్స్ న్యూకాజిల్లో సంతోషంగా ఉన్నాడు. అతను ఆడే ఆటగాళ్లను, సిబ్బందిని, జట్టును ప్రేమిస్తాడు మరియు నాకు అతనితో ఎప్పుడూ ఎటువంటి సమస్య లేదు.న్యూకాజిల్ ఎకిటికే కోసంˇ70 మిలియన్ల బిడ్ను తిరస్కరించింది, అయితే వారికి బ్రెంట్ఫోర్డ్ ఫార్వర్డ్ యోనే విస్సాపై ఆసక్తి ఉంది.ఇంతలో, ఫిబ్రవరి నుండి పాదాల గాయంతో ఆడని న్యూకాజిల్ డిఫెండర్ లూయిస్ హాల్ను టూర్ స్క్వాడ్లో చేర్చారు.జూలై 30న %ఖ%-లీగ్ ఆల్-స్టార్ జట్టుతో మరియు ఆగస్టు 3న టోటెన్హామ్తో ఆడటానికి దక్షిణ కొరియాకు వెళ్లే ముందు న్యూకాజిల్ ఆదివారం సింగపూర్లో ఆర్సెనల్తో తలపడుతుంది. ఏ జట్టు ఇసాక్ను భరించగలవు ఈ సీజన్లో ఛాంపియన్స్ లీగ్కు తిరిగి రావడానికి హోవే తన జట్టును చెక్కుచెదరకుండా ఉంచాలని చూస్తున్నందున, న్యూకాజిల్ వేసవి అంతా ఇసాక్పై తమ వైఖరిలో స్థిరంగా ఉంది.ఇసాక్తో మూడు సంవత్సరాలు ఒప్పందం మిగిలి ఉంది మరియు సౌదీ అరేబియా పబ్లిక్ ఇన్వెస్ట్మెంట్ ఫండ్ యాజమాన్యంలోని న్యూకాజిల్, లాభం మరియు స్థిరత్వ నియమాలతో సౌకర్యవంతమైన స్థితిలో ఉంది, అంటే అవి అమ్మకానికి ఎటువంటి ఒత్తిడిలో లేవు.చాలా ప్రీమియర్ లీగ్ క్లబ్లు న్యూకాజిల్ యొక్క నివేదించబడినˇ130 మిలియన్ల విలువను సరిపోల్చలేకపోతున్నాయి.ఆర్సెనల్ గతంలో ఆసక్తితో క్రెడిట్ పొందింది మరియు బడ్జెట్ను కలిగి ఉంది, కానీ వారు అప్పటి నుండి విక్టర్ గ్యోకెరెస్ వైపు దృష్టి సారించారు మరియు ఒప్పందాన్ని ఖరారు చేయడానికి దగ్గరగా ఉన్నారు.ఇసాక్ను అనుసరించడానికి మాంచెస్టర్ సిటీ వద్ద నిధులు ఉన్నాయి కానీ సుదీర్ఘ ఒప్పందం కింద ఎర్లింగ్ హాలండ్తో ఒప్పందాన్ని కొనసాగించే అవకాశం లేదు.చెల్సియా ఈ వేసవిలో స్ట్రైకర్లు లియామ్ డెలాప్ మరియు జోవో పెడ్రోలను తమ జట్టులోకి చేర్చుకుంది. ఇసాక్ను తొలగించడం ఆందోళనకరమా



ఇసాక్ను జట్టు నుండి తొలగించిన తర్వాత మేము మీ అభిప్రాయాలను అడిగాము. మీ వ్యాఖ్యలు ఇక్కడ ఉన్నాయి ఈ పర్యటనలన్నీ వాణిజ్య ఆదాయాన్ని పెంచడం గురించే అయితే, చిన్న గాయంతో సంబంధం లేకుండా మీరు మీ స్టార్ స్ట్రైకర్ను తీసుకుంటారా సంబంధించినది. ఇది కేవలం ముందు జాగ్రత్త చర్య అని నేను ఆశిస్తున్నాను. గత సీజన్లో ఛాంపియన్స్ లీగ్లోకి రావడానికి అన్ని కష్టాల తర్వాత అతను ఈ వేసవిలో నిష్క్రమిస్తే అది నిజంగా నిరాశపరిచింది. ప్రాంతాలలో బదిలీలు లేకపోవడం మరియు లక్ష్యాలను కోల్పోవడం వల్ల రాబోయే సీజన్ కోసం నాకు మరింత నమ్మకం కలగడం లేదు.మార్టిన్: అతను బయటకు వచ్చి తాను నిష్క్రమించాలనుకుంటున్నానని చెప్పే వరకు, అతను గాయపడ్డాడు. పూర్తి స్టాప్.రిచర్డ్: నేను తప్పు అని ఆశిస్తున్నాను కానీ వచ్చే సీజన్లో ఇసాక్ న్యూకాజిల్ షర్ట్లో ఉన్నట్లు నేను చూడలేదు. క్లబ్ అమ్ముడవుతుందని నేను అనుకుంటున్నాను, కానీ ఇప్పటివరకు బదిలీలు పడిపోయిన విధానం, మనకు అవసరమైన స్థాయికి మనం నియామకాలు చేసుకోలేమని నేను ఆందోళన చెందుతున్నాను. "తొడ గాయం" కేవలం ఒక సాకు మాత్రమేనా మరియు అతను నిష్క్రమిస్తున్నాడు? నిజం చెప్పాలంటే - అభిమానులు దానికి అర్హులు. నిరూపించబడని ఒక స్ట్రైకర్తో సీజన్లోకి వెళితే మనకు అవకాశం లేదు.కెవిన్ ఎఫ్: ఇసాక్ కు గత సీజన్ చివర్లో తొడల సమస్యలు వచ్చాయి, కాబట్టి ఇది కొత్తేమీ కాదు. కానీ అది నిజమైతే ఈలోగా అది పరిష్కరించబడి ఉండాలి. ఇంకేమీ కాదని నేను ఆశిస్తున్నాను.మార్క్: అతను ఆందోళన చెందుతున్నాడని మరియు అతను వేరే క్లబ్ కు మారడం చూడగలడని నేను భావిస్తున్నాను. అతను ఆందోళన చెందుతుంటే, మనకు ముందు ముందు ఇతర ఆటగాళ్ళు అవసరం. నేను తప్పు చేశానని ఆశిస్తున్నాను.రిచర్డ్: ఏదో సరిగ్గా లేదు. ఇక్కడ నిజంగా జరగాల్సింది ఏమిటంటే, ఇసాక్ బయటకు వచ్చి తాను అక్కడే ఉన్నానని మరియు అంతేనని చెప్పడం, లేదా మనకు ఎల్లప్పుడూ ఊహాగానాలు ఉంటాయి. అతని ఏజెంట్ "ఎందుకు ఉండాలో.

## రిషభ్ పంత్కు గాయం..

# వైద్యబృందం నివేదిక ఇదేనా?



ఇంగ్లాండ్తో నాలుగో టెస్టు సందర్భంగా రిషభ్ పంత్ తీవ్రంగా గాయపడిన సంగతి తెలిసిందే. అతడి గాయంపై బీసీసీఐ అధికారికంగా అప్డేట్ ఇవ్వలేదు. అయితే, జాతీయ మీడియాలో మాత్రం 'పంత్ ఇంజూరీ రిపోర్ట్' అంటూ చక్కర్లు కొడుతున్నాయి. దీని ప్రకారం ఆరు వారాల పాటు విశ్రాంతి తీసుకోవాలని వైద్య బృందం సూచించినట్లు వార్తలు వస్తున్నాయి. పంత్ కుడికాలు చివరి వేలికి ఫ్రాక్చర్ అయినట్లు అందులో పేర్కొన్నాయి. ఈ సిరీస్ నుంచి వైదొలిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని సమాచారం. వోక్స్ బౌలింగ్లో రివర్స్ స్వీప్ ఆడుతూ బంతి బలంగా పాదానికి తాకింది. నొప్పితో పంత్ విలవిలాడిపోయాడు."రిషభ్ పంత్ సిరీస్ నుంచి రూల్డ్ఔట్. గత రాత్రి స్కానింగ్ కోసం వెళ్లాడు. రివీల్ అయిన రిపోర్టుల ప్రకారం.. కుడికాలు చివరి వేలికి ఫ్రాక్చర్ అయింది. మళ్లీ బ్యాటింగ్కు వచ్చే అవకాశాలు లేనట్లే. తీవ్రమైన నొప్పితో బాధ పడుతున్నాడు" అని జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. నొప్పి నివారణ మాత్రలు వినియోగించి బ్యాటింగ్ చేస్తాడని తొలుత అభిమానులు భావించారు. కానీ, నిలబడేందుకూ ఇబ్బంది పడటంతో బెంచ్కే పరిమితం అవుతాడని కథనాలు స్పష్టం చేశాయి. ఈ మ్యాచ్లో ధ్రువ్ జురెల్ వికెట్ కీపింగ్ చేయడం ఖాయమే. లార్డ్స్ టెస్టులోనూ ధ్రువ్ ఈ బాధ్యతలను నిర్వర్తించిన సంగతి తెలిసిందే.

ఇషాన్ కిషన్కు పిలుపు వస్తుందా? ప్రస్తుతం జట్టులో ధ్రువ్ జురెల్ స్పెషలిస్ట్ వికెట్ కీపర్. కేఎల్ రాహుల్ కూడా కీపరే. ఈ క్రమంలో మరో వికెట్ కీపర్ ఇషాన్ కిషన్ను ఇంగ్లాండ్కు పిలిపించే అవకాశాలు ఉన్నట్లు క్రికెట్ వర్గాలు చెబుతున్నాయి. ఎడమ చేతివాటం బ్యాటర్ అయిన ఇషాన్ ప్రస్తుతం మంచి ఫామ్లోనే ఉన్నాడు. బీసీసీఐ ఆగ్రహానికి గురైనప్పటికీ.. తర్వాత దేశవాళీలో ఆడి సెంట్రల్ కాంట్రాక్ట్ను దక్కించుకున్న ఇషాన్ వైపే మేనేజ్మెంట్ మొగ్గు చూపే అవకాశం ఉంది. ధ్రువ్కు చివరి టెస్టులో ఆడే ఛాన్స్ ఇచ్చినా.. బ్యాకప్గా ఇషాన్ను తీసుకొనే వెసులుబాటు ఉంది.

# చరిత్ర సృష్టించిన దివ్య దేశ్ముఖ్



అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకొని అద్భుత విజయాన్ని అందుకున్న భారత చెస్ ప్లేయర్ దివ్య దేశ్ముఖ్ చరిత్ర సృష్టించింది. మహిళల ప్రపంచకప్ చెస్ టోర్నీలో ఫైనల్లోకి ప్రవేశించిన తొలి భారతీయ క్రీడాకారిణిగా 19 ఏళ్ల దివ్య రికార్డు నెలకొల్పింది. జార్జియాలో జరుగుతున్న ఈ మెగా టోర్నీ సెమీఫైనల్లో మహారాష్ట్ర అమ్మాయి దివ్య 1.5-0.5తో 2017 ప్రపంచ చాంపియన్ టాన్ జోంగి (చైనా)పై గెలిచింది. మంగళవారం వీరిద్దరి మధ్య తొలి గేమ్ 'డ్రా'కాగా... బుధవారం జరిగిన రెండో గేమ్లో తెల్ల పావులతో ఆడిన దివ్య 101 ఎత్తుల్లో టాన్ జోంగిని ఓడించి ఫైనల్ బెర్తు ఖరారు చేసుకుంది. ఈ విజయంతో దివ్య వచ్చే ఏడాది జరిగే క్యాండిడేట్స్ టోర్నీకి కూడా అర్హత సాధించింది. తాజా ప్రదర్శనతో దివ్య ఖాతాలో తొలి గ్రాండ్మాస్టర్ (జీఎం) నార్మ్ కూడా చేరింది. కోనేరు హంపి (భారత్)-లె టింగ్జి (చైనా) మధ్య సెమీఫైనల్ విజేతతో ఫైనల్లో దివ్య ఆడుతుంది. హంపి-లె టింగ్జి మధ్య బుధవారం జరిగిన రెండో గేమ్ కూడా 75 ఎత్తుల్లో 'డ్రా' కావడంతో ఇద్దరూ 1-1తో సమంగా నిలిచారు. హంపి-టింగ్జి మధ్య ఈరోజు టైబ్రేక్ గేమ్స్ నిర్వహించి విజేతను నిర్ణయిస్తారు.

# సింధు శుభారంభం

## ప్రిక్వార్టర్స్‌లో సాత్విక్ జోడీ



చాంగ్జౌ: డబుల్ ఒలింపిక్ పతక విజేత, భారత స్టార్ షట్లర్ పి.వి.సింధు చాలాకాలం తర్వాత తన స్థాయికి తగ్గ ప్రదర్శనతో అదరగొట్టింది. చైనా ఓపెన్ ప్రపంచ టూర్ సూపర్ 1000 టోర్నీలో ఆరో ర్యాంకర్ తొమొక మియజాకి (జపాన్)పై విజయంతో శుభారంభం చేసింది. బుధవారం జరిగిన మహిళల సింగిల్స్ తొలి రౌండ్లో సింధు 21-15, 8-21, 21-17తో మియజాకిపై నెగ్గి ప్రిక్వార్టర్ఫైనల్లో అడుగుపెట్టింది. ప్రస్తుతం ప్రపంచ ర్యాంకింగ్స్లో 15వ స్థానంలో ఉన్న సింధు గత కొంతకాలంగా పేలవ ఫామ్తో ఇబ్బంది పడుతోంది. ఈ ఏడాది అయిదు టోర్నీల్లో సింధు తొలి రౌండ్లోనే నిష్క్రమించింది. మరో మ్యాచ్లో ఉన్నతి హుడా 21-11, 21-16తో క్రిస్టీ గిల్మార్ (స్కాట్లాండ్)పై గెలిచి ప్రిక్వార్టర్స్లో సింధుతో పోరుకు సిద్ధమైంది. సాత్విక్ సాయిరాజ్- చిరాగ్శెట్టి జోడీ ప్రిక్వార్టర్స్‌కి ప్రవేశించింది. పురుషుల డబుల్స్ తొలి రౌండ్లో సాత్విక్ ద్వయం 21-13, 21-9తో కెన్య మిత్సుహాషి- హిరొకి ఒకముర (జపాన్) జంటపై గెలుపొందింది.

సూర్య
విజయవాడ
శుక్రవారం
25 జూలై 2025

suryachitramagazine@gmail.com
సూర్య సినిమా

# కేరళలో #మెగా157 మూడవ షెడ్యూల్ పూర్తి

మెగాస్టార్ చిరంజీవి, బ్లాక్ బస్టర్ హిట్ మెషీన్ అనిల్ రావిపూడి మోస్ట్ అవైటెడ్ హెూల్సమ్ ఎంటర్‌టైనర్ చమెగా157 షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. షైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై సాహు గారపాటి, సుష్మిత కొణిదెల గోల్డ్ బాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్‌తో కలిసి నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని శ్రీమతి అర్చన సమర్పిస్తున్నారు.
తాజాగా యూనిట్ కేరళలో మూడవ షెడ్యూల్ పూర్తి చేసింది. ఈ షెడ్యూల్ లో బ్యూటీఫుల్ సాంగ్ తో పాటు కీలకమైన టాకీ పోర్షన్స్ ని షూట్ చేశారు. సాంగ్, సీన్స్ చాలా అద్భుతంగా వచ్చాయి. మూడవ షెడ్యూల్ పూర్తి చేసుకున్న సందర్భంగా మెగాస్టార్ చిరంజీవి, దర్శకుడు అనిల్ రావిపూడి ప్రైవేట్ జెట్ ముందు నిలబడి చిరునవ్వుతో కనిపించిన ఫోటోని మేకర్స్ షేర్ చేశారు. ఇటీవల రిలీజ్ చేసిన ప్రోమోలో చిరంజీవి వింటేజ్, స్టైలిష్ లుక్‌లో అలరించారు. దర్శకుడు అనిల్ రావిపూడి స్టైల్‌కి తగ్గట్టుగా షూటింగ్ జెట్ స్పీడుగా, ప్లాన్డ్‌గా జరుగుతోంది. సినిమా మంచి నస్టాల్జిక్ ఫీల్‌తో ఉండబోతోంది. ఈ చిత్రానికి టాప్ టెక్నికల్ టీం పని చేస్తోంది. సమీర్ రెడ్డి సినిమాటోగ్రాఫర్. భీమ్స్ సిసిరోలియో మ్యూజిక్ అందిస్తున్నారు. తమ్మిరాజు ఎడిటర్. ఎస్. కృష్ణ, జి. ఆది నారాయణ కో రైటర్స్. ఎస్. కృష్ణ ఎగ్జిక్యూటివ్ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఏఎస్ ప్రకాష్ ఆర్ట్ డైరెక్టర్. #మెగా157 మూవీ 2026 సంక్రాంతికి విడుదల కానుంది.



# వార్2 ఎండ్‌కార్డ్‌లో సర్‌ప్రైజ్



మ్యాన్ ఆఫ్ మాసెస్ జూనియర్ ఎన్టీఆర్, హృతిత్ రోషన్ కాంబోలో తెరకెక్కిన బాలీవుడ్ స్పై యాక్షన్ ఫిల్మ్ వార్ 2 కోసం ప్రేక్షకులు ఆత్రుతగా ఎదురుచూస్తున్నారు. యశ్ రాజ్ ఫిల్మ్స్ బ్యానర్ పై ఈ సినిమా భారీ బడ్జెట్ తో రూపొందింది. ఈ సినిమా ఆగస్టు 14న రిలీజ్ కు రెడీ అవుతోంది. ఎన్టీఆర్, హృతిక్ లాంటి బడా స్టార్లు ఇందులో నటించడంతో ఈ సినిమా పై భారీగా హైప్ క్రియేట్ అయ్యింది. గత మే నెలలో తారక్ పుట్టిన రోజు సందర్భంగా మేకర్స్ ఈ సినిమా టీజర్ వదిలారు. ఇప్పుడు జూలై 26న ట్రైలర్ విడుదల చేయనున్నారు. అయితే టీజర్ లో భారీ యాక్షన్ సీన్స్, ఇద్దరు స్టార్ మధ్య ఫైట్ సన్నివేశాలు సినిమాపై అంచనాలు మరింత పెంచేసింది. ఈ సినిమాలో స్టంట్స్, యాక్షన్ సీన్స్ ప్రేక్షకులను ఫిదా చేస్తాయట. అలాగే ఆడియెన్స్ థ్రిల్ ఫీల్ అయ్యే అంశాలు కూడా మరెన్నో ఉన్నాయని అంటున్నారు. ఈ క్రమంలోనే మేకర్స్ మరో సర్ ప్రైజ్ ఇచ్చేందుకు ప్లాన్ చేశారట. వార్ 2 సినిమా ఎండ్ కార్డ్ పడిన తర్వాత.. శార్వరీ వాఘ్, ఆలియా భట్ కలిసి నటిస్తున్న ఆల్ఫా సినిమాకు సంబంధించిన ఓ సీక్వెన్స్ స్క్రీన్ పై ప్లే చేయనున్నారని బీ టౌన్ లో వార్తలు వస్తున్నాయి. ఇది ప్రేక్షకులను థ్రిల్ చేయడం పక్కా సినీ వర్గాల్లో ప్రచారం సాగుతోంది. అయితే మొదట్నుంచి ఈ సినిమాలో షారుక్ ఖాన్ గెస్ట్ రోల్ ఉంటుందని అన్నారు. లేదంటే ఎండ్ కార్డ్ టైటిల్ తర్వాత షారుక్ సినిమా సీక్వెన్స్ ఉంటుందని ప్రచారం సాగింది. అయితే ఇప్పుడు ఆల్ఫా ప్రచారంలోకి వచ్చింది. యశ్ రాజ్ ఫిల్మ్ తెరకెక్కిస్తున్న మరో భారీ బడ్జెట్ స్పై యాక్షన్ సినిమానే ఆల్ఫా. అయితే వార్ 2 సినిమా తర్వాత ఈ చిత్రం సీక్వెన్స్ ప్లే చేస్తే, థియేటర్ నుంచి బయటకు వచ్చే ఆడియెన్స్ వార్ 2 తోపాటు ఆల్ఫా గురించి కూడా మాట్లాడుకుంటారు. అలా యశ్ రాజ్ ఫిల్మ్ సంస్థ నుంచి వార్ 2 తర్వాత ఆల్ఫానే రానుందని హింట్ ఇచ్చేందుకే మేకర్స్ ఇలా ప్లాన్ చేశారని టాక్. ఈ సినిమాలో ఆలియా, శార్వరీ రెండు వేర్వేరు బ్యాగ్రౌండ్స్ కు చెందిన ఇద్దరు యువతుల స్పై ఏజెంట్ సినిమాలాగా ఇది తెరక్కుతోంది.

# జాన్వీ పోస్ట్ వైరల్



మహారాష్ట్ర థాణే జిల్లాలో జరిగిన ఓ హృదయవిదారక ఘటన దేశవ్యాప్తంగా ఆగ్రహావేశాలకు దారి తీసింది. తూర్పు కల్యాణ్ ప్రాంతంలోని శ్రీ బాల్ చికిత్సాలయంలో ఓ వ్యక్తి రిసెప్షనిస్ట్‌పై విరుచుకుపడిన సంఘటనపై సినీ నటి జాన్వీకపూర్ తీవ్రంగా స్పందించారు. ఆమె సోషల్‌మీడియా వేదికగా ఆందోళన వ్యక్తం చేస్తూ నిందితుడిని ఎట్టి పరిస్థితుల్లోనూ క్షమించకూడదని, కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.
జాన్వీకపూర్ స్పందన: ఆగ్రహం, ఆవేదన "ఇలాంటి ప్రవర్తన సరైందని ఎవరైనా ఎందుకు అనుకుంటారు? ఒక మనిషిపై చేతి ఎత్తడం అంటే ఏం అర్థం? మానవత్వం ఎక్కడికి పోయింది? కనీసం పశ్చాత్తాపం కూడా లేకుండా ఇలాంటి క్రూరత్వంతో ఎలా వ్యవహరిస్తారు? ఇది చాలానే అవమానకరమైన చర్య. ఇలాంటి నేరాన్ని మాఫీ చేయడం మన సమాజానికి కళంకం. అతడిని తప్పనిసరిగా జైలుకు పంపాలి" అని తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో జాన్వీ పేర్కొన్నారు. ఈ ఘటన పట్ల ఆమె తీవ్ర ఆవేదన, ఆగ్రహం వ్యక్తం చేశారు. నిర్లక్ష్యం, దాడి ఈ సంఘటన సోమవారం చోటుచేసుకుంది. గోకుల్ ఝా అనే వ్యక్తి తన కుమారునికి చికిత్స కోసం ఆసుపత్రికి వచ్చిన సమయంలో, ఇతరుల క్యూలో నిలబడకుండా ముందుకు వెళ్లేందుకు యత్నించాడు. దీంతో రిసెప్షనిస్ట్ అతడిని ఆపింది. అప్పాయింట్‌మెంట్ లేకుండా ముందుకు వెళ్లడం సరికాదని చెప్పింది. దీనికి చిర్రెచ్చిన గోకుల్, రిసెప్షనిస్ట్‌పై దాడికి దిగాడు. కాలితో తన్నడం, జుట్టు పట్టుకుని ఈడ్చుకోవడం వంటి అనాగరిక చర్యలకు పాల్పడ్డాడు. ఆసుపత్రి వంటి సురక్షితమైన వాతావరణంలో కూడా ఇలాంటి దాడులు జరగడం కలకలం రేపింది.
నిందితుడి అరెస్ట్: ఆపై విచారణ ఘటన అనంతరం గోకుల్ ఝా అక్కడి నుంచి పరారయ్యాడు. తనను గుర్తుపట్టకుండా ఉండేందుకు గడ్డం షేవ్ చేసి, జుట్టు కత్తిరించుకున్నాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి, మంగళవారం అతడిని అరెస్ట్ చేశారు. ప్రస్తుతం అతడిని కోర్టులో హాజరుపరిచి, దర్యాప్తు కొనసాగిస్తున్నారు. నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. –
సామాజిక మాధ్యమాల్లో కలకలం: న్యాయం కోసం డిమాండ్ దాడికి సంబంధించిన సీసీ టీవీ ఫుటేజీ సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది. ఈ దృశ్యాలు ప్రజల్లో తీవ్ర ఆవేదనను కలిగించాయి. మహిళలపై జరిగే దాడులు ఇంకా నిలకడగా కొనసాగుతుండడం, కఠిన శిక్షలు లేకపోవడమే ఇందుకు కారణమని నెటిజన్లు అభిప్రాయపడుతున్నారు. ఈ ఘటనపై సోషల్ మీడియాలో న్యాయం కోసం డిమాండ్ చేస్తున్నారు.

# సూపర్‌స్టార్‌కి ఓకే



సూపర్ స్టార్ రజనీకాంత్ కథానాయకుడిగా లోకేష్ కనగరాజ్ కూలీ చిత్రాన్ని తెరకెక్కిస్తోన్న సంగతి తెలిసిందే. అన్ని పనులు పూర్తిచేసి ఆగస్టు 14న గ్రాండ్‌గా రిలీజ్ చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. ఈ సినిమాకు సంబంధించి ఎలాంటి ప్రచారం కూడా నిర్వహించడం లేదు. కేవలం ట్రైలర్ మాత్రమే రిలీజ్ చేసి నేరుగా థియేటర్లోకి రాబోతున్నారు. కంటెంట్ పై లోకేష్ కు ఉన్న నమ్మకంతోనే ఇలా చేస్తున్నారు. ఓ రకంగా ఓపెనింగ్స్ పరంగా కాస్త రిస్క్ అయినా? లోకేష్ మాత్రం ఎక్కడా వెనక్కి తగ్గకుండా ముందు కొస్తున్నాడు. సినిమాపై అంచనాలు మాత్రం పీక్స్ లో ఉన్నాయి. కోలీవుడ్ నుంచి 1000 కోట్లు వసూళ్లు తెచ్చే సినిమా ఇదే అవుతుందని ఎన్నో ఆశలు పెట్టుకుంది అక్కడి పరిశ్రమ. తాజాగా ఈసినిమా ఎలా సెట్ అయిందన్నది లోకేష్ ఓ ఇంటర్వ్యూలో రివీల్ చేసారు. అసలు రజనీకాంత్‌తో కూలీఆలోచనలే తనకు లేదన్నారు. ముందుగా రజనీకి కూలీ కథ కాకుండా మరో స్టోరీ వినిపించాడుట. అందులో రజనీకాంత్ పాత్ర విలన్‌గా ఉంటుందిట. ఆ పాత్రలో నటించడానికి రజనీకంత్ కూడా ఎలాంటి అభ్యంతరం వ్యక్తం చేయలేదుట. పాత్ర నచ్చడంతో రెడీ అన్నారు. కానీ సినిమా నిర్మాణానికి మాత్రం చాలా సమయం పడులతుందని, కనీసం ఏడాదిన్నర నుంచి రెండేళ్లు పడుతుందన్నాడుట. అదొక ఫాంటసీ కథ కావడంతోనే అంత సమయం పడుతుందన్నాడు. దీంతో ఇప్పట్లో ఈ సినిమా చేయడం కష్టమవుతుందని మళ్లీ లోకేషే వద్దు మరో కథతో ముందుకెళ్తామని చెప్పాడుట. రెండేళ్ల పాటు రజనీ కాంత్ సమయాన్ని వృద్ధా చేయకూడదు అన్న ఉద్దేశం తోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపాడు. అదే సమయంలో తాను కూడా కొన్ని వ్యక్తిగత ఇబ్బందుల్లో ఉన్నట్లు లోకేష్ రివీల్ చేసాడు. ఆ తర్వాత కొన్ని రోజులకు కూలీ కథ చెప్పడం రజనీకాంత్ కి నచ్చడంతో పట్టాలెక్కిందన్నాడు. కూలీ రిలీజ్ అనంతరం లోకేష్ ఖైదీ 2 పనుల్లో బిజీ అవుతాడు.

# రాశీ ఖన్నాలా... కేతికశర్మ



ఇండస్ట్రీలో హిట్లతో పనిలేకుండా కొంత మంది భామలకు లక్కీగా అవకాశాలు అందుకుంటుంటారు. టాలీ వుడ్ లో కొన్నాళ్ల పాటు రాశీఖన్నా కెరీర్ అలాగే సాగింది. ఎన్ని పరాజయాలు ఎదురైనా అమ్మడు కొత్త అవ కాశాలు అందుకుంటూ సాగింది. ఇలా ఎంత కాలం అంటే? అవకాశాలు వచ్చినంతకాలం సాగుతుంది. అప్పుడప్పుడు యావరేజ్ గా ఆడిన సినిమాలు కూడా లెక్కలోకి రావడంతో కొన్నాళ్ల పాటు బండి లాంగించింది. కానీ ఒక్కసారిగా టాలీవుడ్ లో ఛాన్స్ లు నిల్ అవ్వడంతో తమిళ్, హిందీ అంటూ పర భాషలవైపు కాన్సంట్రేట్ చేసి అటెళ్లింది. తాజాగా మురో ముంబై బ్యూటీ కేతిక శర్మ కెరీర్ కూడా టాలీవుడ్ లో అలాగే సాగుతున్నట్లు కనిపిస్తుంది. %-%రొమాంటిక్%-% చిత్రంతో తెలుగులో ఎంట్రీ ఇచ్చిన అమ్మడు అటుపై చెప్పుకోదగ్గ సినిమాలే చేసింది. %-%లక్ష్య%-, -%రంగ రంగ వైభవంగా%-, -%బ్రో%-, -%రాబిన్ హుడ్%-% లాంటి పెద్ద చిత్రాలే చేసింది. కానీ ఇవేవి కూడా హిట్ అవ్వలేదు. అయినా సరే అమ్మడు కొత్త అవకాశాలు అందుకుంటూనే ఉంది. ఇటీవలే రిలీజ్ అయిన %-%సింగిల్%-% తో మాత్రం డీసెంట్ హిట్ అందుకుంది. ఈసినిమా అమ్మడికి బూస్టింగ్ లా నిలిచింది. ఇప్పటి వరకూ కెరీర్ కి హిట్టే లేని భామకు తొలి హిట్ నమోదైంది. ఈ నేపథ్యంలో కేతిక కు కొత్త అవకాశాలు క్యూ కడుతున్నాయనే విషయం లీకైంది. చిన్న నిర్మాతలంతా కేతిక వైపే చూస్తున్నారు. పారితోషికం పరంగానూ ఎలాంటి డిమాండ్ కూడా లేని నేపథ్యంలో నిర్మాతలు సౌకర్యంగా ఫీలవుతున్నారు. యంగ్ హీరోలకు పర్ఫెక్ట్ ఛాయిస్ గా నిలుస్తుంది. ఇప్పటికే ఓ ఇద్దరు నిర్మాతలు అడ్వాన్స్ లు చెల్లించి లాక్ చేసినట్లు సమాచారం. దీంతో కేతిక కూడా ఫుల్ ఖుషీగా ఉన్నట్లు కనిపిస్తుంది. వరుస పరాజయాల నేపథ్యంలో కేతిక శర్మ కెరీర్ ముగిసినట్లేనని అంతా భావించారు. ఇతర భాషల్లో కూడా అవకాశాలు రాకపోవడంతో తిరిగి ముంబై వెళ్లడమే ఆలస్యమన్నట్లు ప్రచారం మొదలైంది.




# శ్రీలీలకు కంబ్యాక్

శ్రీలీలకు సరైన హిట్ పడి చాలా కాలమవుతుంది. 'భగవంత్ కేసరి' తర్వాత చాలా సినిమాలు చేసింది. కానీ అవేవి సక్సస్ తీరాన్ని చేరలేదు. మధ్యలో 'గుంటూరు కారం' యావరేజ్‌గా ఆడింది. హీరోయిన్‌గా నటించిన 'ఆదికేశవ', 'ఎక్స్ ట్రా ఆర్డినరీ మ్యాన్','రాబిన్ హుడ్', లేటెస్ట్ రిలీజ్ 'జూనియర్' అన్ని బాక్సాఫీస్ వద్ద బోల్తా కొట్టిన సినిమాలే. చివరికి శ్రీలీల పరిస్థితి ఎలా అయిందంటే? ఆమె సినిమాలు ఎప్పుడు రిలీజ్ అవుతున్నాయో? ఎప్పుడు పోతున్నాయో ? కూడా తెలియని పరిస్థితుల్లోకి వెళ్లిపోయింది. దానికి తోడు ఈ మధ్య కాలంలో టాలీవుడ్ అవకాశాల్ని కాదని ఇతర భాషలపై దృష్టి పెడుతోంది. ఇప్పటికే రెండు తెలుగు సినిమా ఛాన్సులు వదులుకున్న సంగతి తెలిసిందే. దీంతో శ్రీలీల స్ట్రాంగ్ కంబ్యాక్ కోసం అంతే ఆసక్తిగా ఎదురు చూస్తుంది. మరి ఆ సినిమా ఏది అవుతుందో చూడాలి. ప్రస్తుతం లైనప్‌లో మాత్రం కొన్ని సినిమాలు కనిపిస్తున్నాయి. మాస్ రాజా రవితేజ హీరోగా 'మాస్ జాతర' తెరకెక్కుతోంది. ఇందులో శ్రీలీల హీరోయిన్. అలాగే పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ కథానాయకుడిగా నటిస్తోన్న 'ఉస్తాద్ భగత్ సింగ్' లోనూ ఈ బ్యూటీనే నటిస్తోంది. అటు కోలీవుడ్‌లో శివకార్తికేయన్ నటిస్తోన్న 'పరాశక్తి' లోనూ నటిస్తోంది. బాలీవుడ్‌లో కార్తిక్ ఆర్యన్ తోనూ ఓ సినిమా చేస్తోంది. అదే ఆషీకి 3. ఇవన్నీ ఆన్ సెట్స్ లో ఉన్న చిత్రాలు. ఈ చిత్రాల పై భారీ అంచనాలున్నాయి. మరి వీటిలో ఏ సినిమాతో హిట్ అందుకుని స్ట్రాంగ్‌గా కంబ్యాక్ అవుతుందో చూడాలి. ముఖ్యంగా శ్రీలీల తెలుగు కంటే తమిళ్, హిందీ భాషలపైనే ఎక్కువ ఫోకస్ పెట్టి పని చేస్తోంది. ఆ రెండు భాషల్లో చేస్తోన్న సినిమాలు మంచి విజయం సాధించాలని ఆశిస్తుంది. ప్రముఖంగా 'ఆషీకీ3' పై చాలా ఆశలు పెట్టుకుంది. ఈ సినిమాతో హిట్ అందుకుంటే? రొమాంటిక్ స్టార్‌గా ముద్ర పడుతుంది. యువతలో క్రేజ్ రెట్టింపు అవుతుంది. బాలీవుడ్‌లో ఇంకా మంచి అవకాశాలు అందుకేనే అవకాశం ఉంది.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044